Dwaraka



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి11 | సంచిక 87
సోమవారం | 22 జనవరి 2018 | హైదరాబాద్
| పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : పంచమి మ.12.54, ఉత్తరాభాద్ర తె.4.58, వర్జ్యం మ.2.20 నుంచి 3.58 వరకు
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.02 గం.

24 గంటల కరెంటుపై
తర్జన భర్జన



- ఆలోచనలో పడిన సర్కారు • సర్వేకు ' డిస్కంల' ప్రొఫార్మా తయారు • రోజంతా విద్యుత్ సరఫరాపై రైతుల అభిప్రాయ సేకరణ • సర్వే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న డిస్కంలు • రైతుల నుంచి వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం • మార్చి వరకు కొనసాగిస్తే భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం • పంటలు ఎండిపోతాయనే భయాందోళనల్లో రైతాంగం

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. రైతుల అభ్యున్నతి కోసం 24గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఉచితంగా నిరాటంగా విద్యుత్ సరఫరా చేయడంతో క్షేత్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. 24గంటల విద్యుత్ సరఫరాపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తారనుకున్న ప్రభుత్వం..రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో నిర్ణయంపై పునరాలోచనలో పడింది. ఈ నేపథ్యంలో 24 గంటల సరఫరా కొనసాగింపుపై పనఃసమీక్షించేందుకు సిద్ధమైంది. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఆ తర్వాత ఓ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశముంది.



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాపై రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు సర్వే నిర్వహించనున్నాయి. 24 గంటల విద్యుత్ కొనసాగించాలా, లేక గతంలో మాదిరి పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందా, లేక మరో గంట పెంచి 10 గంటలు సరఫరా చేస్తే సరిపోతుందా అనే అంశంపై రైతుల అభిప్రాయాన్ని తీసుకోనున్నాయి. 24 గంటల సరఫరాతో సమస్యలు ఎదురవుతున్నాయా అనే అంశంపైనా రైతుల నుంచి ఆరా తీయనున్నాయి. అభిప్రాయ సేకరణను పకడ్బందీగా నిర్వహించేందుకు డిస్కంలు ఓ ప్రత్యేక నమూనాలో సర్వే ఫారాన్ని సిద్ధం చేశాయి. సర్వేలో భాగం గా 24 గంటల విద్యుత్‌పై అభిప్రాయం తెలిపే రైతు పేరు, ఫోన్ నంబర్, పొలం సర్వే నం బర్, విస్తీర్ణం, ఏ రకం పంట తదితర వివరాలను సేకరించనున్నారు. ఈ సర్వేలో అత్యధిక శాతం మంది రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభు త్వం ఓ నిర్ణయం ప్రకటించే అవకాశాలున్నా యి. అసెంబ్లీ సమావేశాల్లో కూడా 24 గంటల విద్యుత్ సరఫరాపై ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కోరాలని భావిస్తోంది. ఇటీవలి కాలంలో రైతులు గరిష్ఠంగా 600 అడుగుల లోతు వరకు బోరు బావులను తవ్వుతున్నారు. ఏళ్ల కిందటి బోర్లు 100–200 అడుగుల లోతులోనే ఉండటంతో కొత్త బోర్ల దెబ్బకి అవి ఎండిపోతున్నాయి. అధిక సామర్థ్యం ఉన్న మోటార్లతో పెద్ద రైతులు భూగర్భ జలాలను తోడుతుండటంతో చుట్టు పక్కల ప్రాంతాల్లోని చిన్న రైతుల బోర్లకు నీళ్లు అందక అడుగంటిపోతున్నాయి. ఈ మిగతా 6లో

ఆప్ ఎమ్మెల్యేల బహిష్కరణకు
రాష్ట్రపతి ఆమోదం

- ఇరవై మంది ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు • ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ • పార్లమెంటరీ సెక్రటరీలుగా లాభదాయక పదవుల్లో కొనసాగిన 20 మంది ఎమ్మెల్యేలు • కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనకు రాష్ట్రపతి ఆమోదం • ఆయా అసెంబ్లీ స్థానాల్లో త్వరలో ఉప ఎన్నికలు



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన 20 మంది ఎమ్మెల్యేల విషయంలో ఎన్నికల కమిషన్ సిఫారసులను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదివారం ఆమోదించారు. దీంతో ఈ ఎమ్మెల్యేలు శాసనసభ్యత్వాలకు అధికారికంగా అనర్హులయ్యారు. ఈ ఎమ్మెల్యేలు పార్లమెంటు కార్యదర్శులుగా లాభదాయక పదవులను అనుభవిస్తుండడంతో వారిని శాసనసభ్యత్వాలకు అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల సంఘం సిఫారసు చేసింది. వీరు ప్రభుత్వ కారు, తదితర ప్రయోజనాలను పొందుతున్నారని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ సిఫారసు నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ తమ ఎమ్మెల్యేల వాదనను వినకుండానే ఇటువంటి చర్య తీసుకున్నారని ఆరోపించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్యోతి నిర్ణయం వెనుక మిగతా 6లో

చైనాను దాటేయనున్న భారత్

- సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ తాజా నివేదిక • ప్రపంచమంతా తక్కువ వృద్ధి రేటు • దూసుకుపోతున్న ఇండియా • ఆర్థిక సంస్కరణలతో దీర్ఘకాలిక వృద్ధి • నివేదికలో వెల్లడి

5లో

ఎల్ఐసి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి కేవీపీ లేఖ



(ఏపీ–పొలిటికల్‌బ్యూరో) : లైఫ్ ఇన్సురెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాలో పనిచేసే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారంనాడొక లేఖను జైట్లీకి రాశారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలోని ఎల్ఐసీ వివిధ డివిజన్లలో పనిచేసే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తాత్కాలిక ఉద్యోగులు ఉన్నారని, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ విషయాన్ని కృష్ణాజిల్లా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు తన దృష్టికి తీసుకొచ్చారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. అదే సందర్భంలో ఎల్ఐసీ లోని మచిలీపట్నం, నెల్లూరు, విశాఖపట్నం, తెలంగాణ లోని వరంగల్, కరీంనగర్ డివిజన్లలో 2011 జులై నుంచి బోగస్ మిగతా 6లో

రాజ్యాంగం అపహాస్యం

౯౦౦ కిలో మీటర్లు దాటిన ప్రజా సంకల్ప యాత్ర

- ఇంకా నయం... చంద్రబాబు చిత్తూరుకు సముద్రం తీసుకొస్తా అనలేదు • శ్రీకాళహస్తి బహిరంగ సభలో జగన్ ఎద్దేవా • మా ఎమ్మెల్యేలను కొని బాబు రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు • హైదరాబాద్ వెళితే ఏపీ ప్రజలకు ఆరోగ్యశ్రీ వర్తించదని నాలుగేళ్లకు గుర్తొచ్చిందా? • డబ్బులు దాచుకొనేందుకే బాబు విదేశీ పర్యటనలు • చార్జీలను చూసి ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు ప్రజలు జంకుతున్నారు • ఇది టీడీపీ సర్కార్ నిర్వాకం • ఎన్నికలొచ్చే సమయానికే బాబుకు ఇచ్చిన హామీలు గుర్తుకొస్తాయి



(శ్రీకాళహస్తి–సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ఏ దేశం వెళ్లితో ఆ దేశం తరహా రాజధాని ఏపీలో కడతా అని చెప్పే సీఎం చంద్రబాబు చిత్తూరుకు సముద్రం తెస్తానని చెప్పలేదు, సంతోషమని వైసీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ వైసీపీ ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా కోట్లకు కోట్ల రూపాయాలు ఇచ్చి కొన్న చంద్రబాబు ఆ నేతలతో రాజీనామా చేయించకుండా ఏకంగా నలుగురికి కేబినెట్‌లో మంత్రి పదవులు కట్టబెట్టి రాజ్యాంగాన్ని అవహేళన చేసిన వ్యక్తి ఏపీ సీఎం చంద్రబాబని, దేశంలో మరెక్కడా ఇలాంటి నీచ రాజకీయాలు ఏ ముఖ్యమంత్రి చేయలేదని అన్నారు. చంద్రబాబు తన హెరిటేజ్ డైరీ సక్రమంగా నడవాలని, లాభాల్లో ఉండాలని దుర్మార్గంగా చిత్తూరు డైరీని మూయించారు. ఆయన అధికారంలోకి వచ్చారంటే జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలు మూతప డుతు న్నాయని చెరకు రైతులు, కార్మికులు ఆందోళన చెందు తున్నారని వైఎస్ జగన్ అన్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని చెర్లోపల్లి వద్ద ప్రజాసంకల్పయాత్ర 900 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. చెర్లోపల్లి గ్రామంలో రావి మొక్కను నాటిన వైఎస్ జగన్ ఈ సాయంత్రం శ్రీకా ళహస్తి పట్టణంలో బహిరంగ సభలో పాల్గొని నాలుగేళ్ల చంద్రబాబు పాలనను ఎండగట్టారు. "చిత్తూరు మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మోత్కుపల్లిపై వేటు

- చర్యలకు అధిష్ఠానం నిర్ణయం
- క్షమాపణ చెప్పాలని టీటీడీపీ డిమాండ్ • లేకుంటే బహిష్కరణే
- కఠిన చర్యలుంటాయన్న ఎల్ రమణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులుపై వేటు వేసేందుకు తెలుగుదేశంపార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఎన్టీఆర్ వర్ధంతినాడు ఎన్టీఆర్‌ఘాట్ వద్ద నివాళ్లర్పించిన అనంతరం మోత్కుపల్లి నర్సింహులు మీడియాతో మాట్లాడుతూ సంచనల వ్యాఖ్యలు చేసిన విషయం విధితమే!. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు సన్నగిల్లుతున్నదని, పార్టీని గంపగుత్తగా టీఆర్ఎస్‌లో విలీనం చేయాలని చేసిన వ్యాఖ్యలపై పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మంత్రి లోకేశ్ స్పందించారు. అలాగే తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలు మోత్కుపల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్టీలో మిగతా 6లో

నూతన సీఈసీగా ఓమ్ ప్రకాశ్ రావత్



న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా ఓమ్ ప్రకాశ్ రావత్ నియమితులయ్యారు. రావత్ ఈ నెల 23న నూతన సీఈసీగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత సీఈసీ అచల్ కుమార్ జ్యోతి పదవీ కాలం సోమవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఓమ్ ప్రకాశ్ రావత్‌ను సీఈసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో గుజరాత్ ప్రభుత్వ ప్రధాన మిగతా 6లో

అంత ఇంతే!



సత్యంబాబు లాంటి వ్యక్తి దొరికితే బాగుండు సార్

వన జాతరకు మహాసన్నద్ధం
మేడారం జన సంద్రం



- ఇరవై రోజులు, ఇరవై లక్షల మంది • వనదేవతల సన్నిధికి తరలివస్తున్న భక్తులు • ముందస్తుగా దర్శించుకుంటున్న భక్తులు • భారీగా తరలివస్తున్న జనం • విపత్తుల నివారణకు అగ్నిమాపక సిబ్బంది రెడీ

సమ్మక్క,సారలమ్మ దర్శనాలకు ఒకప్పుడు రెండేళ్లకోసారి మాత్రమే వచ్చేవారు. ప్రస్తుతం రోజులు మారాయి. భక్తుల ఆలోచనలు భిన్నంగా ఉంటున్నాయి. ఎప్పుడు వీలు కుదిరితే అప్పుడే వస్తున్నారు. జాతర సమీపించే కొద్దీ ముందస్తుగా వచ్చే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. మేడారంలోని కొన్ని కుటుంబాలు నిర్వహించే ఈ ఉత్సవం క్రామేణా మండలం, జిల్లాలు దాటి ఐదారు రాష్ట్రాలకు చేరింది. ఈ సారి జాతర గతం కంటే 15 రోజులు ముందుగా వచ్చింది.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అమ్మల దర్శనానికి ముందు వచ్చే భక్తులసంఖ్య పెరిగింది.డిసెంబరు 31, జనవరి 1న సెలవులు ఉండడంతో మొదలైన భక్తుల రాక మొదలైంది. ఈ రెండు రోజుల్లోనే 2 లక్షల మంది అమ్మవార్లను దర్శించుకున్నారు. సంక్రాంతి సెలవుల నుంచి నేటి వరకు రద్దీ కొనసాగుతోంది. గత నెల 31 నుంచి ఈ నెల 20 వరకు 20 లక్షల మంది దేవతలను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులకు సెలవులు దొరికితే చాలు చలో మేడారం అనే పరిస్థితి నెల కొంది. ఇటు వస్తే ఒక రోజంతా ఆహ్లాదంగా గడిపే అవకా శం దొరుకుతుంది. వెంకటాపూర్ మండలంలో రామప్ప దేవాలయం, గోవిందరావుపేట మండలంలో లక్నవరం సరస్సు, తాడ్వాయి మండలంలో వనకుటీరాలు, రాకాసి గుహలు, సైకిల్‌ట్రాక్, అడవి అందాలు, మంగపేట మండ లంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం, వాజేడు మండలంలో బొగత జలపాతం ఉండడంతో ఎక్కువ మంది తరలొస్తున్నారు. ఎవరైనా జాతర సమయంలోనే వచ్చి మొక్కులు తీర్చుకోవాలనుకుంటారు. 20 ఏళ్ల క్రితం గద్దెలపైకి వెళ్లి అమ్మలను తాకే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ వీలు లేదు. తీసుకువచ్చిన కానుకలను గద్దెలపై వేసే అవకాశం ఉండటం లేదు. ముందుగా వెళ్తే గద్దెలపైకి వెళ్లడంతోపాటు అమ్మలను తనివితీరా దర్శించుకునే అవకాశం లభిస్తోంది. వన జాతరకు భక్తులు పోటెత్తుతున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అధికారులు సౌకర్యాల్లో తలమున లవు



తున్నారు. తెలంగాణ రాష్ట్ర కుంభమేళా మేడారం జాతరలో విపత్తుల నివారణకు అగ్నిమాపక అధికారులు సర్వం సిద్ధమయ్యారు. జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, భక్తుల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించడానికి హోంగార్డు నుంచి డివిజన్ అగ్నిమాపక మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
సోమవారం
22 జనవరి 2018

హోదా, స్థాయి మరిచి మాట్లాడిన గవర్నర్ : కాంగ్రెస్ నేతల మండిపాటు

హైదరాబాద్: మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడుతన్నారు. అవినీతిలో కూరుకుపోయిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి రాజ్యాంగ హోదాలో ఉన్న గవర్నర్ వత్తాసు పలుకుతున్నారని టీ–పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి వి హనుమంతరావు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధ్వజమెత్తారు. గవర్నర్ తన హోదాను మరచిపోయి కరీంనగర్ జిల్లాలో మాట్లాడారని, స్థాయిని మరిచిపోయి ప్రభుత్వానికి మద్దతుగా పలికారని భట్టివిక్రమార్క ఆక్షేపించారు. సీఎం కేసీఆర్‌ను కాళేశ్వరం చంద్రశేఖర్ రావు అని, హరీష్‌రావును కాళేశ్వరరావు అని గవర్నర్ అభివర్ణించడాన్ని చూస్తుంటే, రేపు రాజ్‌భవన్‌ను టీఆర్ఎస్ భవన్ అని కూడా అంటారేమోనని ఆందోళన కలుగుతోందన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరుగుతున్న అవకతవకలను పరిశీలించకుండా, ప్రాజెక్టు అద్భుతమని ప్రశంసించడాన్ని తప్పు పట్టారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును ప్రారంభించిన ప్రాజెక్టు పేరు నుంచి ఆయన పేరు తొలగించడాన్ని గవర్నర్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. 38 వేల 500 కోట్ల అంచనావ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు ఇప్పుడు 81 వేల కోట్లకు చేరుకున్నా నరసింహన్ నోరు మెదపకుండా, ప్రాజెక్టు అద్భుతమని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని భట్టివిక్రమార్క విమర్శించారు. ప్రాణహిత ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి ఉంటే ఒక్క రూపాయ ఖర్చు లేకుండా కాళేశ్వరం పూర్తయ్యేదని అన్నారు. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్‌ల ప్రాజెక్టుల పేర్లను సీతారామప్రాజెక్టుగా పేరు మార్చి 10 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయాన్ని పెంచారన్నారు. ఈ ప్రాజెకుల టెండర్లలో పెరిగిన అంచనా వ్యయాలపై ప్యాకేజీల వారీగా రాజ్‌భవన్‌కు పిలిపించి సమీక్షించాలని, అది మీ బాధ్యతలని భట్టివిక్రమార్క గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గవర్నర్ అంతలా పొగుడుతున్నారంటే, ఆయన అవినీతిలో భాగస్వామ్యం ఉండి ఉంటుందని వీహెచ్ తీవ్ర ఆరోపణలు చేశారు. గవర్నర్‌పై కేసులు పెట్టే పరిస్థితి వస్తుందన్నారు. గవర్నర్‌కు సీబీఐ వారెంట్ జారీ చేయిస్తామని చెప్పారు. అదేవిధంగా ప్రధానమంత్రికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు తప్పుడు సమాచారాన్ని ఇస్తుందని మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ సర్కార్ ప్రాజెక్టుతో రైతులను ఏవిధంగా ఆదుకుంటుందో చెప్పే ప్రయత్నం చేయడం లేదన్నారు.

పోటీకి 'సై' అంటున్న 'ఓరుగల్లు' వారసులు

- ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు
- సుస్మితాపటేల్‌కు దన్నుగా కొండాదంపతులు
- కుమార్తెకు మద్దతునిస్తున్న కడియం శ్రీహరి
- చందులాల్ వారసునిగా వచ్చే ఎన్నికల్లో ప్రహ్లాద్‌కు టికెట్
- స్పీకర్ మధుసూదనచారి, ప్రణయ్ భాస్కర్ తనయుల రంగ ప్రవేశం ఖాయం






హైదరాబాద్, మేజర్‌న్యూస్ః వరంగల్ జిల్లా టీఆర్ఎస్‌లో వారసుల రాజకీయరంగ ప్రవేశంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎవరికి వారు తమ వారసులను రాబోయే ఎన్నికలకు సమాయత్తం చేసే పనిలో నిమగ్నమయ్యారు. వారసులు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా రాజకీయంగా ఎదిగేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు లీడింగ్‌లో ఉన్న నేతల వారసులంతా ఉన్నత విద్యావంతులే కావడం, యువతరానికి ప్రతినిధులుగా క్రియాశీల రాజకీయాలపై ఆసక్తి ప్రదర్శిస్తుండడం సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, గిరిజన, టూరిజంశాఖ మంత్రి అజ్మీరా చందూలాల్, స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, కొండా దంపతులు తమ వారసుల్ని వచ్చే ఎన్నికల్లో బరిలోకి దించాలని భావిస్తున్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖ, ఎమ్మెల్సీ కొండా మురళి దంపతులు తమ కూతురు సుస్మితాపటేల్‌ను గతంలోనే తమ రాజకీయ వారసురాలిగా ప్రకటించారు. సుస్మితాపటేల్ తమ సొంత ఊరైన గీసుకొండ మండలం వంచనగిరి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా గతంలో పనిచేశారు. అంతేకాకుండా సురేఖ ఎన్నికల ప్రచారం సమయంలో సుస్మితాపటేల్ కీలక పాత్ర పోషించి ఆమె గెలుపులో కీలకపాత్ర పోషించారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని ప్రజలతో సుస్మితాపటేల్‌కు సత్ సంబంధాలున్నాయి. వైద్యవిద్యాభ్యసించిన సుస్మితాపటేల్‌కు రాజకీయంగా అన్ని అంశాలపై అవగాహన ఉండడంతో, కొండా దంపతులు ఆమెను రాజకీయంగా ప్రోత్సాహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వరంగల్ తూర్పు నుంచి కొండా సురేఖ ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటూ స్థానికుల కోరుతుండడంతో, ఇప్పుడు కొండా దంపతుల ఆలోచనంతా సుస్మితను ఎక్కడి నుంచి పోటీ చేయించాలనే దిశగానే కొనసాగుతోందని తెలుస్తోంది. భూపాలపల్లిలో కొండా సుస్మిత పోటీ చేస్తారని కొండా అభిమానులు అంటున్నారు. మురళి కూడా భూపాలపల్లి సీటుపై గట్టి ప్రయత్నమే చేస్తున్నట్లు సమాచారం. వరంగల్‌లో మరో రాజకీయ వారసురాలు కడియం కావ్య రానున్నా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయి. విద్యాధికురాలే కాకుండా విభిన్న కోణాలలో సామాజిక అంశాలపై సమగ్ర అవగాహన కలిగిన మహిళగా కావ్య ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్నారు. ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి రాజకీయవారసురాలిగా కడియం కావ్య వచ్చే ఎన్నికల్లో రాజకీయ అరంగేట్రానికి ఇప్పటి నుంచే వేదిక సిద్ధం చేసుకుంటున్నారు. గత ఎన్నికలలో తండ్రి తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కావ్య, సామాజిక సేవా దృక్పథంతో రాజకీయరంగ ప్రవేశం చేయాలని ఆశిస్తున్నారు. ఇందుకోసం కడియం వెంట పార్టీ కార్యక్రమాలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు హాజరవుతూ, పార్టీ శ్రేణులతో కలిసిపోతున్నారు. అయితే మొదట్లో కడియం తన కూతురుని రాజకీయంగా రావద్దంటూ చెప్పినప్పటికీ, ఆమెలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రస్తుతం ప్రోత్సాహిస్తున్నారని సన్నిహితులు చెబుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలతో కావ్య ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలకు పరిష్కారం తనవంతు కృషి చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కడియం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఎమ్మెల్సీగా నామినేట్ కావడంతో, ఎంపీ ఉప ఎన్నికలో చివరి నిమిషం వరకు కడియం కావ్య పేరును పార్టీ నాయకత్వం పరిశీలించినట్లు తెలుస్తోంది. అప్పట్లో కావ్యను అభ్యర్థిగా ప్రకటిస్తారని ప్రచారం జరిగినప్పటికీ, కడియం ఒప్పుకోకపోవడం వల్లే పార్టీ నాయకత్వం ఇతరులకు అవకాశం కల్పించినట్లు సమాచారం. గిరిజనశాఖ మంత్రి చందూలాల్ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని ఆయన తనయుడు ప్రహ్లాద్ ప్రస్తుత ములుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. చందూలాల్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ అభివృద్ధి పనలన్నీ ప్రహ్లాద్ పర్యవేక్షించడంతో పాటు నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి మద్దతుదారులు చెబుతున్నారు. ప్రహ్లాద్ స్వయంగా డాక్టర్ కావడంతో హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేస్తూనే, నియోజకవర్గంపై ఎక్కువగా దృష్టి పెడుతున్నారని అంటున్నారు. మొదట్లో ప్రహ్లాద్ రాజకీయాల్లోకి రానని మొండికేసినా, తన తండ్రి ప్రోద్భలంతో పాటు మిత్రుల ప్రోత్సాహం కారణంగా రాజకీయరంగ ప్రవేశం చేశారంటున్నారు. గత ఎన్నికల్లో చందూలాల్ గెలుపు కోసం కృషి చేసిన ప్రహ్లాద్ ఆ తర్వాత నియోజకవర్గం ప్రజలతో రెగ్యులర్‌గా టచ్ ఉంటున్నారు. ఈయన కూడా ములుగు నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ మధుసూదనాచారి తనయులు కూడా రాజకీయ రంగ ప్రవేశం చేసి పార్టీలో జిల్లా స్థాయి పదవులు పొందినా, ప్రస్తు తం కొన్ని కారణాల వల్ల మౌనంగా ఉంటున్నారు. తిరిగి ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో తిరగాలని భావిస్తున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. దాస్యం ప్రణయ్ భాస్కర్ అంటే వరంగల్ జిల్లా నేతలందరికీ సుపరిచితం. ప్రణయ్ భాస్కర్ మరణం తర్వాత ఆయన తమ్ముడు దాస్యం వినయ్ భాస్కర్ టీఆర్ఎస్ పార్టీలో మూడు సార్లు ఎమ్మెల్యేగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విజయం సాధించారు. ఇప్పుడుదాస్యం ఫ్యామిలీ నుంచి ప్రణయ్ భాస్కర్ తన యుడు అభినవ్ భాస్కర్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : కారెం శివాజీ



రాజమహేంద్రవరం ,సూర్యప్రతినిధి: ఎస్టీ, ఎస్సీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో రెండుచోట్ల మేళా నిర్వహించినట్లు తెలిపారు. నన్నయలో 1150 మంది హాజరుకాగా 550 మంది, అమలాపురంలో 1350 మంది విద్యార్థులు హాజరు కాగా 667 మంది ఎంపికయ్యారన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రైవేట్ కంపెనీల్లో అవకాశాలు మెండుగా ఉన్నాయనే విషయాన్ని రుజువు చేసేందుకు ఉద్యోగ మేళాను జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించామన్నారు.

ప్రైవేట్ టీచర్లకూ ప్రభుత్వ అవార్డులు

రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్



కర్నూలు, సూర్య బ్యూరో : ప్రైవేట్ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇచ్చేందుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో కర్నూ లులో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంక టేశ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల టీచర్లకు కేంద్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చేలా ఒత్తిడి తెస్తామని చెప్పారు. కర్నూలును ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ బుట్టా రేణుక తెలిపారు. అన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం గౌరవ అధ్యక్షుడు వి.జనార్దనరెడ్డి, అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. పుల్లయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జగన్‌కు తప్పిన ప్రమాదం



చిత్తూరు, మేజర్‌న్యూస్ : ప్రతిపక్ష నేత జగన్‌కు ప్రమాదం తప్పింది. శ్రీకాళహస్తిలో జరిగిన వైసీపీ బహిరంగ సభలో సభా వేదిక కూలి పోయింది. ఈ ప్రమాదంలో జగన్ సురక్షితంగా బయటపడ్డారు. పది మంది వైసీపీ కార్యకర్తలు గాయపడ్డారు. వైసీసీ అధినేత జగన్ పాదయాత్ర 67వ రోజు జగన్ చేరుకుంది. చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం చెర్లోపల్లి వద్ద జగన్ పాదయాత్ర 900 కిలోమీటర్లుకు చేరుకుంది. ఈ సందర్భంగా జగన్ రావిమొక్కను నాటారు. నవంబర్ 6వ తేది నుంచి జగన్ ప్రజా సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లా ఇడువులపాయ నుంచి శ్రీకాకుళం ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర కొనసాగుతోంది. సుమారు 3000 కిలోమీటర్లు జగన్ పాదయాత్ర చేయను న్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లా మీదుగా కొనసాగిన పాదయాత్ర ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో కొనసాగుతోంది.

ప్రహసనంగా ఓటర్ల జాబితా సవరణ

- ఇదీ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తీరు
- మార్పులు, చేర్పులకు దక్కని అవకాశం
- ఓటు హక్కు కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు
- 25న జాతీయ ఓటర్ల దినోత్సవం

వెలగపూడి, సూర్య బ్యూరో : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తీరు ప్రహసనంగా మారుతోంది. తొలిసారి ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు ప్రక్రియ సాఫీగా సవరణ జరగని పరిస్థితి నెలకొంది. ఒకవైపు నగరాలు, పట్టణాల్లో వేల సంఖ్యలో ఓటర్లను జాబితాల్లో నుంచి తొలగించారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల నుంచి అంతే సంఖ్యలో ఓటుహక్కు కోసం దరఖాస్తులు దాఖలయ్యాయి. అవి ఏ దశలో ఉన్నాయో తెలియట్లేదు. గత నెల 31వ తేదీతో చేర్పులకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసినప్పటికీ మరో షెడ్యూలు వెలువడుతుందనే సంకేతాలు రావడం, పక్షం రోజుల దాటినా దానిపై స్పష్టత లేకపోవడంతో ఇప్పటికే దాఖలైన చేర్పులు, తొలగింపులు, పేర్ల మార్పు అర్జీలు పరిష్కారానికి నోచుకుంటాయా, లేదా అని తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కమిషన్ గత నెల 15వ తేదీన ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురించింది. అభ్యంతరాల స్వీకరణకు 15 నుంచి 31తేదీ వరకు గడువు ఇచ్చింది. ప్రత్యేక ఓటరు దరఖాస్తుల స్వీకరణను 17, 24 తేదీల్లో కేంద్రాలు నిర్వహించింది. 15 నుంచి 31 వరకు చేర్పుల దరఖాస్తుల్ని స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారాన్ని ఈ నెల 10వ తేదీలోగా పూర్తి చేసి 21న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలి. 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలి. కానీ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ ఇప్పటికీ పూర్తవ్వలేదు. మరోవైపు చేర్పులకు దరఖాస్తులు అందుతూనే ఉన్నాయి. 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు మృతులు వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి ఓట్లు జాబితాల్లో నుంచి తొలగించాల్సి ఉండగా ఆ తంతు పల్లెల్లో ప్రారంభమే కాలేదు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోని ఒక కుటుంబ సభ్యులందరి ఓట్లు తీసుకురావడం, జాబితాలో డబుల్ ఎంట్రీలను తొలగించడం వంటివి చేయాలి. మొన్నటి వరకు జన్మభూమి గ్రామసభల హడావిడిలో అధికారులు ఉన్నారు. ఆ వెంటనే సంక్రాంతి సెలవులు రావడంతో ఓటర్ల సవరణ ప్రక్రియను వారు పక్కన పెట్టేశారు. ఉన్నతస్థాయి నుంచి కూడా దీనిపై సరైన



మార్గదర్శకాలు లేకపోవడంతో షెడ్యూలు మేరకు తుది ఓటర్ల జాబితా ప్రచురణపై అనుమానాలున్నాయి.

ప్రారంభం కాని అధికారిక వెబ్‌సైట్ : ఎన్నికల కమిషన్ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు వెబ్‌సైట్‌ను అధికారికంగా ప్రారంభించాలి. కానీ అది ఇప్పటికీ సిద్ధమవ్వలేదు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ అయితే పూర్తయ్యింది కానీ, ఇక్కడి నుంచి కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు నూతన పోలింగ్ కేంద్రాల అనుమతికి అందజేసిన ప్రతిపాదనలకు ఆమోద ముద్ర లభించలేదు. వెబ్‌సైట్ ప్రారంభించకపోవడంతో ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియ జరగట్లేదు. గడిచిన ఏడాది ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రకారం కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కలిపి 67 లక్షల మంది వరకు ఓటర్లు ఉన్నారు. పట్టణాల్లో ఇంటింటికీ ఓటర్ల జాబితా సవరణ చేపట్టడంతో ఒక్కో పట్టణంలో 4 నుంచి 15 వేల వరకు ఓట్లు తొలిగాయి. పల్లెల్లోనూ ఈ ప్రక్రియ చేపడితే ఇంకా ఓటర్లు తగ్గే అవకాశముంది. ఇదే సందర్భంలో 18 ఏళ్లు నిండి ఓటుహక్కు పొందని వారు రెండు జిల్లాల్లో కలిపి 3.50 లక్షలకు పైబడి ఉన్నారని అధికారుల అంచనా. వీరికి ఓటుహక్కు కల్పించాల్సి ఉంది. కొన్ని గ్రామాల్లో జనాభాకు ఇంచుమించుగా ఓటర్లు ఉన్నారు. జనాభాలో 70 శాతం ఓటర్లు ఉంటేనే అక్కడ బోగస్ ఓట్లు ఉన్నట్లు భావించాల్సిన పరిస్థితి. వీటన్నింటిని సవరణ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఎంతో ప్రాముఖ్యత ఉన్నా ఫలితమేదీ : సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో ప్రత్యేక ఓటరు జాబితాల సవరణ ప్రక్రియకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాన రాజకీయ పార్టీలు గడిచిన మూడేళ్లుగా ఓటర్ల సవరణను అంతగా పట్టించుకోకుండా తొలిసారి వాటి పట్ల శ్రద్ధ చూపించాయి. ఓటర్లు కూడా ఈ సవరణ ప్రక్రియకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఈ సమయంలో వెబ్‌సైట్ ప్రారంభానికి నోచుకోకపోవడం ఇబ్బందికరమైన అంశంగా మారింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు నియోజకవర్గ కేంద్రాల తహశీల్దార్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు(ఆర్డీఓల) వద్ద ప్రస్తుతం నిలిచిపోయి ఉన్నాయి. తదుపరి ప్రక్రియలో భాగంగా ఆక్షేపణలను స్వీకరించారు. వాటిని కొందరు అధికారులు విచారణ చేయించి నివేదిక వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసేందుకు సిద్ధం చేసుకోగా చాలా కేంద్రాల్లో ఇప్పటికి జాబితా అసంపూర్తిగానే ఉంది. పట్టణాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు, నాయకుల నుంచి ఆక్షేపణలు వచ్చాయి. తొలగించిన ఓట్లను మళ్లీ చేర్చే అవకాశాన్ని కల్పిస్తామని స్థానిక అధికారులు చెబుతున్నా అది సాధ్యమయ్యే పరిస్థితి కనిపించటం లేదు. గత నెల 31 వరకు రెండు జిల్లాల నుంచి వేల సంఖ్యలో దాఖలైన చేర్పుల దరఖాస్తుల పరిష్కారం ఇంకా పూర్తవ్వలేదు. వాస్తవానికి ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ఈ నెల 21వ తేదీ ఆదివారం ప్రచురించాలి. అదీ జరగటం లేదు. చేర్పులకు మరో అవకాశమిస్తే ఇప్పటికే కార్యాలయాల్లో ఉన్న దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులు భావిస్తున్నారు. నేరుగా ఆన్‌లైన్ ద్వారా అర్జీలు దాఖలు చేసి ఓటుహక్కు పొందేందుకు మరికొందరు ఉత్సుకత చూపిస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అధికారులు ఎదురుచూస్తున్నారు.

వెబ్‌సైట్ తెరచుకోకనే ఆలస్యం : గత నెల 31వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన చేర్పులు, తొలగింపులు, సవరణల దరఖాస్తులను విచారించి, వాటిని అంతర్జాలంలో నమోదు చేసేందుకు ఇప్పటివరకు ఎన్నికల సంఘం నుంచి వెబ్‌సైట్ తెరచుకోలేదు. విచారణ నివేదికలు సిద్ధం చేసుకుని మా వద్దే ఉంచాం. తొలుత ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఆదివారం తుది జాబితాలు ప్రచురించాల్సి ఉన్నప్పటికీ ఉన్నతస్థాయి నుంచి ఎటువంటి స్పష్టత రాలేదు. ఆన్‌లైన్‌లో ఓటర్ల చేర్పులకు నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చు. వాటిని విచారించి అర్హులకు ఓటుహక్కు కల్పించే ప్రక్రియ ఎల్లప్పుడు జరుగుతూ ఉంటుంది.

రాష్ట్రంలో పార్లమెంట్ సెక్రటరీలు లేనేలేరు

ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పార్లమెంట్ సెక్రటరీల నియామకాన్ని హైకోర్టు కొట్టేసిందని, రాష్ట్రంలో ఇప్పుడు పార్లమెంటరీ సెక్రటరీలు లేరని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. అది ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు. రేవంత్ వంటి అవగాహనలేని నేతలు కొందరు దాన్నొక సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తు న్నారని మండిపడ్డారు. రేవంత్ కాంగ్రెస్‌లో కొనసాగుతూ టీడీపీ కోవర్ట్‌గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రె స్‌ను భూస్థాపితం చేస్తానని ప్రకటించిన టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దానికోసమే రేవంత్‌ను కాంగ్రెస్‌లోకి పంపారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయంలో అప్రమత్తంగా ఉంటే మంచిదని సూచించారు. తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శం కావడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపో తోందని దుయ్యబట్టారు. ఇండియాటుడే కాంక్లేవ్‌లో సీఎం కేసీఆర్ దేశమే అబ్బురపడేలా మాట్లాడారని, సీఎం ప్రతిష్ట మరింత పెరిగిందని కాంగ్రెస్ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. మోత్కుపల్లి నర్సింహులు టీడీపీలో సీనియర్ నాయకుడని, ఆయన చేసిన విలీన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

నేటి నుంచి తెలంగాణాలో 'పవన్'పర్యటన

- నాలుగు రోజులు..మూడు జిల్లాలు
- ప్రజా సమస్యల అధ్యయనం కోసమే పర్యటన
- టూర్ షెడ్యూల్ ప్రకటించిన పవన్ కల్యాణ్



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదివారం మధ్యాహ్నం రాజకీయ యాత్రకు సంబంధించిన పర్యటన వివరాలను ప్రకటించారు. సోమవారం నుంచి తెలంగాణలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. నాలుగు రోజుల పాటు మూడు జిల్లాల్లో పర్యటించనున్నట్లు చెప్పారు. ముందుగా సోమవారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని, అనంతరం కొండగట్టు నుంచే యాత్ర ప్రారంభమవుతుందని పవన్ చెప్పారు. ఆ తర్వాత తమ కార్యకర్తలతో చర్చలు జరిపి తెలంగాణలో ఎక్కడెక్కడ ఎలా పర్యటన చేయాలన్నది మళ్లీ కొండగట్టుకు వచ్చి పూర్తి యాత్ర వివరాలను వెల్లడిస్తానన్నారు. కేవలం ప్రజాసమస్యల అధ్యయనం కోసమే యాత్ర చేస్తున్నానని, పాదయాత్రలో ఎక్కువ మందిని కలిసే అవకాశం ఉండదని ఆయన అన్నారు. ఎక్కడికక్కడ కార్యకర్తలతో సమావేశమవుతానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2009లో జరిగిన ప్రమాదం నుంచి తాను బయటపడడానికి ఆంజనేయస్వామే కారణమని.. నమ్మానని పవన్ కల్యాణ్ అన్నారు. అందుకే ముందుగా ఇప్పుడు ఆంజనేయస్వామిని దర్శించుకుని ఆ తర్వాత తెలంగాణలో రాజకీయ యాత్ర చేపడతానని ఆయన అన్నారు. మూడు, నాలుగు జిల్లాల నేతలతో సమావేశం అయిన తర్వాత కొండగట్టులో యాత్రకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడిస్తానని పవన్ స్పష్టం చేశారు. పాదయాత్ర, బస్సుయాత్ర, రోడ్ షో ఇలా వీలున్న మార్గంలో ప్రజల చెంతకు వెళతానని పవన్ అన్నారు. ప్రత్యేకించి విరామం తీసుకునేది ఉండదని పవన్ అన్నారు.

సమన్వయ సమితులకు పంటసహాయం పంపిణీ బాధ్యత

- ఖరీఫ్ సీజన్ నుంచి రైతాంగానికి నాలుగు వేలు అందజేత
- పంపిణీకి కసరత్తు చేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం
- వేలాది గ్రామాల్లో ఇప్పటికే సమన్వయ సమితుల ఏర్పాటు
- జిల్లా, రాష్ట్ర స్థాయి సమితులు ఏర్పాటుకు చర్యలు


హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగువేల రూపాయల పంట ఆర్థిక సహాయం పథకం అమలును రైతు సమన్వయ సమితుల ద్వారా చేపట్టాలని టీఆర్ఎస్ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పథకం అమల్లో బ్యాంకుల ప్రమేయం ప్రత్యక్షంగా లేకుండా చూడాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ పథకం అమలులో పరోక్షంగా మాత్రం బ్యాంకుల అవసరం ఉంటుంది. రాష్ట్రం మొత్తంలో దాదాపు 10 వేల గ్రామ రైతు సమన్వయ సమితులు ఏర్పాటయ్యాయి. దాదాపు 1.60 లక్షల మంది రైతులు ఈ సమితుల్లో సభ్యులుగా ఉన్నారు. అలాగే మండలస్థాయిలో మండల రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాల్సి ఉంది. జిల్లా స్థాయి సమితుల ఏర్పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు చేస్తారు. రాష్ట్రస్థాయి సమన్వయ సమితిని ముఖ్యమంత్రి స్వయంగా నియమిస్తారు. రైతులకు పంటల పెట్టుబడి కింద 2018 ఖరీఫ్ నుండి ఎకరానికి నాలుగువేల రూపాయలు పెట్టుబడిగా ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పెట్టుబడి ఏ విధంగా రైతులకు అందించాలన్న అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తోంది. . రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఇటీవల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఒక సర్వే నిర్వహిచారు. మెజారిటీ సంఖ్యలో రైతులు చెక్కుల రూపంలో పంట సాయం అందించాలని కోరారు. చెక్కుల ద్వారా నాలుగువేల రూపాయల పంపిణీ జరిగినా, నగదు రూపంలో చెల్లించాలని నిర్ణయించినా, అది రైతు సమన్వయ సమితుల ద్వారా చేస్తే



బాగుంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. గ్రామస్థాయి రైతు సమన్వయ సమితులు బలంగా ఉండాలంటే రైతులతో వారికి అవినాభావ సంబంధం ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వం యోచనగా కనిపిస్తోంది. ప్రస్తుతం విత్తన సబ్సిడీ, వ్యవసాయ యంత్రాల సబ్సిడీ తదితర రూపాల్లో రైతులకు ఇస్తున్న సబ్సిడీలు వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం ద్వారా ఇప్పటి వరకు అందజేస్తూ వస్తున్నారు ఇక నుండి ఈ కార్యక్రమాలు కూడా రైతు సమన్వయ సమితుల ద్వారా అందజేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిసున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న కీలక పథకం గ్రామాల్లో ఈ సమితుల ద్వారా అమలవుతుందన్న ప్రచారం ఇప్పటికే ఊపందుకుంది. దాని వల్ల రాష్ట్రంలో ఉన్న దాదాపు 71 లక్షల రైతు కుటుంబాలు, రైతు కుటుంబ సభ్యులతో కిందిస్థాయి పార్టీ శ్రేణులకు అవగాహన ఏర్పడుతుంది. రాజకీయంగా కూడా ఈ నిర్ణయం సత్ఫలితం ఇస్తుందని ప్రభుత్వ పెద్దలు భావిస్తుండటం వల్ల రైతు సమన్వయ సమితుల ద్వారానే నాలుగువేల రూపాయల పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.

నేను గవర్నర్‌గా వెళ్లను ప్రజలతోనే ఉంటా

కాకతీయకు రూ.677 కోట్లు : దత్తాత్రేయ



వరంగల్: తెలంగాణాలో ప్రభుత్వం చేపట్టిన పథకాలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం అత్యధిక సాయం చేసిందని కేంద్ర మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. వరంగల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్లలో మిషన్ భగీరథకు రూ. 3,900కోట్లు, మిషన్ కాకతీయకు రూ. 677 కోట్లు ఇచ్చిందని ప్రాజెక్టుల వేగవంతానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని ఆయన చెప్పారు. తాను గవర్నర్‌గా వెళ్లనని, ప్రజలతోనే ఉంటానని స్పష్టం చేసిన ఆయన.. 2019 ఎన్నికల్లోనూ పోటీ చేస్తానని తెలి పారు. రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఆయన ఉద్ఘాటిం చారు. నాగం జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పు విషయంపై స్పందించనని దత్తాత్రేయ అన్నారు. తెలంగాణలో టీఆర్ఎస్‌కు బీజేపీకి ప్రత్యామ్నాయం అని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ దత్తాత్రేయ అన్నారు. తెలంగాణకు 24గంటల విద్యుత్ ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కేంద్రం నిధులు ఇవ్వడం లేదని కేసీఆర్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

ఎమ్మెల్సీ రాంచందర్‌రావుకు మోసగాళ్ల కుచ్చుటోపి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సామాన్యుల నుంచి ధనికులు సైబర్‌నేరగాళ్లబారిన పడి నిండా మునిగిపోతున్నారు. దీంతో ఆగకుండా ప్రజాప్రతినిధులనే టార్గెట్‌గా ఎంచుకొని వారికి కుచ్చుటోపి పెడుతున్నారు. ఇందులో భాగంగా ఓ ప్రజాప్రతినిధినే బురిడి కొట్టించారు.

రాష్ట్ర ఆదాయంపై జీఎస్టీ దెబ్బ! పన్ను వసూళ్లు తగ్గాయి : మంత్రి ఈటల

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వ ఆదాయంపై జీఎస్టీ భారీ ఎత్తున దెబ్బతీసింది. గతంలో 21.9శాతం వృద్ధిసాధించిన తెలంగాణాలో వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) అమలుతో 14శాతానికి పడి పోయిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అసంతృప్తిని వెల్లగక్కారు. జీఎస్టీ వల్ల లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని, రాష్ట్రానికి కనీసం పదివేల కోట్ల రూపాయల పన్నులు సేకరించుకునే ఆస్కారం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలిండియా అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ గెజిటెడ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల 10వ జనరల్ బాడీ సమావేశాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జీఎస్టీ కారణం గా ఆదాయం రూ.95 వేల కోట్ల నుంచి రూ.85 వేల కోట్ల కు పడిపోయిందన్నారు. జీఎస్టీ కంటే ముందు రాష్ట్రం లో పన్ను వసూలు వృద్ధి 21.9 శాతముంటే ఇప్పుడు 14 శాతానికి పడిపోయిందన్నారు. నోట్ల రద్దు కారణంగా జీతాలు సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించే సంస్కరణలు శాశ్వత ప్రయోజనాల దృష్ట్యా ఉండాలని అభిప్రాయపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు లేకపోతే ఆ మాత్రం పన్నులు కూడా తగ్గేవి కావని కేంద్రంలోని బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సిగరెట్‌కి, బీడీకి 28% శ్లాబు లో ఒకే పన్ను విధించారు. బీడీలకు సిగరెట్లకు ఒకటే ట్యాక్స్ వద్దని కోరినా కేంద్రం వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రానైట్ విషయంలోనూ మనకు అన్యాయమే జరిగింది.అని ఈటల వ్యాఖ్యానించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 200 వస్తువులపై పన్ను తగ్గించారని, సామాన్య ప్రజల జీవితం ఛిద్రం చేసేలా నిర్ణయాలు ఉండకూడదని అన్నారు. జీఎస్టీ పరిహారం కింద మనకు కూడా రూ.450 కోట్ల వరకు రావాల్సి ఉండగా, రూ.250 కోట్లే ఇచ్చారన్నారు. సెంట్రల్ ఎక్సైజ్‌లో పదోన్నతుల విషయంపై కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ వంటి రంగాల్లో సమాన అభివృద్ధి సాధించి రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఈటల అన్నారు.

మైనారిటీల్లో కేసీఆర్‌కు పెరుగుతోన్న ఆదరణ

- పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు
- మైనారిటీల్లో కేసీఆర్‌కు, ఎంపీ అసద్‌ను మించిన ప్రజాధరణ
- షాదీముబారక్, ఇమాం, మౌజాలకు వేతనాలు చెల్లింపు
- 12శాతం రిజర్వేషన్ల పెంపుకు అసెంబ్లీ తీర్మానం
- క్రిస్మస్‌కు కానుకలు, దుస్తుల పంపిణీ
- క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి నిధులు, స్థల కేటాయింపు
- గత సీఎంలకు భిన్నంగా మైనారిటీల సంక్షేమానికి కేసీఆర్ ప్రాధాన్యం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మైనార్టీలలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదరణ పెరుగుతోంది. గత ముఖ్యమంత్రులకు భిన్నంగా ఆయన చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్లే మైనారిలకు కేసీఆర్ ఆరాధ్యునిగా మారుతున్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలు, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా గత మూడున్నర ఏళ్ల పాలనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. షాదీముబారక్ పేరిట ముస్లిం యువతుల వివాహానికి రాష్ట్ర ప్రభుత్వంఆర్థిక సహాయాన్ని అందజేస్తోంది. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విద్యా, ఉద్యోగావకాశాల్లో ముస్లిం, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానానికి చేసి, కేంద్రానికి నివేదించింది. ముస్లింలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించగా, కేసీఆర్ వాటిని 12 శాతానికి పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈమేరకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం ద్వారా ముస్లిం, మైనార్టీల ఆదరణను కేసీఆర్ చూరగొన్నారు. ఇక మసీదుల్లో పనిచేసే ఇమాం, మౌజాలకు గత ప్రభుత్వాలకు భిన్నంగా గౌరవ వేతనాలు ఇవ్వాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. కేసీఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ముస్లిం, మైనార్టీల్లో ఆయనకు క్రమేపీ మద్దతు పెరుగుతూ వస్తోంది. ప్రభుత్వ పథకాల్ని అధికారపార్టీకి అన్నివిధాలుగా దన్నుగా నిలుస్తున్న ఎంఐఎం ఎప్పటికప్పుడు తనకు అనుకూలంగా మల్చుకునే ప్రయత్నాన్ని చేస్తోంది. అయితే ఆ విషయంలో ఎంఐఎం పెద్దగా సక్సెసయినట్లు కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో ముస్లిం, మైనార్టీల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్‌కు ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీలకు కంటే, కేసీఆరే ప్రజాదరణ కలిగి ఉన్న నేతగా గుర్తించినట్లు తెలుస్తోంది. మైనార్టీలు నిర్వహించిన సర్వే ప్రకారం 54శాతం మంది ముస్లింలు కేసీఆర్‌కు మద్దతు తెలుపగా, అసదుద్దీన్ ఓవైసీకి 44శాతం ఓటు వేసినట్లు సమాచారం. అధికార పార్టీకి అనధికార మిత్రపక్షంగా కొనసాగుతున్న ఎంఐఎం, సర్వే ఫలితాల వెల్లడి అనంతరం అప్రమత్తమవుతోంది. అధికార పార్టీకి మరింత దగ్గరయ్యేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. తమ కృషి ఫలితంగానే ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతుందన్న ప్రచారం చేయాలని భావిస్తోంది.

అధికారంలో ఏపార్టీ ఉంటే, .ఆ పార్టీకి అండగా ఎంఐఎం నిలుస్తుందన్న విమర్శలున్నాయి. గతంలో టీడీపీ అధికారంలో ఉంటే టీడీపీకి, కాంగ్రెస్ అధికారంలో ఉంటే కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచింది. రాష్ట్ర విభజనానంతరం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్‌తోనూ సత్‌సంబంధాలను కొనసాగిస్తూ, ఎంఐఎం పాతపంథానే అనుసరిస్తోంది. తెలంగాణ ఉద్యమాన్ని ఎంఐఎం తీవ్రంగా వ్యతిరేకించినా, ముస్లిం, మైనార్టీలను తమవైపు తిప్పుకునేందుకు టీఆర్ఎస్‌పార్టీ నాయకత్వం ఆపార్టీతో స్నేహసంబంధాలను కొనసాగిస్తూ వస్తోంది. కేసీఆర్ సర్కార్ తీసుకుంటున్న నిర్ణయాలను మొదట్లో వ్యతిరేకించినట్లు కనిపించినా ఎంఐఎం, ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను చూసి ఆపార్టీ దోస్తీ మొదలుపెట్టింది. శాసనసభలో అధికారపార్టీకి అన్నివిధాలుగా అండగా నిలుస్తూ ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేసేందుకూ సైతం వెనుకాడడం లేదు. ఒకదశలో టీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేస్తామంటూ ఆపార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ సభలో ప్రకటించారు. టీఆర్ఎస్, ఎంఐఎంల మైత్రి బంధం ఎంత ధృడంగా కొనసాగుతుందో ఈ ఒక్క సంఘటన స్పష్టం చేస్తోంది.

క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట

ముస్లిం మైనార్టీలకే కాకుండా, క్రిస్టియన్ల సంక్షేమానికి టీఆర్ఎస్ సర్కార్ పెద్దపీట వేస్తోంది. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా క్రిస్మస్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని పేద క్రిస్టియన్లకు కానుకలు, దుస్తుల పంపిణీకి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. అలాగే క్రిస్టియన్ భవన నిర్మాణానికి స్థలాన్ని, నిధులను కేటాయించారు.

ఉపరాష్ట్రపతి నివాసంలో సంక్రాంతి మిలాన్

హాజరైన ప్రధాని మోడి, రాజకీయ ప్రముఖులు



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: నూఢిల్లీలోని ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు నివాసంలో సంక్రాంతి సంబరం ఆదివారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి మిలాన్ పేరిట నిర్వహించిన ఈ కార్యమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ కురియన్, మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్రమంత్రులు అరుణ్‌జైట్లీ, నిర్మలా సీతారామన్, అశోక్‌గజపతి రాజు, సుష్మాస్వరాజ్, స్మృతి ఇరానీ, విజయ్ గోయెల్, జితేంద్ర సింగ్, జయంత్ సిన్హాతో పాటు ఎంపీలు కె.కేశవరావు, తోట నర్సింహం, ఏపీ మంత్రి కామినేని శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలుగుభాషా సంస్కృతి ఉట్టి పడేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రధానితో సహా ఆహుతులు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం కళాకారులను ప్రధానమంత్రి మోడీ అభినందించారు. అతిథులు సంక్రాంతి రుచులు చవిచూశారు.

విభజన హామీల కోసం కొణతాల రెండురోజుల దీక్ష



విశాఖపట్టణం, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ రెండు రోజుల పాటు దీక్ష నిర్వహించనున్నారు. విశాఖ రైల్వే జోన్ సాధన, విభజన హామీల అమలు కోసం ఆయన దీక్షను నిర్వహించనున్నారు. ఈనెల 27వతేదీన ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో రామకృష్ణ దీక్ష చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ సాధనకై అన్ని పార్టీలు కలిసి రావాలన్నారు. అంతేగాక విశాఖలో ఎయిమ్స్, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఢిల్లీలో కేంద్ర నేతలను కలుస్తామని కొణతాల తెలిపారు.

అగ్రస్థానంలో గన్నవరం విమానాశ్రయం

- దేశంలోని ఐదు అగ్ర నగరాలకు విమాన సర్వీసులు
- మార్చి 2 నుంచి మరో 12 కొత్తగా ప్రారంభం
- ఇండిగో, స్పైస్‌జెట్ సేవలు అందుబాటులోకి
- అంతర్జాతీయం కోసం జోరుగా ఇమ్మిగ్రేషన్ ఏర్పాట్లు



విజయవాడ, సూర్య బ్యూరో : గన్నవరం విమానాశ్రయం దినదినాభివృద్ధి చెందుతోంది. దేశంలోనే ఏడాదిలో రూ.160 కోట్లతో అత్యాధునిక టెర్మినల్‌ను నిర్మించిన ఘనత కేవలం విజయవాడలోనే సాధ్యమైంది. మరో రూ.750 కోట్లతో పూర్తిస్థాయి శాశ్వత టెర్మినల్ భవనం నిర్మాణం ప్రారంభం కానుంది. గత ఐదేళ్లుగా అత్యధిక ప్రయాణికుల వృద్ధిరేటు సాధించిన విమానాశ్రయంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. దేశంలోని ప్రముఖ నగరాలైన ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లతో అనుసంధానం ఏర్పడింది. రాష్ట్రంలోని విశాఖ, తిరుపతికి సైతం సర్వీసులు నడుస్తున్నాయి. ఇదంతా కేవలం గత రెండేళ్లలోనే సాధ్యమైంది. మరో మూడు నెలల్లో అంతర్జాతీయ సర్వీసులను సైతం ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి శుక్రవారం స్పష్టం చేయడంతో త్వరలోనే పూర్తిస్థాయి అంతర్జాతీయ విమానాశ్రయంగా మారబోతోంది. ప్రస్తుతం విమానాశ్రయం నుంచి నిత్యం 36 సర్వీసులు నడుస్తున్నాయి. తాజాగా ముంబయి సర్వీసుతో కలిపితే 38కు చేరింది. ఏటా 8 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. మార్చి రెండు నుంచి ఇండిగో సర్వీసులు ఇక్కడి నుంచి ప్రారంభమవుతాయి. రోజూ 12 సర్వీసులను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాలకు నడిపేందుకు ఇండిగో షెడ్యూల్‌ను ఖరారు చేసింది. వీటితో కలిపితే.. మార్చి నుంచి 50 సర్వీసులు అందుబాటులోనికి రానున్నాయి. సై ఎస్‌జెట్ సంస్థ కూడా విజయవాడ విమానాశ్రయం నుంచి భవిష్యత్తు ప్రణాళిక భారీగా సిద్ధం చేస్తోంది. వేసవి షెడ్యూల్‌లో ఏపీ 320 బోయింగ్‌ను తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. స్పైస్‌జెట్ సీఎండీ కూడా ఇప్పటికే విమానాశ్రయానికి వచ్చి వెళ్లారు. దేశంలోని అన్ని నగరాలకూ ఇక్కడి నుంచి సర్వీసులు నడపనున్నట్టు వెల్లడించారు. విజయవాడ విమానాశ్రయం నుంచి మూడు నెలల్లో దుబాయ్, సింగపూర్ దేశాలకు తొలుత విమాన సర్వీసులు ప్రారంభమవ్వనున్నాయి. ఈ రెండు దేశాలకు ఇక్కడి నుంచి సర్వీసులు అందుబాటులోకి వస్తే ప్రపంచం మొత్తానికి అత్యంత తేలికగా అనుసంధానం ఏర్పడుతుంది. అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు విమానాశ్రయంలోని పాత టెర్మినల్ భవనంలో సిద్ధమయ్యాయి. దీనిని రూ.2 కోట్లతో అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇవి పూర్తయితే అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఇమ్మిగ్రేషన్ కార్యకలాపాల కోసం యంత్ర పరికరాలు, కంప్యూటర్లు, సర్వర్ కనెక్టివిటీ ఏర్పాటు ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది. ఎన్ఐసీ కేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వెలగపూడి నుంచి బీఎస్ఎన్ఎల్ కేబుల్‌ను విమానాశ్రయానికి వేస్తున్నారు. అంతర్జాతీయ ప్రయాణికులకు సంబంధించి ఇమ్మిగ్రేషన్ తనిఖీలకు ఇదే కీలకమైన ప్రక్రియ. మార్చి 15లోగా పూర్తిగా ఈ సౌకర్యాలన్నీ విమానాశ్రయంలో ఏర్పాటు అవ్వనున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఆ తరువాతే అంతర్జాతీయ సర్వీసులు నడిచేందుకు వీలుకలుగుతుంది. ఇవన్నీ పూర్తయ్యేందుకే మరో మూడు నెలల సమయం పడుతుంది.

అనుసంధానం అభివృద్ధికి శుభశూచకం..

ముంబయిలో కొత్త సర్వీసులు దిగేందుకు స్లాట్ దొరకడం ప్రస్తుతం కష్టంగా మారుతోంది. గంటకు 52 మూమెంట్స్ ముంబయిలో ఉన్నాయి. ప్రపంచంలోనే ఇది అత్యుత్తమం. గంటకు మరో ఒకటి రెండు పెంచాలన్నా.. సాధ్యం కాని పరిస్థితి. అందుకే విజయవాడ నుంచి ముంబయికి సర్వీసు ఏర్పాటు చేయడానికి కొంత సమయం పట్టింది. ప్రస్తుతం ఆర్థిక రాజధానికి అమరావతిని అనుసంధానం చేయడం సాధ్యమైంది. ఇది ఎంతో ఆనందం కలిగించే అంశం. విజయవాడ విమానాశ్రయానికి 700 ఎకరాలకు పైగా రైతులు ఇవ్వడం వల్ల ఇంత త్వరగా అభివృద్ధి సాధ్యమవుతోంది. రన్‌వే విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టగలుగుతున్నాం. భవిష్యత్తులో విస్తృతంగా అభింబుద్ధి చెందే విమానాశ్రయాలలో విజయవాడ కూడా ఒకటి కానుంది. అతి తక్కువ సమయంలోనే విజయవాడ, ముంబయి సర్వీసు పూర్తిగా నిండిపోయి నడిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ వాణిజ్య విభాగం అధ్యయనంలో ఈ విషయం తేలింది. ప్రస్తుతానికి వారానికి మూడు రోజులు ముంబయి సర్వీసు నడుపుతుండగా త్వరలోనే నిత్యం నడపనున్నారు. ఇక్కడ ప్రయాణికుల డిమాండ్ బాగా ఉందని గుర్తించారు. విజయవాడ విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు అవసరమైన చర్యలు కూడా చేపడుతున్నారు. అంతర్జాతీయ సర్వీసులు నడిపేందుకు అనువైన అన్ని సౌకర్యాలు, అనుమతుల ప్రక్రియ పూర్తయితే విజయవాడ నుంచి ముంబయి మీదుగా గల్ఫ్ దేశాలకు నడపనున్నట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సీఈవో కె.శ్యాంసుందర్ వెల్లడించారు.

వై.ఎస్.జగన్ 67వ రోజు పాదయాత్ర



చిత్తూరు, మేజర్‌న్యూస్ : వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ చేపట్టిన యాత్రలో అడుగు వేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఆయన చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 67వ రోజు చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సాగుతున్న జననేత పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఆదివారం ఉదయం 8 గంటలకు చిందేపల్లి నుంచి ఆయన పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి రచ్చగున్నేరు, ఇసుక గుంట, కాపుగున్నేరు క్రాస్‌కు చేరుకుంటుంది. దారిపొడవునా ఆయన ప్రజలతో మమేకం కానున్నారు. అనంతరం తాండమాన్ పురం క్రాస్, చెర్లోపల్లి, మిట్ట కండ్రిగ, టీఎంవీ కండ్రిగ క్రాస్, పానగల్ వరకు పాదయాత్ర కొనసాగుతుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభలో వైఎస్ జగన్ పాల్గొంటారు. ఇప్పటి వరకు వైఎస్ జగన్ 896.4 కిలోమీటర్లు నడిచారు

వైఎస్ జగన్ పాదయాత్ర 900 కిమీ

ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని చెర్లోపల్లి వద్ద ప్రజాసంకల్పయాత్ర 900 కిలోమీటర్ల మైలు రాయిని దాటింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం చెర్లోపల్లి గ్రామంలో వైఎస్ జగన్ రావి మొక్కను నాటారు. వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన పాదయాత్ర కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వేల సంఖ్యలో యువకులు, మహిళలు జగన్‌కు మద్దతుగా ఆయనతో కలసి అడుగులో అడుగేస్తున్నారు. ఊరూరా సందడి వాతావరణం నెలకొంది. కొండలు, కోనలు, అడవులు, కరువు నేలల మీదుగా పాదయాత్ర సాగిస్తున్న జగన్‌కు అడుగడుగునా ప్రజలు తమ సమస్యలు ఏకరువు పెడుతున్నారు. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో ఎవరికీ న్యాయం జరగలేదని గోడు వెళ్లబోసుకుంటున్నారు. తమ కష్టాలు వినే నాయకుడొచ్చాడని ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలు వైఎస్ జగన్‌ను చూడాలని, ఆయనకు తమ సమస్యలు చెప్పుకోవాలని గంటల తరబడి వేచి చూస్తున్నారు. యువకుల కేరింతలు, అవ్వాతాతల ఆశీర్వచనాలు, అక్కాచెల్లెళ్ల ఆత్మీయత నడుమ జిల్లాలో ప్రజా సంకల్పయాత్ర దిగ్విజయంగా సాగుతోంది. దగా పడిన ప్రజలు, ఉపాధి లేక వీధిన పడ్డ యువకులు, పింఛను అందని దివ్యాంగులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందని విద్యార్థులు జననేతకు అర్జీలు సమర్పిస్తున్నారు.

పేదల వైద్యంపై చిన్నచూపేనా!

- ఆసుపత్రిపై కనిపించని కమిటీ ముద్ర
- జీజీహెచ్‌లో పనిచేసిన అనుభవం ఉన్నా ప్రయోజనమేదీ
- జీజీహెచ్ హెచ్‌డీసీ తీరుపై పెరుగుతున్న విమర్శలు

గుంటూరు, సూర్య బ్యూరో : రాష్ట్ర విభజన తర్వాత పేదోడి వైద్యసేవలకు కీలకంగా మారిన గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల(జీజీహెచ్)కు తొలి సారిగా ప్రభుత్వం ఆసుపత్రి అభివఎద్ధి కమిటీ(హెచ్‌డీసీ)ని నియమించింది. ఇంతకు ముందు ఈ కమిటీలో ఛైర్మన్లు మొదలుకుని సభ్యుల దాకా పరిశీలిస్తే మెజారిటీ రాజకీయ నేపథ్యం కలిగిన వారే ఉండేవారు. అంతేకాకుండా జిల్లాకు చెందిన ముగ్గురు ఎంపీలు, నగర పరిధిలోని ఎమ్మెల్యేలు, కలెక్టర్, జీజీహెచ్ పర్యవేక్షకుడు అదనంగా ఉండేవారు. ఎక్కువ మంది నేతలే కావటంతో ఆసుపత్రి అభివఎద్ధికి సంబంధించిన నిర్ణయాల్లో వారిదే పై చేయిగా ఉండేది. అయితే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, రోగుల ఇబ్బందులు వైద్య రంగంలో ఉన్న వారికే ఎక్కువ తెలుస్తాయని, ఏమైనా సేవల్లో లోపాలు ఉన్నా వీరైతే త్వరగా గుర్తిస్తారని భావించిన రాష్ట్ర ప్రభుత్వం గతేడాది వైద్య రంగం నేపథ్యం నుంచి వచ్చిన వారితో కమిటీని వేసింది. వీరు కూడా ఆసుపత్రి అభివృద్ధిపై చెప్పుకోదగ్గ ముద్ర వేయలేకపోయారు. 12మందిలో తొమ్మిది మంది వైద్య నేపథ్యం నుంచి వచ్చినవారే. ఇంత మంది అభివృద్ధి కమిటీలో సభ్యులుగా ఉన్నా అసలు ఆసుపత్రిలో ఏం జరుగుతోంది? అనేది పట్టించుకోవడం లేదు. కీలక శస్త్ర చికిత్సలు చేసి ఎంతో ఘనతను సొంతం చేసుకున్న ఆసుపత్రి పరువు, ప్రఖ్యాతలు దిగజారేలా వ్యవహారాలు ఉంటున్నా ఈ కమిటీ స్పందించకపోవటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ సభ్యుల్లో ఎక్కువమంది జీజీహెచ్‌లో పనిచేసిన వారే. మరికొందరు నగరంలో ప్రైవేటు వైద్యులుగా ప్రాక్టీస్ చేస్తూ జీజీహెచ్‌లో పనిచేసే వైద్యులు, సిబ్బందితో సంబంధ బాంధవ్యాలు కలిగి ఉన్నారు. ఈ సభ్యులు అందరికి ఆసుపత్రిలో సమస్యలు, చోటుచేసుకుంటున్న పరిణామాలపై పూర్తి అవగాహన ఉన్నా నోరు మెదపడం లేదు. కవలపిల్లలు వేరు చేయటం దగ్గరి నుంచి రోజుల వ్యవధి శిశువుల దాకా పరిశీలిస్తే అనేక క్లిష్టతరమైన శస్త్రచికిత్సలకు గుంటూరు జీజీహెచ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇలాంటి ఆసుపత్రి ప్రస్తుతం కొందరు సిబ్బంది, వైద్యుల తీరుతో తరచూ వివాదస్పదమవుతోంది. రోజుకు సగటున 2 వేలమంది ఇన్, అవుట్ పేషెంట్లకు వైద్యసేవలు అందుతాయి. సోమవారం ఈ సంఖ్య రెట్టింపుగా ఉంటుంది. నెలకు వెయ్యి దాకా కాన్పులు జరుగుతాయి. ఇక్కడ కొందరి తీరువల్ల తమ సేవలకు గుర్తింపు లేకుండా పోతోందని ఆసుపత్రిలోని కొందరు సీనియర్ వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి కమిటీ సభ్యులు కొందరు తొలినాళ్లలో కాళ్లకు బలపం కట్టుకుని తిరిగినట్లు అన్ని వార్డులను కలియతిరిగారు. అనంతరం కొందరు సభ్యులు ప్రసూతి, చిన్న పిల్లల వార్డులను కూడా రాత్రవేళలో తనిఖీ చేసి లోపాలను గమనించారు. ఇది అభినందనీయమే. ఆతర్వాత మళ్లీ పట్టించుకోలేదు. ఇటీవల ఓ మహిళకు శస్త్రచికిత్స చేయటానికి నిరాకరించినట్లు ఆసుపత్రి వైద్యులపై ఆరోపణలు వచ్చాయి. మూడేళ్ల కిందటే ఆసుపత్రికి మాతా-శిశు సంరక్షణ కేంద్రం మంజూరైంది. అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

ప్రజలపై పెట్రో మంట

- తరచూ పెట్రోల్, డీజెల్ ధరల పెంపు
- వినియోగ దారులకు తప్పని ఇబ్బందులు
- పెనుభారంగా మారుతున్న ధరలు
- వాహనదారుల జేబులకు చిల్లు
- జీఎస్టీ పరిధిలోకి తేవాలని పెరుగుతున్న విజ్ఞప్తులు



వెలగపూడి, సూర్య బ్యూరో : ఇంట్లో నుంచి వాహనం బయటకు తీయాలంటే భయపడే కాలం వచ్చింది. రోజుకో ధరతో పెట్రోల్ మంట పుట్టిస్తుంటే డీజిల్ ధరలు కూడా రెక్కలు కట్టుకొని ఎగిరిపోతున్నాయి. పెరుగుతున్న పెట్రో ధరలతో వాహనదారుల నడ్డి విరుస్తుంటే ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు పండగ చేసుకుంటున్నాయి. పెరుగుతోంది పైసల్లో అయినా పెనుభారం తప్పడం లేదు. డాలర్‌తో సంబంధం లేకుండా కరెన్సీ విలువను పట్టించుకోకుండా పెట్రోల్ ధరలను నిర్ణయించుకునే అధికారం ఆయిల్ కంపెనీలకు కట్టబెట్టడమే తప్పిదమని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వినియోగదారుడికి తెలియకుండానే వాత పెడుతోంది. కేంద్ర ప్రభుత్వం కొన్ని నెలల కిందట ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. అంతర్జాతీయంగా ముడిచమురు బ్యారల్ ధరలు తగ్గుముఖం పడుతున్నా ఇక్కడి ఇంధన ధరల్లో మార్పునకు అలాంటి వాటిని పరిగణలోకి తీసుకోవడం లేదు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మాత్రం ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉంటున్నాయి. తొలుత పక్షం రోజులకోసారి, తర్వాత రోజువారీగా ఇంధన ధరలను నిర్ణయించడం ప్రారంభించారు. ఏరోజుకారోజు మారుతున్న ఇంధన ధరలను వినియోగదారులపై పెద్దగా పట్టకపోయినా నిశితంగా పరిశీలిస్తే పెంపు భారీగానే కనిపిస్తోంది. అంతర్జాతీయంగా ముడిచమురు బ్యారల్ ధర ఆధారంగా గతంలో మనదేశంలో ఇంధన ధరలను ప్రభుత్వం సమీక్షించేది. అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు పెరిగితే ఇక్కడా పెరగడం, అక్కడ తగ్గితే ఇక్కడా తగ్గించడం ఆనవాయితీగా ఉండేది. గతేడాది పెద్దనోట్లను రద్దు చేసిన తర్వాత దేశీయంగా ఇంధన అమ్మకాలపై కాస్త ప్రభావం పడింది. క్రమేపీ నగదు చలామని గాడిన పడ్డాక ఇంధన క్రయవిక్రయాలు సజావుగానే సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం గతంలో ప్రతి 15 రోజులకోసారి ముడిచమురు బ్యారల్ ధరలను సమీక్షించి ఇంధన ధరలను నిర్ణయించేంది. ఆ తర్వాత రోజువారీ ధరలను అమలు చేయాలనే కీలక నిర్ణయం తీసుకుంది. ఇది విధాన పరమైన నిర్ణయమైనప్పటికీ బడుగు జీవుల జేబులకు చిల్లులు పెడుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం ఇంధన ధరల విధానం ఇదీ : కేంద్రం అమలు చేస్తున్న ఇంధన ధరలకు అధనంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.4 పన్నుల రూపంలో అదనంగా వడ్డిస్తోంది. దీంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలోనూ అందులో విజయవాడలోనూ ఇంధన ధరలు అధికంగా ఉంటున్నాయి. గతంలో అర్ధరాత్రి నుంచి ఇంధన ధరలు అమల్లోకి వచ్చేవి. కొత్తగా రోజువారీ పద్ధతిలో డిజిటలైజేషన్ చేసిన బంకుల్లో అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత పంపులు ఆన్ అవ్వవు. తిరిగి ఉదయం 6.01 నిముషం దాటిన తర్వాతే పంపులు ఆన్ అవుతాయి. ముందు రాత్రి 8.15 గంటలకే కొత్త ధర నిర్ణయం జరుగుతుంది.

ఒక్కోచోట ఒక్కోలా ధరలు : గతంలో రెండు వారాలోకాసారి చేసే సమీక్ష పేరుతో పెట్రో ధరలను పెంచిన ప్రతిసారి ప్రజల నుంచి నిరసన వ్యక్తమయ్యేది. ఇప్పుడు ఏ రోజుకారోజు పెరిగే రేట్ల వల్ల ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తే అవకాశం లేకపోయింది. గతంలో ఇప్పటి పరిస్థితులను బేరీజు వేసుకుంటే మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తుంది. 2012లో దిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.70 ఉండేది. అప్పట్లో అంతర్జాతీయ మార్కెట్టులో బ్యారల్ (3,789 లీటర్లు) ధర 120 డాలర్లు ఉండేది. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారల్ ధర గణనీయంగా తగ్గినా దిల్లీలో రూ.71.89 అమ్ముతున్నారు. అలాగే పొరుగు రాష్ట్రాల్లో చెన్నై రూ.74.55, హైదరాబాద్‌లో రూ.76.13, భువనేశ్వర్‌లో రూ.70.75, కేరళలో రూ.75.76 ఇలా ఒక్కో చోట ఒక్కో ధర ఉంది. దీనికి రవాణా ఛార్జీల పేరుతో అడ్డంగా దోచేయడమూ ఒక కారణమే. విదేశాలతో పోలిస్తే పెట్రో ఉత్పత్తుల ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. దీనికి కారణం వీటిపై 45-52 శాతం పన్నులు విధించడమే. పెట్రో ఉత్పత్తులను జీఎస్టీలో కలిపి 28 శాతం శ్లాబ్ విధించినా ఇంతకంటే తక్కువ ధరే ఉంటుంది.

నిల్వల సమాచారం చేరుతోందిలా : రాష్ట్రంలోని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వల వివరాలు ఆయా కంపెనీల సెంట్రలైజేషన్‌కు సమాచారం అందుతోంది. దీని కోసం ఫ్యూయల్ మేనేజ్‌మెంట్(ఎఫ్.ఎం.ఎస్) పరికరాన్ని ప్రతి బకులో అమర్చారు. ధరల్లో హెచ్చు-తగ్గులు, ఎంత మేర నిల్వల విక్రయించారనే వివరాలు ఈ పరికరం ద్వారా సులువుగా తెలిసిపోతుంది. ఈ విధానంలో ఇంధన నాణ్యత, కొలతల్లో పారదర్శకత ఉంటుంది. నగరంలోని కొన్ని బంకుల్లో మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయింది.

హైకోర్టు రాయల సీమలో ఏర్పాటు చేయాలి

న్యాయవాదుల దీక్షకు మద్దతు : ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



ఆదోని ,సూర్యబ్యూరో: పట్టణంలోని కోట్ల కూడలిలో రాయలసీమ ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేపట్టిన రిలే దీక్షలకు ఆదివారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మద్దతు తెలిపారు. దీక్షల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టారని, దీంతో మనకు రావాల్సిన హక్కులను సైతం కాలరాస్తున్నారని అన్నారు. ఏపీ ప్రాంత ప్రజలు ఎంతో సహనంతో ఉంటారని, అంతే కష్టపడి పనిచేస్తారన్నారు. ఇప్పటికైనా అధికార కేంద్రీకరణ ఒకే చోట కాకుండా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. సీమ ప్రాంతానికి హైకోర్టు ఇవ్వాలని డిమాండు చేశారు.

సీఎం వ్యాఖ్యలు దారుణం : సామాజిక వేత పెంటపాటి

ఏలూరు, మేజర్‌న్యూస్ : పోలవరం ప్రాజెక్టును ఆపడానికి తాను ప్రధానమంత్రిని కలిశానని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించడం దారుణమని సామాజికవేత్త డాక్టర్ పెంటపాటి పుల్లారావు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో ఐదు లక్షల మంది నిర్వాసితుల సమస్య ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ప్రధానిని కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరానని తెలిపారు. నిర్వాసితులకు అందాల్సిన సొమ్ము కేంద్ర చట్టాల ప్రకారం రావాల్సిందేనని స్పష్టం చేశారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 22 జనవరి 2018

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

సీతాదేవితో కటువుగా మాట్లాడిన రాక్షస స్త్రీలు

– వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్



సీతాదేవి మాటలకు మిక్కిలి కోపంతో, రాక్షస స్త్రీలందరూ, భయంతో వణకుతూ, ఆమె చుట్టూ చేరి,-గొడ్డళ్లు తిప్పుతూ, తొ(క్రికూతలు కూస్తూ, మీద, మీద పడ్తూ: నువ్వెవతివే? మమ్మల్నీ, రావణుడునీ ఎదిరించి మాట్లాడటానికి? నీకు రావణుడెందుకు పనికిరాడే? వాడుమగవాడు కాదానే? అని బెదిరిస్తారు. ఆమాటలకు, శోకంతో కన్నీళ్లు కారుతుంటే, భయంతో లేచి శింశుపావృాఎక్షం చాటుకు పోతుంది సీతాదేవి.

ఆమె వెంటనే వచ్చిన వినత అనే వికటరాక్షసి చి(రు, బు(రులాడుతూ:నీమగడిపై (ప్రేమచూపిస్తున్నావు, మంచిదే. మెచ్చుకుంటున్నాను. ఏదైనా మితిమీరకూడదు. మగడిపైకూడా ఎంతవరకు (ప్రేముండాలో అంతే వుండాలికాని అతిగా వుండకూడదు. మితిమీరిందేదైనా కీడుచేస్తుంది. మనుష్యస్త్రీల పాతి(వ్రత్యం గురించి చెప్పావు. బాగుంది. అంతకంటే మేలైంది ఇంకోటివుంది. ఇం(ద్రుడితో సమానమైన పరా(క్రమవంతుడు, సుందరుడు, రావణుడిని నీవు భర్తగా స్వీకరించు. కనీసం ఒక్కపూటైనా అలాచేసిచూడు. ఇష్టంలేకపోతే వదిలెయ్యి. రావణుడు మహాదాత, భోగమందు ఆసక్తి వున్నవాడు, నేర్పరి. ఎంతమంది భార్యలనైనా సంతోషపెట్టగల (ప్రియమైన ఆకారమున్నవాడు. దరి(ద్ర రాముడిని కట్టుకుని ఏడ్చే దానికంటే రావణుడుని చేసుకో అంటుంది.

తన (ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, బుజ్జగిస్తూ అంటుంది సీతతో: సువాసనగల గంధాన్ని వులుముకొని, బంగారు రత్నాలతో (ప్రకాశిస్తున్న సొమ్ములు ధరించి, ఈక్షణం నుండే లోకాలను ఏలు. శచీదేవి ఇం(ద్రుడికెట్లానో, స్వాహాదేవి అగ్నికెలానో, నువ్వు రావణాసురుడికి అలానే (ప్రియురాలివికా. ఎందుకు రాముడనే లోభిని, అల్పాయుష్కుడిని, తింటానికి తిండి, కట్టుకోవడానికి బట్టలేనివాడిని, పట్టుకొని ఏడుస్తావు? నామాట వినకుండా ధిక్కరిస్తే, నిన్ను ముక్కలు-ముక్కలుగా నరికి ఫలహారంగా తింటాం.

వినత మాటలు లక్ష్యపెట్టని సీతతో అసుర అనే మరో రాక్షసస్త్రీ వికటంగా నవ్వుతూ, గుద్దుతానని బెదిరిస్తూ, పరుషవాక్యాలతో అంటుంది: ఓసీ దుర్బుద్ధీ!



మా రాక్షస రాజును నువ్వెన్నో మాటలన్నావు. అయినా, నీపై దయతో, సుకుమారివైన నీపై కోప్పడక నిన్ను చంపలేదు. రాముడొస్తాడు, నిన్ను తీసుకోపోతాడంటున్నావే? అదెలా సాధ్యం? ఆ ఒడ్డున వున్నవారికి సముద్ర తీరంలో వున్న ఈ లంక కనపడనేకనపడదు. ఒకవేళ సముద్రాన్ని దాటివచ్చినా, రావణుడి అంతఃపురంలో వున్న నిన్ను కల్సుకోలేడు. కల్సుకొనే (ప్రయత్నం చేస్తే, ఇంతమంది కాపలా కాస్తున్న వారిని కాదని నిన్నెట్లు తీసుకోపోగలడు? పంజరంలో చిలకలా మాకు చిక్కావు. ఆ ఇం(ద్రుడుకూడా నిన్ను కాపాడేందుకు ఇక్కడకు రాలేడు. నేను వ్యర్థంగా మాట్లాడను. నీకు హితమేకాని, అహితం చెప్పను. నామాటలు చెవికెక్కించుకో. కన్నీళ్లు కార్చవద్దు. శోకం కీడుచేస్తుంది. నీకీ యవ్వనం శాశ్వతంకాదు. అదిపోకముందే విస్తార సౌఖ్యాలను అనుభవించు. అమరారినేతతో (క్రీడించడం నీకేమైనా చేదా? రావణుడిని భర్తగా స్వీకరిస్తానని ఒక్క మాటను....ఏడువేల స్త్రీలొచ్చి నీ భజన చేస్తారు. మా మాటలు వినకపోతే, నీ రొమ్ములు చీల్చి, రుచిగల నీ రక్తాన్ని తాగుతా.

ఆ తర్వాత చండోదరి అనే మరో రాక్షసి భయంకరంగా (త్రిశూలం తిప్పుతూ,జింక కన్నుల లాంటి కళ్లున్న నిన్ను చూస్తుంటే ఎప్పుడు కొరుక్కుని తనివితీరా తిందామా అనిపిస్తున్నది అంటుంది సీతతో.

(ప్రఘస అనే ఇంకొకతి:ఈచర్చ ఎందుకు? సీత గొంతు నులిపేద్దాంచస్తుంది. అదే చచ్చిందని రావణుడితో చెప్పుదాం. తినండిపోయి అంటాడాయన. దీనికెందుకింత ఉపేక్ష? అంటుంది. అంతా మాటలు చెప్పేవారే కాని చేసేవారెవరూ లేరని సాధిస్తూ అజాముఖి అనే రాక్షసి,సారాయిలో వేసుకుని సీత మాంసం తిందాం. తొందరగా వెళ్లి ఊరగాయలు తెండి అని ఇతరులను పురమాయిస్తుంది. అజాముఖి సత్యం చెప్పిందనీ, కల్లు తెచ్చుకుని, మాంసం కల్లులో నంజుకుంటూ నికుంబిల దేవాలయంలో గంతులు పెడ్తూ తిందామని శూర్పణక అనే రాక్షసి అంటుంది.

ఈ విధంగా రాక్షస స్త్రీలు బెదిరిస్తూ మాట్లాడుతుంటే, సీతాదేవి రామా అంటూ గొంతెండగా ఏడ్చింది. (లంకలో వున్న సీతాదేవి రాక్షస స్త్రీలతో పడ్డ బాధల్లాంటివే, దేహంలోని బద్ధజీవుడు సంసారమనే ఇం(ద్రియాలతో పడే బాధలు. రావణుడు కానీ, రాక్షస స్త్రీలు కానీ, సీతను బెదిరించారే కాని, చంపలేక పోయారు. అదే విధంగా, జీవాత్మ ను ఏవీ చంపలేవు. బాధించ గలుగుతాయి. సీతాదేవి లాగా బద్ధ జీవులు (ప్రారబ్ధ మని, దృాఎఢ చిత్తంతో, భగవంతుడే రక్షిస్తాడని అమిత విశ్వాసంతో వుండాలి. సీతాదేవి ఇన్ద్రియాలకు లోబడలేదని, భ్గగవన్తుడి మీదే విశ్వాసమ్ వున్చిన్దని దృాఎఢ పడ్తున్నది. తర్వాత జీవుడు చేయాల్సిన భగవధ్యానమ్, సీతా విలాప రూపంలో మున్ముందు విశదమౌతుంది).

నీచ రాక్షసులకు, మనుష్యస్త్రీలకు పొత్తంటే, అది భూలోకంలోనే విపరీతంగా భావించాలనీ, ఆలోచనలేక రాక్షసస్త్రీలు చెప్తున్న మాటలను తాను వినే (ప్రసక్తే లేదనివాళ్ళేం చేయదల్చుకుంటే అదే చేయొచ్చుననీ, వాళ్లిష్టమొచ్చినట్లు తినదల్చుకుంటే తినవచ్చునీ, ఎక్కెక్కి ఏడుస్తూ జవాబిస్తుంది సీత రాక్షసమూకకు. (రాక్షస స్థానంలో (ప్రకృాఎతి, మనుష్య స్థానమ్లో జీవాత్మ వుందని (గ్రహించడమే! మనుష్యులకు, రాక్షసులకు విజాతీయ భేదమున్నట్లే, అచేతనమైన దేహాని కీ, చేతనమైన ఆత్మ కు తారతమ్యం వుంటుంది).

రిక్టర్ స్కేల్



చీకటి గట్టున
గాలి కునుకు తీస్తోంది
ఏటిలోని చం(ద్రుడు
ఊగి ఊగి అలసిపోయాడు
ఒదిగిన గడ్డిపూలు
ఒత్తిగిల్లాయి
అలజడిచేయని ఆకులు
శీర్షాసనమేసాయి
లోయల పొత్తిళ్ళల్లో రాత్రి లోతుల్ని
భుజాలపైమోస్తున్న
గుండెలవేగానికి
రిక్టర్ స్కేలు వణికింది.

కళ్యాణదుర్గం స్వర్ణలత
9848626114

అక్షర సేనాని



నాటి సామాజిక కట్టుబాట్ల
సంక్షోభాన్నెదిరించి
జ్ఞాన జ్యోతిని వెలిగించిన
సాక్షాత్తు చదువులతల్లే
సావిత్రి బాయి పూలే ...

సం(ప్రదాయ దం(ష్ట్రికలను
ధ్వంసరచన గావించి
అక్షరకవాతును ఆరంభించిన
భారతీయ (ప్రథమ మహిళామణి ..

అబలలని అణచివేస్తూ
వంటింటికే పరిమితం చేస్తూ
అక్షరాన్ని అంటరానిదానిగా చేసిన
కుహన వ్యక్తుల కుత్తుకలపై
అక్షరాయుధంతో తిరగబడ్డ
వీర నారీమణి ...

కుటిలపరుల
కు(ట్రలకు తిలోదకాలిస్తూ
చదువుతో సంస్కరిస్తూ
సమాజానికి శస్త్రచికిత్స చేస్తూ
అతివలకు అక్షరాభిషేకమొనరించి
ఇంతుల మెడలో
అక్షరపూబంతులనేసిన
మహిళాహితకారిణి ..

గుండియలో బడబాగ్నులు చెలరేగినా
అననుకూల పరిస్థితులు
అతలాకుతలం చేస్తున్నా
మాటల ఈటెలేకాదు
రాళ్లతో కవ్విస్తున్నా
అణుమా(త్రం
చలించక ఆత్మవిశ్వాసంతో
అక్షరాల అడుగుల్లో పయనించిన
అక్షరసేనాని ...

జాతిని జాగృత పరిచిన
జ్యోతిరావు పూలే సహధర్మచారిణిగా
ఆయన ఆశయసాధనలో సైతం
అర్ధాంగిగా. సత్యశోధనలో (ప్రధాన
భూమికగా. తొలి బహుజన
పాఠశాల స్థాపకురాలిగా
విద్యావిప్లవాన్ని కలిగించిన
మొదటి మహిళా ఉపాధ్యాయిని .

మహిళాభ్యుదయానికి
ఆమె కృషిఅనన్యం ...
మహి ఉన్నంతవరకు మహిళలకు
నిత్య స్ఫూర్తి దాయకం

–బాదేపల్లి వెంకటయ్యగౌడ్
9948508939

ప్రేమగుర్తులు



నీ కళ్లలోకి చూస్తూ గడిపిన గంటలు
నీ మాటలు వింటూ
కరిగించిన కాలం
నీ అడుగులు అనుసరిస్తూ నే నడిచిన
దూరం
ఎన్నని లెక్కబెట్టను...
ఎంతని ఆరా తీయను
కళ్ళు మాట్లాడుకుంటూ ఉంటాయనీ
మాటలమధ్య మౌనంగా,
మనసులు
ముచ్చటించు కుంటుంటాయనీ
అనుసరించి వస్తోన్న అడుగును,
ముందడుగుఅర్థంచేసుకుంటుందనీ
అనుకున్నాను
ఎన్నో అడుగులు నడచిన నడకకు
ఏడడుగుల సార్థకత
ఇద్దామని నేనంటే
ఏమీ ఎరుగనిదానిలా ముందుకు
సాగిపోయావు,
నేనలా అనుకోలేదంటూ...
(ప్రేమిస్తున్నానని,
నువ్వెప్పుడూ చెప్పలేదంటూ...
నన్నొదిలేసి
నీ దారిన నువ్వెళ్ళిపోయావు
నిశ్చేష్టలైన నా కాళ్ళు
ని(ట్రాటలే అయ్యాయి
కన్నీటిగుంటలో
కళ్ళు గాజుగోళీలయ్యాయి
బావురుమన్న తచీదయం బాధతో
బద్దలయ్యింది
వేదన నిండిన నా జీవనంలో
నీ ని(ష్క్రమణం శూన్యాన్నే
మిగిల్చింది అంతే....
అన్ని (ప్రేమకథల్లా
ఈ కథా, కంచికెళ్ళింది...

శ్రీధర్ చౌడారపు
9440032211

బొగ్గులు నా అస్త్రాలు



బూడిదయ్యేలోపు
ఓ అవసరం కొరకంచుల్ని బొగ్గులుగ ఆర్పుతుంది
నల్లని బొగ్గులు ఎ(ర్రగ మండితే మళ్లీ
ఓ ఇంటిలోన పొయ్యిపై ఐదువేళ్లూ మొలిచేదీ!

ఔను... బొగ్గులేం చేస్తాయనకు
మక్కజొన్నపొత్తుల్ని కాల్చే మనిషిని బతికిస్తాయి
బొగ్గులు నా నాస్టాల్జియా
బాల్యంలోని కుంపటిని కళ్లముందుకు తెస్తాయి
దానిపై వండిన వంటరుచి ఇప్పటికీ మర్చిపోలేను
నల్లని బొగ్గులే లేకుంటే మరి
ఆ రోజుల్లో కమ్మరికి కమ్మనిబువ్వే దొరికేదా!?

కుండలమ్ముడుబోనప్పుడల్లా
బట్టీబోనసుబొగ్గులే కుటుంబాల్ని నెట్టేవి ముందుకు!
బంగారవుపనోళ్లకి సైతం
నల్లబంగారముంటేనే జీవితవుపట్టెడ మోగేది!
ఇస్త్రీవాడికి బొగ్గులు దొరక్కుంటే
ముడతలవదనంతో కిమ్మనక కూర్చోవాల్సిందే!

నల్లనివన్నీ తిరస్కరించే సౌందర్యపిపాసులారా!
బొగ్గుల్లోనూ అందముంది
వాటిని రాజేసి చూడండి
నిప్పుపూలుగ మారి గొప్పగా కనిపిస్తాయి
వాటి కాకను చవిచూడండి
చప్పగున్న మనసు వేడెక్కకుంటే అడగండి!

కాలం ఎంత ఆధునికమైనా సరే
బొగ్గులతో పూపిరిని వెలిగించుకునే బత్కులున్నాయి
అదిగో బొగ్గులమ్మబడును బోర్డు
బస్తాబొగ్గులమ్ముకుంటేనే దినం దర్జాగ సాగేదక్కడ!

నాకు బొగ్గులతోనే రాయాలనుంది
నల్లనిమనసుల్ని మల్లెగమార్చే పరిమళగీతాన్ని!
బొగ్గులతోనే తగలేయాలనుంది
హామీలిచ్చి తప్పే నిస్సిగ్గుపాలకతనాలన్నింటినీ!
బొగ్గులతోనే బూడిద చేయాలనుంది
నేటి మనిషిలో పే(ట్రేగిపోతున్న వెధవాయత్వాలనన్నీ!!

ఇప్పుడు నాచేతుల్లో బొగ్గులున్నాయి
సమాజం తలరాతను మార్చాలనే అస్త్రాలుగా!
నమ్మకం కుదరడం లేదా!?
దోసెడుబొగ్గుల్ని అగ్గిజేసి పట్టుకో అదే దోసిలితో!!

మెట్టానాగేశ్వరరావు

వసంత సందడి



స్వార్థపు సీసాన్ని చెవుల్లో ఒంపుకుని
మదిలో మాత్సర్యాల బిరడాలను
బిగించుకుని విర్రవీగే మానవుడా ?

చెట్లు చిగిర్చి; ఫలాలనిచ్చి పక్షిజాతులకు
గూడు నిచ్చి మరెందరికో నీడనిచ్చిన
(ప్రకృాఎతి తన కర్తవ్యాన్ని పాటిస్తోంది
విచక్షణా జ్ఞానాన్ని స్వంతం చేసుకున్న
ఓ.....మేధావీ.....!

ఇకనైనా నీ పంథా మార్చుకో....
సమ్మిళిత జీవన సమ్మేళనంలో
భాగమేగా నీవు ?
చెట్లూ;చేమలూ ఇంకిపోయిన నాడు కూడా
నువ్వు తినాల్సింది అన్నం మెతుకులే గానీ
నోట్లకట్టలు కాదుగా

పచ్చని వనాలపై నీ ఇనుప పాదాల
ము(ద్రలనద్దకు.
ఇసుమంతైనా ఇంగితంతో మెలగు
ఇంపైన హరిత వర్ణపు కొమ్మగా మిగులు
చిరు రెమ్మగా వెలుగు
మానవాళికి ఛ(త్రం పట్టే (ప్టజీఎతిని
ఏమార్చకు...!!

వసంతుడు పంపే సందడిని
తన కుహూ....రాగాలతో
ఎలుగెత్తి చాటాలని ఎదురుచూసే
కోయిలమ్మకు గుబుర్లు లేని
గుబులు కొమ్మలు దిగులుగా
పలకరించాయి.....

ఆకులు లేని తరువులను
చివురులు చేయని రెమ్మలను
చూచి వేదనా రాగాన్ని ఆర్తిగా
ఆలపిస్తోంది...

ఆవేదనతో (ప్రశ్నిస్తోంది.....!
వివేకపు రంగు వులుముకున్న
మానవాళిని ?

సోంపాక సీత
7702436964

ఆకాశంపై అక్షర సంతకం


సగం తెగిన చంద్రుడు

జీవితమైనా..కవిత్వమైనా..కవిత్వ జీవితమైనా జీవిత కవిత్వమైనా.. దురదృష్ట వశాత్తు కొందరి ముగింపు గొప్పగా ఉండకపోవచ్చు కానీ.. (ప్రతి ఒక్కరి బతుకూ అమ్మ పొత్తిళ్ళలో గొప్పగా మొదలవుతుంది...ఎలా అంటే ఇదిగో ఈ కవిత్వ సంపుటిలా...నేను చదివిన చాలా కవిత్వ సంపుటాల్లో (ప్రారంభం అంతగా ఆకట్టుకోలేదు.. కానీ ఆ వెలితి ఇప్పటికి తీరింది ఈ పుస్తక మొదటి కవిత తో .డాక్టర్ యశోద పెనుబాల రచించిన సగం తెగిన చం(ద్రుడు కవిత్వ సంకలనం చదివాక నాలో కలిగిన సహజ స్పందన ఇది..కవిత్వాన్ని ఒక్క వాక్యంలో నిర్వచిం చమని ఎవరన్నా ఆజ్ఞాపిస్తే మనం భయపడి పోతాం.. సము(ద్రాన్ని దోసిలి నింపే యత్నం చేస్తాం... కానీ ఈ కవ యి(త్రి మా(త్రం ఏ మా(త్రం తొ(ట్రు పడకుండా తన పరిణితి మేధస్సుతో ***//కవిత్వం ఒక దోసిలి... జీవితాకాశాన వెలిగే జాబిలి //*** అంటూ ఆ సము(ద్రాన్ని తన కళ్లలో నిలిపిన తీరు మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది..కవిత్వం ఎందుకు అనే (ప్రశ్నకు ఇప్పటివరకూ చాలా మంది కవులు ఏవేవో సమా ధానాలు చెప్పి ఉండొచ్చు కానీ.. ఈమె చెప్పిన జవాబు మనం ఎక్కడా చదివి ఉండం.....ఆ తెలివైన జవాబు మీరూ చదవండి..

// నా కంటి చెమరింతకు నాలోని పుల కింతకు.. ఏకాంతంలో చెలరేగే నిశాంత నిశ్శబ్దాలకు..// అంటూ అం దంగా నిర్వచిస్తారు. .భావాల గాలిపటాలకు అక్షర దారా లను ముడి వేసి (ప్రేమతో ఆకాశాన ఆటలా డించే ఈ పసి మనసు కవయి(త్రి (ప్రాణ దీపాలు వెలిగించే వైద్యురాలంటే నమ్మశక్యం కాదు....బహుశా ఆ మనస్తత్వమే ఆమెను ఇలా (ప్రత్యేకంగా నిలిపిందేమో..

తన చిన్న నాటి నేస్తమైన అక్షరాలను భావాలతో స్నేహం కుదిర్చి కవిత్వం అనే బంధం నిలిపిన తీరు ఆమె శైలికి దర్ప ణం..ఈమె కవిత్వ శైలి ఒక రిథమిక్ గా నాకు అనిపించింది.. గాలి వెదురులో దూరి మురళి పాట పాడుకున్న తీరున నేను ఎన్ని సార్లు ఈ కవితల్లోని వాక్యాలను వల్లె వేశానో...

// నువ్వు ఎదురుగా ఉంటే.. వణికే పెద వుల సాక్షిగా నీ చేతికి కొన్ని నవ్వులు పూసిన మధువులు అద్దే దాన్ని// అన్న ప్పుడు.. ఆ చేయి నాదైతే ఎంత బావుం



డా. యశోద పెనుబాల గారి కవితా పుస్తక సమీక్ష

డు అని ఆశపడని కవిత్వ హృదయం ఉంటుందా...ఈమె కవిత్వమంతా (ప్రేమ (ప్రవాహంలా కని పించినా.. లోతుగా పరిశీలిస్తే విప్లవ సునామీలు ఆత్మీయా నుబంధాల ఆటుపోట్లూ కనిపిస్తాయి.. ఇదిగో ఈ వాక్యం చూడండి ఇవి ఏ విప్లవ కవిత్వానికి తక్కువ.. ***// విశ్వ విప ణి అంతా విప్లవాలు పుట్టినా నేను నా మనో విహంగంతో సయోధ్యకు వీలు కాని యుద్ధమేదో చేస్తుంటాను..ఎన్ని వేల సంవత్సరాలు పయనించాలో ఒక గమ్యం చేరటానికి ఎన్ని కాంతి సంవత్సరాలు కావాలో ఒక అద్భుతం జరగటా నికి // ...// ఊపిరవుతావా నా గుండెకు నీలో ఏకమైపోవ డానికి కాదు.. అణగారిన బతుకులకు ఆయువవ్వడా నికి// /బతుకు విలువను బోధిస్తూ.*** ఇలా అంటారు కొత్తగా నేర్చు కు నేదేముంది అనే కవితలో.... నిజంగా ఈ కవితా గీతా సారాంశాన్ని సంక్షిప్త పరిచినట్టు అనిపించింది..

హఠాత్తుగా ఆమె లేలేత (ప్రేమలను కళ్ళలో నింపుకొని ఇలా.. అంటా రు..పూల ఊయల అనే కవితలో..***// నీఊహ మదిలో మెది లినప్పుడల్లా గొంతులో కొన్ని తేనె చుక్కలు రాలినట్టు//***ఎంత మార్దవం గా ఉంది కదా ఈ అభివ్యక్తి.. తీయని ఆర్తి..అర్హత లేని వాళ్ళు అందలం ఎక్కితే.. నిర్మొహమాటం గా తన అభి(ప్రాయాన్ని ఎలా కుండబద్దలు కొట్టిందో చూడండి..

// అర్హత లేని వాళ్ళు అందలం ఎక్కి విజ్ఞత లేని వాళ్ళు ఆకాశానికి నిచ్చె నలు వేసి వి(ర వీగుతుంటే.. విజ య దశమి కూడా విస్తుపో తుంది .ఎంత ధైర్యం కావాలి ఈ (ప్రకటన కు (ప్రేమజంట విడిపోవటం అంటే సము(ద్రం రెండుగా చీలి పోవట మే.. ఇదిగో మౌన రాగాలు అనే కవితలో ఆ సందర్భాన్ని ఎలా వ్యక్తీ కరించారో చూడండి..***// ఎలా ఉన్నా వో అడగలేనంత మౌనాన్ని మనమధ్య పోగేశావు..ఎలా ఉన్నావో చూడలేనంత దూరాన్ని సృష్టించావు...*** ఈ వాక్యం చదివాక ఎవరికైనా (ప్రేమ జ్ఞాపకం రాక తప్పదు..***ఎక్కడో ఉన్న తన (ప్రియ తముని తలచి అ హృదయం ఎలా ఎగసి పడుతుం దో చూడండి.. నీకెందుకని అనే ఈ కవితలో..// నిమిషమైనా ఆగదు నిను ధ్యానింపక హృదయం//***టైటిల్ కవితలో అతన్ని ఎలా అభివర్ణించారో చూడండి..// అరమోడ్పు మౌనాలే మది నిండుగా..విడివడని తపనలే కన్నులు నిండగా..నువ్వో సగం తెగిన చం(ద్రుడివి కాగా...//

ఐ మిస్ యూ నాన్నా అంటూ ఆమె రాసిన ఆర్తి గీతం నాన్నలందరికీ నిజమైన నివాళిగా నిలిచిపోతుంది.

ఈమె కవిత్వం మొత్తంగా పరిశీలిస్తే..అలంకారాలు లేని స్వచ్ఛమైన భావన బలంగా కనిపిస్తుంది..అమ్మ (ప్రేమలా.. (ప్రియురాలి మొదటి ముద్దులా..నాన్న చేతి వేలులా..సోదరి రాఖీలా..స్వామి నిజరూప దర్శనంలా నిష్కల్మషంగా కనిపిస్తాయి. ..మెటఫర్ లు సిమిలీలు తదితర కంగాళీ ఏదీ లేకుండా సూటిగా గుండెకు చేరువయ్యింది ఈ కవితా సంపుటి...కవిత్వానికి కావలసిన కొలతలు తదితర (ప్రామాణికాలు కొంత నిగూఢత..అధివాస్తవికతా కలగలసి....పేరుకు సగం చం(ద్రుడే కాని కవితా వెన్నెలలను (ప్రసరించడంలో పున్నమి రోజు మధిరిమలా, కొబ్బరిచెట్టు నీడలో ఆరుబయట మంచం మీద పవళిస్తూ పొందేలా స్వీయానుభవాలకి లోనవుతాము

ఆసాంతం మనోహరంగా, హృద్యంగమంగా ఎక్కడికో పూర్వపు అనుభూతులలోకి మనలోలోకి చొరబడతాయి ఆ కిరణాలు. అనుభవాలతో మనమే కలువలమై వికసించాలనుకుంటామనటంలో నాకైతే సందేహం లేదు. మెలోడీ పాట విన్నంత ఆనందం, సౌఖ్యం కలుగుతుంది. మరో సంకలనానికి పూనుకుంటే భవిష్యత్తులో ఒక గొప్ప కవయి(త్రిగా నిలిచి పోతారు అనటంలో సందేహం లేదు...మరో కొత్త అవగాహనతో, ఆలోచనలతో మధుర కావ్యమందిచాలని, త్వరలోనే ఆ లోటు తీరుస్తారని ఆశిస్తూ...



–కపిల రాం కుమార్
(ప్రముఖ కవి, సాహితీ విశ్లేషకులు

పల్లెటూరు

పచ్చటి చేల మధ్య మా ఊరు...
గలగల పారే పంట కాల్వలు...
రైతన్నల నాగలి పట్టి దున్నే చేలు...
వరి పైర్ల అందాలు...
పొలం గట్లపై కొబ్బరి చెట్ల సోయగాలు...
(ప్ర తిని (ప్రేమించే పల్లెటూరి మనుషులు
అమ్మ వెన్నల వెండిగిన్నెల (ప్రేమ ముద్దలు
పొద్దున్నే కళ్ళాపి జల్లి ముగ్గులేసి...
అమ్మలక్కల మమతానురాగల ఊరు...
వేప చెట్టు కింద అయ్యల ముచ్చట్లు...
ఇండ్లల్లో కోడి పెట్టేల కూతలు...
డొంకల్లో పక్షుల అరువులు...
లేగ దూడల కుప్పి గంతులు...
కావడి కుండల్లో నీళ్లు...
పొలాలకు బయలు దేరే పల్లె జనాలు...
ఊరు మధ్యలో పిల్లల బడి...
కిలకిల నవ్వుల కోయిల గీతాలు...
మూల మలువులో గుడి భక్తుల పూజలు
తుమ్మ చెట్లపై తెల్లటి కొంగలు...
మ(రి చెట్టు కింద పెద్దల రచ్చబండ
తీర్పులు...
ఊరిలో అందరం ఒకటే...
అదే మా ఊరు...

సౌమ్య వీరబత్తిని



మొగ్గలు

పరులకు సేవ చేసినపుడే కదా
నలుగురిలో నానుతాడు
మానవసేవయే మాధవసేవ

పరిమళించే పూబాలలే కదా
రేపటి ఉషోదయ కిరణాలు
బాల్యం అందమైన ఉదయం

అక్షరాలను రాపిడి పడితేనే కానీ
కవిత్వం వ(జ్రంలా మెరవదు
కవిత్వం వెలిగే వెన్నెల

సాగరమెంతా
పొంగిపొరలినా
దాని గమ్యం తీరం వరకే
మనసు అదుపుకో సంకేతం

దురాలోచనలు వీడితేనే కదా
మనసు (ప్రశాంతంగా
ఉండేది
సదాలోచనే మనిషికి
ఆభరణం

– డాక్టర్ భీంపల్లి (శ్రీకాంత్
9032844017





మాజీ కాగ్‌పై రాజా సంచలన ఆరోపణలు

సూర్య
హైదరాబాద్
సోమవారం
22 జనవరి 2018

న్యూఢిల్లీ: డీఎంకే నేత, కేంద్ర మాజీ మంత్రి ఏ రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ కాగ్ వినోద్ రాయ్ యూపీఏ ప్రభుత్వాన్ని నాశనం చేసేందుకు యత్నించాడంటూ రాజా ఆరోపించారు. శనివారం 2జీ సెగ అన్‌ఫోల్ట్స్ అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాజా ఈ విమర్శలు చేశారు. కొన్ని దుష్టశక్తులు యూపీఏ(2) ప్రభుత్వాన్ని నాశనం చేసేందుకు యత్నించాయి. అందుకోసం వినోద్ రాయ్‌ను కాంట్రాక్ట్ కిల్లర్‌లా నియమించుకున్నాయి. ఆయనను ఓ ఆయుధంగా వాడుకుని కక్ష్య సాధింపు చర్యలకు దిగాయి. ఉన్నత పదవిని అడ్డుపెట్టుకుని వినోద్ రాయ్ కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. దేశాన్ని, ప్రజలను దారుణంగా మోసం చేశాడు అంటూ రాజా వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో కొన్ని మీడియా సంస్థలపై రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ఛానెళ్లు అదే పనిగా తనపై అసత్య ప్రచారాలను చేశాయని.. కానీ, సీబీఐ ముందు తానిచ్చిన వాంగ్మూలం గురించి మాత్రం అవి మాట వరుసకు కథనాలు ప్రసారాలు చెయ్యలేదని రాజా ఆక్షేపించారు. 2010లో వినోద్ రాయ్ కాగ్‌గా ఉన్న సమయంలోనే లక్షా 76వేల కోట్ల రూపాయల 2జీ స్కామ్‌ను వెలుగులోకి వచ్చింది. రాజా టెలికామ్ మంత్రిగా(2008) ఉన్న సమయంలో ఈ అవినీతి చోటు చేసుకుందని కాగ్ నివేదిక వెలువరించగా.. కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో చీటింగ్, ఫోర్జరీ, కుట్ర తదిర అభియోగాల కింద రాజాను 2011లో అరెస్టు చేశారు. ఏడాది జైలు తర్వాత బెయిలుపై ఆయన విడుదలయ్యారు.

చైనాను దాటేసి ముున్ముందుకు భారత్

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరణ

- సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ తాజా నివేదిక
- ప్రపంచమంతా తక్కువ వృద్ధి రేటు
- దూసుకుపోతున్న ఇండియా
- ఆర్థిక సంస్కరణలతో దీర్ఘకాలిక వృద్ధి
- ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ ఇండియాదే
- అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే 8 శాతం వరకూ అధిక రాబడులను అందిస్తున్న బీఎస్ఈ, ఎన్ఎస్ఈ



న్యూఢిల్లీ: చైనాను దాటేసి 2018లో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద మార్కెట్లుగా రూపాంతరం చెందుతాయని సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ పేర్కొంది. వ్యవస్థీకృత మార్పులు లేకుండా మిగతా ప్రపంచమంతా తక్కువ వృద్ధిని నమోదు చేస్తుంటే అందుకు భిన్నంగా భారత్ మాత్రం ఆర్థిక సంస్కరణలతో దీర్ఘకాలిక వృద్ధిలో ముందుకు దూసుకుపోతోందని తెలిపింది.


చైనాను దాటేసి భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు ప్రపంచంలోనే ఐదో అతిపెద్దదివిగా మారుతాయి అని నివేదిక వెల్లడించింది. చైనాలో వృాఎద్ధిరేటు మందగిస్తోందని తెలిపింది. భారత ఈక్విటీ మార్కెట్లు 6-8 శాతం కన్నా అధికంగా రాబడులు అందిస్తున్నాయని వెల్లడించింది. ఐతే పెరుగుతున్న ధరలు, ద్రవ్యోల్బణం ప్రభావం మార్కెట్ ఎదుగుదలపై తప్పకుండా ఉంటుందని పేర్కొంది. నిఫ్టీ 50 ఇప్పుడు జీవితకాల గరిష్ఠాల్లో ఉంది. 10,490-10,580 స్థాయుల వద్ద నిలదొక్కుకుంటే కొన్నాళ్లకే 11,200-11,500 స్థాయులకు ర్యాలీ కొనసాగుతుంది. దేశీయ మదుపర్లు ఈక్విటీ కొనుగోళ్లు అధికంగా చేపడుతున్నారు. 2017లో విదేశీ పెట్టుబడిదారులు 800 కోట్ల డాలర్లను మ్యూచువల్ ఫండ్లలో పెట్టగా దేశీయ పెట్టుబడిదారులు 1500 కోట్ల డాలర్లు పెట్టారు అని నివేదిక వెల్లడించింది.

ఆధార్, జన్‌ధన్, నోట్ల రద్దు, వస్తు సేవల పన్ను, ఇంకా మరెన్నో ఆర్థిక సంస్కరణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేస్తాయని తెలిపింది. ఇది సరికొత్త సమ్మిళిత మౌలిక సదుపాయాలను సృష్టిస్తాయని సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ సీఈవో శివగుప్త తెలిపారు.

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు 2-3 శాతం వృద్ధి సాధించడానికి ఇబ్బందులు పడుతుంటే భారత్ 7.5 శాతం వృద్ధి రేటుపై దృష్టిసారించిందని నివేదిక స్పష్టం చేసింది. వృద్ధిరేటులో చైనాను అధిగమిస్తుందని అంచనా వేసింది. ఇక భారత్ స్టాక్ మార్కెట్ నుంచి 6-8 శాతం కన్నా అధిక వృద్ధిని మదువుదారులు ఆశించవచ్చని పేర్కొంది. భారత్‌లో ఆధార్, జన్‌ధన్, నోట్ల రద్దు, జీఎస్‌టీ వంటి సంస్కరణలతో నూతన సమ్మిళిత మౌలిక వసతులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది.

వాహనాలకు ఇస్రో బ్యాటరీ టెక్నాలజీ

- లిథియం అయాన్ ఆధారిత బ్యాటరీలు
- వ్యాపార అవసరాలకు అనుగుణంగా తయారు చేయిస్తాం
- వెల్లడించిన కేబినెట్ కార్యదర్శి పీకే సిన్హా
- ఇస్రోకు సూచన



న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వినియోగించే లిథియం అయాన్ బ్యాటరీ టెక్నాలజీతో నడిచే వాహనాలను వ్యాపార అవసరాలకు అనుగుణంగా తీసుకురావాలని కేబినెట్ కార్యదర్శి పీకే సిన్హా నేతృత్వంలోని ప్యానల్ సిఫారసు చేసింది. భారత్‌లో తయారీ నినాదంలో భాగంగా వీటిని వినియోగంలోకి తేవాలని సూచించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కార్యదర్శుల కమిటీ కూడా విద్యుత్ మంత్రిత్వశాఖకు ఈ ప్రతిపాదనలను పంపింది. ఇందుకు కావాల్సిన విద్యుత్ టారిఫ్‌లను ఖరారు చేయడంతో పాటు, విధి విధానాలను నిర్ణయించాలని తెలిపింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ తదితరులతో చర్చించి, వాహనాలను ఛార్జింగ్ చేసుకునేందుకు అవసరమైన అవస్థాపన సౌకర్యాలను కూడా అభివృద్ధి చేయాలని పేర్కొంది.

కాలుష్య ఉద్గారాలను, ముడి చమురు దిగుమతులను తగ్గించడం ద్వారా గాలిలో నాణ్యతను పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్యానెల్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో లిథియం అయాన్ బ్యాటరీ టెక్నాలజీ కమర్షియల్ వాహనాలకు ఇస్రో అందించాలని కోరింది. ఈ విషయంలో పక్షపాత ధోరణితో వ్యవహరించకుండా అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. గతేడాది అక్టోబరులో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ మాట్లాడుతూ.. భారతదేశంలో లిథియం అయాన్ బ్యాటరీ తయారీ భారీగా చేపట్టడం ద్వారా కీలక శక్తిగా ఎదగాలని అన్నారు. ప్రస్తుతం ఈ టెక్నాలజీని చైనా, జపాన్‌ల నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. బ్యాటరీ ఆధారంగా నడిచే వాహనాలను తీసుకురావడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులకు అయ్యే సుమారు రూ. 7లక్షల కోట్ల వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు, కాలుష్య ఉద్గారాలను కూడా తగ్గించుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

మారుతి నుంచి నాలుగు కొత్త కార్లు



పూణే: ఏడాదిన్నర వ్యవధిలో మారుతి సుజుకి నుంచి నాలుగు కొత్త ప్రొడక్టులు మార్కెట్‌లోకి రానున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరాన్ని రెండంకెల విక్రయ వృద్ధితో ముగించాలని భావిస్తున్న కంపెనీ కొత్త ప్రొడక్టులతో మరింతగా సేల్స్ పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 9-14 తేదీల్లో జరిగే ఆటో ఎక్స్‌పోలో మారుతి తన స్విఫ్ట్ ఆల్ న్యూ వెర్షన్‌ను లాంచ్ చేయనుంది. న్యూ స్విఫ్ట్‌తో పాటు సెడాన్, సియాజ్, ఎర్టిగాల న్యూ రిఫ్రెష్డ్ వెర్షన్స్‌ను రానున్న కొద్ది మాసాల్లో మార్కెట్‌లో ప్రవేశపెట్టాలని మారుతి సన్నాహాలు చేస్తోంది. ఇక వాగన్‌ఆర్ ఆల్ న్యూ వెర్షన్‌ను కూడా లాంఛ్ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అయితే దీనికి మరికొంత సమయం పడుతుందని మారుతి వర్గాలు తెలిపాయి.

న్యూ ఏజ్ నేషనల్ బ్యాంకుగా ఆర్‌బీఎల్



హైదరాబాద్: ప్రముఖ ఆర్‌బీఎల్ బ్యాంకు ఇప్పటివరకూ ఉన్న సాంప్రదాయక వ్యవస్థ నుంచి న్యూ ఏజే నేషనల్ బ్యాంకుగా పరిణమిస్తున్నదని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ విశ్వవీర్ అహూజా పేర్కొన్నారు. నగరంలోని సైబర్ కన్వెన్షన్‌లో జరిగిన ఆరవ రవి మట్టయ్య స్మారక ప్రసంగం సందర్భంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎట్ అనే అంశంపై ఆయన మాట్లాడారు. అహూజా అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ పూర్వ విద్యార్థి. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు సిబ్బంది మూల స్థంభాలలాటింటివారన్నారు. ఐఐఎంఎ మాజీ డీన్ ప్రొఫెసర్ రాకేష్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఆదివారం ఉచిత కాల్స్ చేసుకునే సదుపాయాన్ని నిలిపివేయనున్న బీఎస్ఎన్ఎల్

న్యూఢిల్లీ: ఇప్పటివరకు ప్రతి ఆదివారం తమ ల్యాండ్లైన్ వినియోగదారులకు కల్పిస్తున్న ఉచిత కాల్స్ చేసుకునే సదుపాయాన్ని త్వరలో నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ ప్రకటించింది. ఫిబ్రవరి 1, 2018 నుంచి ఈ సదుపాయాన్ని బీఎస్ఎన్ఎల్ నిలిపివేయనుంది. 2016 ఆగస్టులో ఫ్రీడం ఆఫర్ పేరుతో ఈ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. ఈ సదుపాయంతో ప్రతి ఆదివారం నాడు ఏ నెట్‌వర్కయినా ఉచితంగా కాల్స్ చేసుకోవచ్చు. అంతేకాకుండా సాధారణ రోజుల్లో రాత్రిపూట ఉచిత కాల్స్ సమయాన్ని కూడా బీఎస్ఎన్ఎల్ తగ్గించింది. ఇప్పటివరకు రాత్రి 9 గం.ల నుంచి ఉదయం 7 గం.ల వరకు ఉచిత కాల్స్ చేసుకునే అవకాశం ఉంది. ఈ సమయాన్ని రాత్రి 10.30.గం.ల నుంచి ఉదయం 6 గం.లకు తగ్గించింది.

జియో కోసం 31 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: భారత సమాచార, సాంకేతిక రంగంలో విప్లవం తీసుకువచ్చిన జియో అభివృాఎద్ధి కోసం ముకేశ్ అంబానీ పెద్ద మొత్తంలోనే ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జియో అభివృద్ధి కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 31 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు పెట్టిందని మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ వెల్లడించింది. 2016లో జియో వచ్చిన నాటి నుంచి, ఇవాళ నాలుగో పెద్ద టెలికాం కంపెనీగా ఎదగడానికి మధ్య అమలు చేసిన విధానాలను అధ్యయనం చేసిన మూడీస్ ఓ నివేదికను రూపొందించింది. అంతేకాకుండా భవిష్యత్తులో జియో పేరుతో రిలయన్స్ సంస్థ పెట్టనున్న పెట్టుబడుల గురించి కూడా మూడీస్ అంచనా వేసింది. ఫైబర్ టు హోమ్, డిజిటల్ టీవీలతో పాటు జియో సర్వీసులను కూడా రిలయన్స్ సంస్థ భవిష్యత్తులో అభివృద్ధి చేయబోతోందని మూడీస్ పేర్కొంది. 4జీ ఫోన్ల తయారీ, నెట్‌వర్క్‌లో నాణ్యతలను కూడా జియో అందించనుంది.



ది అట్లాంటా ఫౌండేషన్ నిర్వహించిన 2018 రిపబ్లిక్ రైడ్‌లో పాల్గొన్న 100 మంది పెగా సిస్టమ్స్ ఉద్యోగులు

ఈ ఏడాదిలో ఫేస్‌బుక్ అతిపెద్ద అప్‌డేట్


- తప్పుదోవ పట్టిస్తున్న వార్తలు
- సెన్సేషలిజం కోసం వార్తల సృష్టి
- ఈ తరహా న్యూస్‌పై ప్రత్యేక దృష్టి
- ఈ సంవత్సరం వాటికి అడ్డుకట్ట
- వెల్లడించిన మార్క్ జుకర్‌బర్గ్



న్యూఢిల్లీ: సెన్సేషనలిజం, తప్పుదోవ పట్టించడం, ప్రచారార్భాటం.. ఇవాల్టి వార్తలలో ఎక్కువగా ఇవే కనపడుతున్నాయి. అంతేకాని ప్రజల అవసరాలు, ఉపయోగాలు పట్టడంలేదనే విమర్శ ఎప్పటినుంచో వినపడుతోంది. సోషల్ మీడియాలో ఫేస్‌బుక్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటి వార్తలకు కొదవే లేకుండా పోయింది. దీనిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిన ఫేస్‌బుక్ సీఈవో జుకర్‌బర్గ్.. దీనిలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఈ ఏడాది తొలిరోజే చెప్పారు. 2018లో తాము చేస్తున్న రెండో అతిపెద్ద అప్‌డేట్ ఇదేనంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు జుకర్‌బర్గ్. విశ్వసనీయ వార్తలను అందించడానికి తాము చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతున్నాయన్నారు ఆయన. ఫేస్‌బుక్ యూజర్ల ద్వారానే ఏది విశ్వసనీయమో.. ఏది కాదో తేల్చనున్నట్టు చెప్పారు. తొలుత ఈపని బయటి సంస్థలకు అప్పగిద్దామనుకున్నామని.. అయితే అది కూడా సరైన ఫలితాలు ఇవ్వదనుకుని.. ఈ నిర్ణయానికి వచ్చామన్నారు. చాలా వార్తా సంస్థలు.. తమ ప్రేక్షకుల అభిప్రాయాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటున్నాయని.. అదే బాటలో తాముకూడా నడవాలనుకుంటున్నామని తెలిపారు.

తాము తీసుకొస్తున్న కొత్త అప్‌డేట్ వార్తల సంఖ్యను తగ్గించదని.. కానీ ఏది నాణ్యమైన వార్తో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. దీనివల్ల అత్యున్నతమైన వార్తలను అందించడానికి వీలవుతుందన్న నమ్మకం తనలో కలుగుతోందని జుకర్‌బర్గ్ చెప్పారు.

కేంద్ర ఆర్థికమంత్రికి బడ్జెట్‌పై పలు సూచనలు



న్యూఢిల్లీ: త్వరలో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థకమంత్రి అరుణ్‌జైట్లీకి పలు సలహాలు, సూచనలు అందుతున్నాయి. జీవిత బీమాపథకానికి సంబంధించి ప్రత్యేక పన్ను మినహాయింపును అమలు చేయాలని పలువురు కోరుతున్నారు. దీనివలన చాలామందికి సామాజిక భద్రత దక్కుతుందని పేర్కొన్నారు. దీనిని అమలు చేయడం ద్వారా అనుకోని సంఘటనలు ఎదురైనపుడు వారిపై ఆధారపడినవారికి లబ్ధి చేకూరుతుందన్నారు. దేశంలోని మొత్తం జీవిత బీమా కవరేజీ జీడీపీలో 44శాతం ఉంది. సుమారుగా రూ. 9 వేలు ప్రీమియంగా చెల్లించేవారు రూ. ఒక కోటి వరకూ అందుకునే అవకాశం ఉంది. ఇటువంటి వారికి ప్రత్యేక పన్ను మినహాయింపును ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే బీమా పెన్షన్ ప్లాన్ల విషయంలోనూ పన్ను లాభాలు అందుకునేలా చూడాలని కోరారు.

ద్రవ్యలోటు లక్ష్యాన్ని చేరుకోవాల్సిందే

న్యూఢిల్లీ: రానున్న బడ్జెట్‌లో ద్రవ్యలోటు లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ కృషి చేయాలని, కేంద్ర పథకాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని అమెరికాకు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త టి.ఎన్.శ్రీనివాసన్ సూచించారు. పెద్ద నోట్ల రద్దుకు, ఉద్యోగాలు కోల్పోవడానికీ, వస్తు -సేవల పన్ను (జీఎస్‌టీ) అమలుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. నిర్దేశించుకున్న ద్రవ్యలోటు లక్ష్యానికి జైట్లీ వీలైనంత దగ్గరగా చేరతారని భావిస్తున్నా. అంతేకాకుండా మరిన్ని పథకాలను సరైన సమయంలో అమలు చేస్తారని అనుకుంటున్నా అని ఆయన అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో ద్రవ్యలోటు 3.2శాతం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వీలైనంత వరకు ద్రవ్యలోటును పూడ్చేందుకు యత్నించాలని కోరారు. 2018-19 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

ఇండియాలోనే ఎఫ్-16ల తయారీ

ప్లాంటును నెలకొల్పుతున్నామన్న లాక్‌హీడ్ మార్టిన్



న్యూఢిల్లీ: అమెరికన్ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ అత్యంత అరుదైన నిర్ణయం తీసుకుంది. ఎఫ్ -16 యుద్ధ విమానాలను భారతదేశంలో తయారు చేయాలని నిర్ణయించింది. లాక్‌హీడ్ మార్టిన్ ఏరోనాటిక్స్ స్ట్రాటజీ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ వివేక్ లాల్ ఈ వివరాలను ఓ మీడియా సంస్థకు తెలిపారు. అంతర్జాతీయ యుద్ధ విమానాల తయారీ రంగానికి రెండు పదాలను పరిచయం చేయబోతున్నామని వివేక్ చెప్పారు. భారతదేశం, కేవలం అనేవి ఆ రెండు పదాలు అని తెలిపారు. భారతదేశం కోసం ప్రత్యేకంగా అత్యాధునిక యుద్ధ విమానాలను భారతదేశంలోనే తయారు చేయబోతున్నట్లు తెలిపారు. గతంలో కానీ, వర్తమానంలో కానీ ఇతర విమానాల తయారీ సంస్థలేవీ ఇటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. ఇండియన్ మేడ్ యుద్ధ విమానాలకు ఎగుమతి అవకాశాలు కూడా ఉంటాయన్నారు. దీనివల్ల భారతదేశ పారిశ్రామిక రంగానికి కూడా మేలు జరుగుతుందని చెప్పారు. భారతదేశానికి ఇవ్వబోతున్న యుద్ధ విమానం అత్యంత ఆధునికమైనదని వివేక్ తెలిపారు. ఎఫ్ -16లో మూడు వేరియెంట్లను అందిస్తున్నట్లు చెప్పారు. ఇవన్నీ సింగిల్ ఇంజిన్ విమానాలని తెలిపారు.

హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ ర్యాలీ



న్యూఢిల్లీ: డాకర్ ర్యాలీ 2018 పేరిట సాగిన హీరో మోటో స్పోర్ట్స్ ర్యాలీ 14 రోజుల పాటు కొనసాగి విజయవంతంగా ముగిసిందని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా హీరో మోటో స్పోర్ట్స్ టీమ్ ర్యాలీ టీమ్ మేనేజర్ వోల్ఫ్‌గ్యాంగ్ ఫిశ్చర్ మాట్లాడుతూ ఈసారి డాకర్ ర్యాలీలు అద్భుతమైన అనుభూతికి లోనయ్యాం. ఈ ర్యాలీలో పాల్గొన్న టీం సభ్యులు పలు ఇక్కట్లను కూడా ఎదుర్కొన్నారు. అయితే చివరిగా ఈ ర్యాలీ ఎంతో ఆనందంగా ముగిసింది. దీంతో భవిష్యత్‌లో టీం మరింత చక్కగా రాణిస్తుందని అనిపిస్తోంది. టీం అంతటికీ నా అభినందనలు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఓరియల్ మెనా మాట్లాడుతూ ఈ ర్యాలీలో ఫినిష్ లైన్ కు చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

న్యూమోనియాతో పెరుగుతున్న శిశు మరణాలు

- గణాంకాలు వెల్లడించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- 2015లో 1.78 లక్షల మంది చిన్నారుల మృతి
- ఐదేళ్లలోపు వయసు పిల్లలకు ప్రాణాంతకం
- విస్తరిస్తున్న బ్యాక్టీరియా, వైరస్
- ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తున్న అంటువ్యాధి



హైదరాబాద్: ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం భారత్‌లో శిశు మరణాలకు న్యూమోనియానే ప్రధాన కారణమని వెల్లడైంది. 2015లో మొత్తం 1,78,000 మంది చిన్నారులు న్యూమోనియా బారినపడి మరణించారు. శైశవ దశలో న్యూమోనియా అనేది సర్వసాధారణమే కానీ 5 సంవత్సరాల వయసులోపు ఉన్న చిన్నారులకు ఇది ప్రమాదకరంగా మారుతుంటుంది. అలాగే 65 సంవత్సరాలు పైబడినవారిలో మధుమేహం, కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఇబ్బంది పెడుతుంటాయి. తక్కువ బరువుతో జన్మించిన శిశువులు, తల్లిపాలు సరిగా అందనివారు, టీకాలు వేయించుకోని చిన్నారులు మృత్యువాత పడుతున్నవారిలో అధికంగా ఉంటున్నారు. న్యూమోనియాకు ప్రధాన బాక్టీరియా, వైరస్‌లే ప్రధాన కారణం. ముఖ్యంగా చలికాలం, వానాకాలంలో న్యూమోనియా అధికంగా వ్యాప్తిచెందుతుంటుంది. న్యూమోనియా ఒక అంటువ్యాధి. ఇది ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది. న్యూమోకోకస్, హెచ్ ఇన్‌ఫ్లూయెంజా అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం ద్వారా ఎక్కువగా ఇది ఎదుటవారి నుంచి పిల్లలకు సోకుతుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరు లేక కళ్లె చేరడంతోపాటు శ్వాసగ్రంథులు మూసుకుపోతాయి. ఫలితంగా వారు ఊపిరి తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. దీని వల్ల శ్వాస కండరాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి. ఎటైపికల్ ఆర్గానిజమ్స్ వల్లా ఇది రావొచ్చు. సరైన పోషకాహారం అందకపోవడం వల్ల పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి అంతగా ఉండదు. దీంతో న్యూమోనియా వైరస్ వారిలోకి వేగంగా ప్రవేశిస్తుంది. పుట్టుకతో మధుమేహ లక్షణాలు ఉన్న వారికి ఈ వ్యాధి సోకవచ్చు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి రక్త పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అలాగే ఎక్స్‌రే ద్వారా గుర్తించవచ్చు. దీనివల్ల ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేసినా, కళ్లె పట్టినా తెలుస్తుంది. కళ్లె పరీక్షల చేయడం ద్వారా న్యూమోనియా గురించి తెలుసుకోవచ్చు. ఐదేళ్లు పైబడిన చిన్నారుల్లో ఈ వ్యాధి లక్షణాలను గుర్తించడం సులభం. ఆ లోవు చిన్నారుల్లో వీటిని గుర్తించడం కొంత కష్టంగా ఉంటుంది. అందుకే పిల్లలకు జ్వరం గానీ, విపరీతమైన దగ్గుగానీ వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. యాంటీబయాటిక్స్ ఇవ్వడం ద్వారా ఏడు నుంచి పది రోజుల్లో న్యూమోనియా వ్యాధిని తగ్గించవచ్చు. అలాగే దీనికి అనేక వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. వ్యాధి ఉన్న స్థాయిలను బట్టి యాంటీబయాటిక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ వ్యాధి ఉన్న పిల్లలకు ఆక్సిజన్ థెరపి ఇవ్వాలి. పది రోజుల తర్వాత మళ్లీ పరీక్షలు నిర్వహించి, ఇంకా వ్యాధి లక్షణాలు ఉంటే మరో రెండు రోజులపాటు ఆస్పత్రిలోనే ఉంచి, చికిత్స అందజేయాలి. కొంతమందిని ఐ.సి.యు (ఇంటెన్సివ్ కేర్ యూనిట్)లలో ఉంచి చికిత్స అందజేయాల్సి ఉంటుంది. న్యూమోకోకస్ కంజ్యుగేట్ (పీసీవీ), హిమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా వంటి వ్యాక్సిన్లు ఇవ్వడం ద్వారా దీన్ని నివారించవచ్చని హైదరాబాద్‌లోని అపోలో ఆసుప్రతి వైద్యులు మనోహర్ ఎం రెడ్డి తెలిపారు.

జీ తెలుగులో కామెడీ నైట్స్



హైదరాబాద్: లీడింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్‌గా పేరొందిన జీ తెలుగు అందిస్తున్న కామెడీ నైట్స్ ఎంతగానో అలరిస్తున్నదని జీ తెలుగు తెలిపింది. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ సెలబ్రిటీస్ పాల్గొన్ని తమ అనుభవాలను వివరించనున్నారు. ఈ కార్యక్రమం ప్రముఖ యాంకర్లు శ్రీముఖి, రవిల ఆధ్వర్యంలో కొనసాగుతోంది. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దుతున్నట్లు సంస్థ తెలిపింది. ఇప్పటికే ప్రముఖ నటులు నమిత, వీరేంద్రలతో రూపొందించిన తొలి ఎపిసోడ్ ప్రోమోఎంతో ఆదరణ పొందింది. ఈ కార్యక్రమంలో నమిత తన కుకుంగ్ టాలెంట్ ప్రదర్శించారు.

హిట్లర్ నా గాడ్ ఫాదర్!

రొమేనియా వృద్ధుడి సంచలన ప్రకటన

బెర్లిన్ : రొమేనియా పెన్షనర్ సంచలన ప్రకటన చేశారు. ప్రపంచాన్ని గడగడలాడించిన అడాల్ఫ్ హిట్లర్ తన గాడ్ ఫాదర్ అని పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఓ క్యాంపులో జన్మించిన తనకు హిట్లరే బాప్టిజం చేశారని నార్తరన్ రొమేనియాలోని సుసీవా కౌంటీకి చెందిన అడాల్ఫ్ ఎర్నెస్ట్ స్టాడ్లెర్ (77) పేర్కొన్నారు. అయితే తనకు ఇప్పటి వరకు జర్మన్ పౌరసత్వం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్– ఆస్ట్రియా సరిహద్దు సమీపంలోని హోహెనషావంగ్వాలో జర్మన్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో పుట్టిన తొలి బిడ్డను తానేనని పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జర్మన్లు అని వివరించారు. క్యాంపులో జన్మించిన మొదటి బేబీకి తాను గాడ్‌ఫాదర్‌గా ఉంటానని హిట్లర్ ప్రామిస్ చేశారని, ఆ విషయాన్ని తల్లి తనతో చెప్పిందని పేర్కొన్నారు. తన బర్త్ సర్టిఫికెట్‌పై స్వయంగా హిట్లర్ సంతకం చేసినట్టు చెప్పుకొచ్చారు. హిట్లర్ తనకు గాడ్ ఫాదర్ కాబట్టే తన పేరులో అడాల్ఫ్ వచ్చినట్టు వివరించారు. హిట్లర్ తనను ఎత్తుకుని ముద్దాడినట్టు కూడా తల్లి చెప్పిందని తెలిపారు. ఆ సందర్భంగా హిట్లర్ తన తల్లికి కొంత మొత్తం ఇచ్చి, పిల్లాడి బాధ్యతను తాను చూసుకుంటానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రకటన : ఉత్తమ నటిగా విద్యా బాలన్

వ్యాఖ్యాతగా వ్యవహరించిన షారూఖ్ ఖాన్

ముంబయి : 63వ జియో ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో ఉత్తమ నటిగా ప్రముఖ నటి విద్యా బాలన్ ఎంపికైంది. ముంబయిలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి బాలీవుడ్ ప్రముఖులందరూ హాజరయ్యారు. బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ వ్యాఖ్యాతగా వ్యవహరించాడు. బెస్ట్ లీడింగ్ రోల్ (ఫిమేల్) కేటగరీలో 'బద్రీనాథ్ కి దుల్హానియా'లో పాత్రకు గాను అలియా భట్, భూమి పెడ్నేకర్ (శుభ్ మంగళ్ సావ్‌ధాన్), సబా ఖమర్ (హిందీ మీడియం), శ్రీదేవి (మామ్), విద్యా బాలన్ (తుమ్హారీ సులు), జైరా వాసిమ్ (సీక్రెట్ సూపర్ స్టార్) నామినేట్ అయ్యారు. 'తుమ్హారీ సులు'లో నటనకు గాను విద్యా బాలన్‌కు ఈ అవార్డు దక్కింది. రేఖ అవార్డును బహూకరించారు.

భూముల రిజిస్ట్రేషన్ ఇక సులువే

- రిజిస్ట్రేషన్ల శాఖలో భారీ సంస్కరణలు
- ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఈసీలు
- దస్తావేజు రాత, చలానా ఆన్‌లైన్‌లోనే
- దస్తావేజు తయారీ కూడా సులభం



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ల కోసం ఇక గంటలకొద్దీ వేచిచూడాల్సిన అవసరం ఉండదు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో, డాక్యుమెంట్ రైటర్ల వద్ద పడిగాపులు పడాల్సిన పని లేదు. ఇంటర్నెట్ ఉంటే చాలు మీ ఇంటి నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించుకోవచ్చు. 80శాతం ప్రక్రియను పూర్తిచేసుకోవచ్చు. అదే సమయంలో మీకు అవసరమైన ఈసీలు, సీసీలు ఆన్‌లైన్‌లోనే పొందవచ్చు. అదీ ఉచితంగా. దశాబ్దాలనుంచి వీటికి వసూలు చేస్తున్న చార్జీలను ప్రభుత్వం రద్దుచేసింది. ఫలితంగా ప్రజలకు ఏటా రూ.40 కోట్ల నుంచి రూ.60 కోట్లు ఆదా కానుంది. అంతేకాకుండా వీటికోసం దరఖాస్తు చేసేందుకు ఒకసారి, వాటిని తీసుకోవడానికి మరోసారి తిరిగే అవసరం ఉండదు. ప్రజల విలువైన సమయం ఆదా కానుంది. మొత్తంగా రిజిస్ట్రేషన్ల శాఖలో భారీ సంస్కరణలకు ప్రభుత్వం తెరతీసింది. మొత్తంగా నాలుగు రకాల సంస్కరణలను తీసుకువస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో ఏటా కొన్ని కోట్లమంది ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్(ఈసీ), సర్టిఫైడ్ కాపీ (సీసీ) కోసం దరఖాస్తు చేస్తుంటారు. ఒక ఆస్తి ఎవరిపేరున ఉంది. ఆ ఆస్తిని గతంలో అమ్మిదెవరు? కొనుగోలు చేసిందెవరు? ప్రస్తుత యజమాని ఎవరు? తదితర వివరాలన్నీ ఈసీలో ఉంటాయి. అదేవిధంగా ఒక ఆస్తి తాలూకు పత్రానికి సంబంధించి మరో పత్రం కావాల్సి వచ్చినప్పుడు సీసీ కోసం దరఖాస్తు చేసి తీసుకుంటారు. ఈ రెండింటికీ ఇప్పటివరకు నిర్దిష్ట ఫీజులున్నాయి. వీటి కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు, మీసేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే పొందేలా సంస్కరణలు తేవాలని రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు ప్రతిపాదించారు. అయితే అసలు ఈసీ, సీసీలకు చార్జీలే వసూలు చేయకపోతే ఎలా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబువారిని అడిగారు. వీటిపై ఏటా రూ.40నుంచి రూ.60కోట్ల ఆదాయం వస్తోందని అధికారులు తెలిపారు. కోట్లమంది ప్రతి ఏటా ఈ పత్రాలను తీసుకుంటుంటారని చెప్పారు. అంతమందికి మేలుచేసేదిగా ఉన్నందున ఉచితంగానే ఇచ్చేద్దామని ముఖ్యమంత్రి నిర్ణయించారు. సంబంధిత ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం జారీచేసింది. దీంతో దశాబ్దాల తరబడి వసూలు చేస్తున్న ఫీజులకు తెరపడింది.

సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు చుట్టూ తిరగకుండా..

రిజిస్ట్రేషన్లకు సంబంధించిన మరో కీలక సంస్కరణకు కూడా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఇప్పటివరకు ఎవరైనా రిజిస్టషన్ చేసుకోవాలంటే.. ముందుగా రిజిస్టషన్ కార్యాలయానికి వెళ్లడం, అక్కడ డాక్యుమెంట్ రైటర్‌తో డాక్యుమెంట్ తయారుచేయించుకోవడం, అనంతరం అక్కడ ఆ ఆస్తి విలువ ఎంతుందో సబ్‌రిజిస్టార్‌ను అడిగి తెలుసుకోవడం, దానికి తగినట్లుగా రిజిస్టషన్ ఫీజు చలానా కట్టడం చేస్తున్నారు. ఇప్పుడు ఈ పనిమొత్తం ఇంటిదగ్గరే చేసుకుని, లేకుంటే ఏ నెట్ సెంటర్‌లోనో చేసుకుని వెళ్లిపోవచ్చు. రిజిస్టషన్.ఏపీ.గవ్.ఇన్ అన్న వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.

మొదటి పేజీ తరువాయి

చెన్నైలో ఫిబ్రవరి 3, 4 తేదీల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య రజితోత్సవాలు

అమరావతి,సూర్యబ్యూరో: ప్రపంచ తెలుగు సమాఖ్య 11వ ద్వైవార్షిక అంతర్జాతీయ మహాసభలు, రజితోత్సవాలు చెన్నైలో ఫిబ్రవరి 3,4 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆ సమాఖ్య ఉపాధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తెలిపారు. గత 25ఏళ్లుగా రెండేళ్లకు ఒకసారి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిని సంఘటితపరిచి తెలుగు భాషా వైభవాన్ని ఇనుమడింపచేసేలా సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ దఫా ప్రత్యేకంగా రజితోత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ మహాసభలు రెండు రోజుల పాటు చెన్నై వాలాజరోడ్డులోని కలైవనార్ అరంగంలో జరుపుతున్నామన్నారు. ఈ వేడుకల్లో కవితా గోష్ఠులు, మన సంస్కృతిక కళారూపాలు, వివిధ సంగీత, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు జరుగుతాయన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంతీయ కమిటీ ఛైర్మన్ నలుబోలు బలరామయ్యనాయుడు మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒక వేదికపై తీసుకువస్తున్న ఈ వేడుకల్లో జిల్లా వాసులు భాగస్వాములు కావాలన్నారు. ముందుగా రూ.750 చెల్లించి పేర్లు నమోదు చేసుకున్న ప్రముఖులకు డెలిగేట్ కార్డులను అందిస్తామన్నారు. డెలిగేట్ రిజిస్ట్రేషన్ ఫారాల కోసం తనను సంప్రదించాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగం అపహాస్యం



జిల్లాను సస్యశ్యామలం చేయాలని గాలేరు–నగరి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి, శ్రీశైలం నుంచి నీళ్లు తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు వైఎస్ఆర్. ఆ మహానేత దాదాపు ప్రాజెక్టు పనులు పూర్తిచేయగా, ప్రస్తుత సీఎం చంద్రబాబు చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో వాటికి పైపులు ఏర్పాట్లు చేసి నీళ్లు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నల్లధనం సూట్‌కేసుల్లో ఇస్తూ ఆడియో, వీడియో టేపుల్లో అడ్డంగా దొరికిపోయినా చంద్రబాబు రాజీనామా చేయరు. వ్యవస్థను మేనేజ్ చేయడంలో మాత్రమే చంద్రబాబు దిట్ట, కన్నతల్లికి అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానని చెప్పినట్లు చంద్రబాబు పాలన ఉంది, చిన్న మోసాలు, హామీలను జనాలు నమ్మరని భావించిన చంద్రబాబు వచ్చే ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి కేజీ బంగారం, ప్రతి ఇంటికి బెంజ్ కారు అని హామీ ఇస్తారని ఎద్దేవా చేశారు. విదేశీ పర్యటనల్లో భాగంగా ఏ దేశానికి వెళ్లొచ్చినా వెంటనే రాజధాని ఆ దేశాల తరహాలో నిర్మిస్తామని చెప్పడం తప్ప చేసిందేమీ లేదు. ఇంకా నయం సముద్రం తీసుకొచ్చి చిత్తూరు జిల్లాలో పెడతానని చెప్పలేనందుకు మనం సంతోషించాలి. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా చంద్రబాబు వేల పరిశ్రమలు తీసుకొచ్చారా, లక్షల ఉద్యోగాలు ఎక్కడైనా కనిపించాయా. ఓ వైపు వాళ్ల కష్టాలు చెప్పుకుంటూ, మరోవైపు మీ వెనుక మేమున్నాం అన్నా అంటూ నా భుజాన్ని తట్టి ఆశ్వీర్వదీస్తున్న అందరికీ ధన్యవాదాలు, నాలుగేళ్ల పాలన పూర్తవుతోంది. ఎన్నికలకు ఏడాది మాత్రమే ఉందంటూ సీఎం చంద్రబాబే టీడీపీ పార్టీ కార్యకర్తలకు చెబుతున్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేని పరిస్థితి ఉంది. రైతులు, అక్కాచెల్లెమ్మలు, చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఇలా ఎవ్వరి ముఖాల్లో సంతోషం లేదు. అందుకు సీఎం చంద్రబాబు పాలనే కారణం. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పోటీ పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎక్కడ కట్టాలన్న యోచనలో ఉండగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చొరవతో ఇక్కడికి కేవలం 40 కి.మీ దూరంలో మందవరం ప్రాజెక్టుకు మోక్షం లభించింది. కానీ చంద్రబాబు పాలనలో పనులు ఏ మాత్రం జరుగుతున్నాయో మనందరికీ తెలుసు. ఏ ప్రాజెక్టును చంద్రబాబు పట్టించుకున్న పాపాన పోలేదు, విదేశాల్లో డబ్బులు దాచుకునేందుకు సింగపూర్, జపాన్, చైనా, ఇలా విదేశాలకు వెళ్లి రావడం బాబుకు అలవాటే. నిధులు లేవంటూనే ప్రైవేట్ విమానాల్లో విదేశాలకు వెళ్లారు చంద్రబాబు. చిత్తూరు జిల్లాలో వందల గ్రానైట్ ఫ్యాక్టరీలున్నాయి. ఒక్కో దాంట్లో వందల మంది పని చేస్తున్నారు. చంద్రబాబు సీఎం కాగానే అప్పటివరకూ 3.70 పైసలు ఉన్న కరెంట్ ఛార్జీలను ఏకంగా రూ.8లకు పైగా పెంచేశారు. అది చంద్రబాబు ఘనత. గ్రానైట్ ఫ్యాక్టరీలు మూత పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇక్కడి రెండు చక్కెర ఫ్యాక్టరీలు ఎందుకు మూత పడతాయో తెలియడం లేదని జిల్లా వాసులు అంటున్నారు. రూ.51 కోట్లతో రెండు ప్రాజెక్టులు చేపట్టి మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించి దిగ్విజయంగా కొనసాగించారు వైఎస్ఆర్. దీంతో చెరుకు రైతులకు ఎంతో ధీమా ఉండేది. చంద్రబాబు సీఎం అయితే ఫ్యాక్టరీలు మూతపడటమే కాదు చెరుకు రైతులతో పాటు కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారు, ప్రభుత్వం సహకారం లేకపోవడంతో తక్కువ ధరకు చెరుకు అమ్మకాలను మానేసిన రైతులు బెల్లం తయారు చేస్తున్నారు. అక్కడా చంద్రబాబు వారికి అడ్డుపడుతున్నారు. నల్లబెల్లం అంటూ రైతులను బెదిరించి చెరకు కొంటున్నారు, తనకు చెందిన హెరిటేజ్ డైరీ సక్రమంగా, లాభాల్లో ఉండాలని దుర్మార్గంగా ఆలోచించిన చంద్రబాబు చిత్తూరు డైరీని మూయించారు, వైఎస్ఆర్ హయాంలో కరెంట్ బిల్లులు రూ.50, రూ.100 మాత్రమే వచ్చేవి. కానీ టీడీపీ పాలనలో రూ.500, కొందరికి రూ. 1000 బిల్లులు వస్తున్నాయి, ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు పెరిగాయి. పండుగ వచ్చి ఇంటికి వెళ్లాలంటే ఛార్జీల బాదుడుకు ఆర్టీసీ బస్సులు ఎక్కాలంటేనే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది, తమిళనాడు సరిహద్దులో పెట్రోల్ పోయించుకుంటే 6 రూపాయలు తక్కువ, ఇటువైపు కర్ణాటక సరిహద్దులో అయితే రూ.5.70 పైసలు తక్కువగా ఉంది. గతంలో రేషన్ షాపుల్లో బియ్యం, కందిపప్పు, పామాయిల్ ,గోదుమ పిండి, కారం, ఉప్పు, చింతపండు, కిరోసిన్ ఇలా దాదాపు రూ. 180కి ప్యాక్ చేసి సరుకులు ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఇంట్లో ఆరుగురు ఉంటే ఇద్దరి బియ్యం కట్ చేస్తున్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబు సీఎం కావాలన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ కావాలన్నా తనను సీఎం చేయాలన్నారు. కానీ నాలుగేళ్ల తర్వాత పరిస్థితి ఏంటంటే, బ్యాంకుల నుంచి బంగారం ఇంటికి రాలేదు కాదు కదా అదే బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయి. పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మలకు రుణాలు మాఫీ అని బాబు నమ్మించారు. ఇప్పటికీ ఒక్క రూపాయి మాఫీ కాలేదు, ప్రతి పేదవాడికి బాబు ఇల్లు కట్టిస్తానన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో ఒక్క ఇళ్లయినా కట్టించారా, జాబు రావాలంటే బాబు రావాలని ఊదరగొట్టారు. ఆయన సీఎం అయ్యాక నిరుద్యోగులు జాబ్ కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం లేదు, చిన్న మోసాలు, హామీలను జనాలు నమ్మరని భావించిన చంద్రబాబు వచ్చే ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికి కేజీ బంగారం ప్రతి ఇంటికి బెంజ్ కారు అని హామీ ఇస్తారు, ఎన్నికలంటేనే చంద్రబాబుకు ప్రజలు గుర్తొస్తారు. నాలుగేళ్లలో గుర్తురాని పెన్షన్ లబ్ధిపొందని వాళ్లు ఎన్నికలు దగ్గర పడుతుండగా అయ్యో అంత మందికి పెన్షన్ రావడం లేదా ఇప్పుడు ఎందుకు గుర్తుకొచ్చిందో బాబుకు, హైదరాబాద్‌కు వెళ్తే ఏపీ ప్రజలకు వర్తించని ఆరోగ్యశ్రీ నాలుగేళ్ల తర్వాత ఎన్నికల నేపథ్యంలో గుర్తు రావడం హాస్యాస్పదంగా ఉంది, నల్లధనం సూట్‌కేసుల్లో ఇస్తూ ఆడియో, వీడియో టేపెల్లో దొరికిపోయినా చంద్రబాబు రాజీనామా చేయరు. వ్యవస్థను మేనేజ్ చేయడంలో మాత్రమే ఆయన దిట్ట, పుష్కరాల్లో తనను తాను హీరోగా చూపించుకోవాలన్న తాపత్రయంతో 29 మంది చావుకు సీఎం కారణమవడం ఏ రాష్ట్రంలోనూ జరిగి ఉండదు. ఎర్రచందనం కోసం వచ్చిన తమిళ కూలీలను 21 మందిని పిట్టల్ని కాల్చినట్లు కాల్పించేసి, వాళ్లు స్మగ్లర్లు అంటూ దుష్ప్రచారం చేశారు." అని జగన్ ధ్వజమెత్తారు

నూతన సీఈసీగా ఓమ్ ప్రకాశ్ రావత్



కార్యదర్శిగా పనిచేసిన ఏకే జ్యోతి గత ఏడాది జులై 6న బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అశోక్ లావసను ఎన్ని కల కమిషనర్‌గా నిమమించారు. ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నారు. 1977 ఐఏఎస్ బ్యాచ్ మధ్య ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన అధికారి రావత్. 64 ఏళ్ల రావత్ పలు రాష్ట్రాలతో పాటు కేంద్రంలోనూ పలు హోదాల్లో సేవలు అందించారు. భారీ పరిశ్రమల శాఖ సెక్రటరీగా చేసి ఇటీవల రిటైరయ్యారు. 1993లో రక్షణ శాఖలో డైరెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆయన ఆ మరుసటి ఏడాది ఐక్యరాజ్య సమితి ఎన్నికలకు పరిశీలకుడిగా దక్షిణాఫ్రికాకు వెళ్లారు. 2010లో ఆయన ఉత్తమ సేవలకు గానూ ప్రధాన మంత్రి నుంచి అవార్డ్ అందుకున్నారు.

ఎల్ఐసి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

పేర్లను నమోదు చేసి వారి వేతనాలు తస్కరించినట్లు తెలిసింది, ఈ విషయంలో విచారణ కూడా జరిగి ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. కానీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తాత్కాలిక ఉద్యోగులు ఈ కేసులో బాధితులయ్యారని పేర్కొన్నారు. బోగస్ అభ్యర్థుల విషయంలో కొందరు అధికార్లు తప్పుడు నివేదికలు పై కేంద్రానికి పంపడం వల్ల ఇది జరిగిందని పేర్కొన్నారు. కావున ఈ విషయంలో జోక్యం చేసుకొని ఎల్ఐసీలోని వివిధ డివిజన్లలో పనిచేసే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం చేయాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని కేవీపీ కోరారు.

మోత్కుపల్లిపై వేటు



ఉంటూ తన స్వార్థ రాజకీయాలకోసం, భవిష్యత్‌కోసమే ఆయన అలా మాట్లాడారని మండిపడ్డారు. పార్టీలో ఉండాలని లేకుంటే వెళ్లొచ్చని, కానీ పార్టీని విలీనం చేయాలని చెప్పడానికి ఆయనెవరంటూ ప్రశ్నించారు. దీనితో పాటు శనివారంనాడు ఎన్టీఆర్‌భవన్‌లో భేటీ అయిన సీనియర్ నేతల సమావేశంలో సైతం మోత్కుపల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై ముందుగా క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. మోత్కుపల్లి చేసిన వ్యాఖ్యలవల్ల పార్టీకి తీవ్రస్థాయిలో దెబ్బతగిలిందని, ఆయన వ్యాఖ్యలపై వివరణ కోరాలని లేకుంటే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తెలంగాణ, ఏపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును కోరినట్లు సమాచారం. తాను బతికున్నంత వరకు తెలుగుదేశం పార్టీని వీడనని, చంద్రబాబునాయుడుకు బంట్రొత్తుగా పనిచేస్తానంటూ మాట్లాడిన మోత్కుపల్లి తన రాజకీయ భవిష్యత్ కోసమే ఈ వ్యాఖ్యలు చేసినట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుంచి వెళ్లిన నేతలను, అలాగే సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ పార్టీలో నమ్మకమైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న మోత్కుపల్లి పదవి ఆశతోనే ఇలా మాట్లాడారని పార్టీ నేతలు అంటున్నారు. పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేసిన మోత్కుపల్లి ఇక పార్టీలో ఉండరని, పార్టీ వీడేందుకు సిద్ధపడే పార్టీని విలీనం చేయాలంటూ వ్యాఖ్యలు చేశారని సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ జాతీయపార్టీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే ఒకటి రెండు రోజుల్లో మోత్కుపల్లి నర్సింహులుపై పార్టీ అధిష్ఠాన వర్గం సస్పెన్షన్ చేస్తూ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉందని టీటీడీపీకి చెందిన ఓ సీనియర్ నేత తెలిపారు.

చర్యలపై అధిష్ఠానం యోచనః రమణ

పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేసిన మోత్కుపల్లి నర్సింహులుపై చర్యలు తీసుకునే యోచనలో అధిష్టానం ఉందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్. రమణ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వికారాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ... మోత్కుపల్లి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. టీడీపీ విలీనాన్ని కార్యకర్తలెవరూ ఒప్పుకోరని రమణ అన్నారు. అలాగే... ప్రజాధనాన్ని దోచుకోవడంలో గతంలో కాంగ్రెస్, ఇప్పుడు టీఆర్ఎస్ పోటీ పడుతున్నాయని, ప్రగతి భవన్ పైరవీ భవన్‌గా మారిందని, ప్రగతి భవన్‌ను ప్రజా ఆసుపత్రిగా మార్చే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు

శాసనసభపై తెదేపా జెండా ఎగరేస్తాం....

రానున్న ఎన్నికల్లో శాసనసభపై తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో కలసి రాంనగర్ డివిజన్‌లో ఆదివారం నాడు బస్తీ బస్తీకి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక నల్లపోచమ్మ ఆలయంలో పూజల అనంతరం ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ ముఖ్యమంత్రి నెరవేర్చడం లేదన్నారు. ప్రగతి భవన్‌ను ప్రజా ఆస్పత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే పేదల ప్రభుత్వం రావాలన్నారు. నిరుపేదలు, రైతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామన్నారు.

తర్జన భర్జన

పరిస్థితుల నేపథ్యం లో వచ్చే మార్చి వరకు 24 గంటల విద్యుత్‌ను కొనసాగిస్తే భూగర్భ జలాలు పూర్తిగా అడు గంటిపోయి రబీ పంట లు ఎండిపోతాయని రైతులు భయాం దోళన లు వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే పలుచోట్ల భూగర్భ జలాల సమస్య ఏర్పడిందని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. 24 గంటల విద్యుత్ వద్దని కొన్ని చోట్ల రైతులు స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. కొన్ని జిల్లాలలో బోర్లు ఆపిపోస్తున్నాయి. వరుసగా మూడు, నాలుగు రోజులపాటు కొన్నిచోట్ల బోర్లలో నీళ్లు ఊరడం లేదు. దీంతో రైతులు విద్యుత్ సరఫరా వైర్లపై కండక్టర్ వైరు ముక్కలు విసిరేసి విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తున్నారని క్షేత్ర స్థాయి అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు.

ప్రతిష్టాత్మకంగా ప్రారంభం..అంతలోనే వ్యతిరేకత

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని జనవరి 1 నుంచి సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎన్నో నెలల ముందు నుంచి ప్రభుత్వం దీనికి ఏర్పాట్లు చేసింది. రూ.24 వేల కోట్లను వెచ్చించి రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాకు వీలుగా రాష్ట్రంలో విద్యు త్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచింది. సీఎం కేసీఆర్ సైతం ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి పలుసార్లు సమీక్షలు జరిపారు. దీంతో ఒక్కసారిగా యావత్ దేశం దృష్టి రాష్ట్రంపై పడింది. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్‌కు లేఖ రాశారు. గుజరాత్, యూపీ, పంజాబ్ తదితర రాష్ట్రాల అధికారులు రాష్ట్ర అధికారులకు ఫోన్ చేసి ఆరా తీశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రతిష్ట పెరిగిందని భావిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో ప్రభుత్వం పునరాలోచన జరపాల్సిన పరిస్థితి నెలకొంది. 24గంటల సరఫరాపై ఫిబ్రవరిలో ప్రభుత్వం మరో నిర్ణయాన్ని వెల్లడించనుంది.

వన జాతరకు మహాసన్నద్ధం

మేడారం జన సంద్రం



శాఖ అధికారి వరకు 218 మంది సేవలందించడానికి మేడారం తరలనున్నారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే జాతరలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, అధికారులు ఒక రోజు ముందుగానే మేడారం చేరుకుంటారు. మహా జాతర ముగిసే వరకు అక్కడే విధులు నిర్వహిస్తారు. జాతరలో అగ్ని మాపక శాఖ ద్వారా అందించే సేవలకు వరంగల్ డివిజన్ అధికారి భూక్య కేశవులు సూపర్‌వైజింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు.

రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ అదనపు డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ఈనెల 17న మేడారంలో పర్యటించి అగ్ని మాపకశాఖ తరపున అందించే సేవలపై అధికారులతో చర్చించారు. జాతర జరిగే నాలుగు రోజుల్లో మేడారం పరిసరాల్లో మొత్తం 218 మంది అధికారులు, సిబ్బంది విధుల్లో నిమగ్నమవుతారు. ఇందులో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల డివిజన్ అధికారులతో పాటు వివిధ స్థాయిల్లోని సిబ్బంది ఉన్నారు.

తల్లుల గద్దెల వద్ద 20 మంది, గద్దెల పరిసర ప్రాంతాల్లో దాదావు 100 మంది అగ్ని మాపకశాఖ సిబ్బంది సదా సన్నద్ధంగా ఉంటారు. అనూహ్య సంఘటనలు జరిగితే అత్యంత వేగంగా.. చురుగ్గా స్పందిస్తారు. వీరంతా మ్యానువల్ పద్ధతిలోనే అగ్ని నిరోధక పరికరాలతో విధులు నిర్వహిస్తారు. మేడారం పరిసరాల్లో మొత్తం 14 ప్రాంతాల్లో అగ్ని నిరోధక శకటాలను అందుబాటులో ఉంచుతున్నారు. చిలకలగుట్ట రోడ్డు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, హెలిప్యాడ్ తదితర ముఖ్యమైన ప్రదేశాల్లో కంట్రోలింగ్ అధికారిగా వరంగల్ సహాయ డివిజన్ అధికారి ప్రభాకర్ పర్యవేక్షిస్తారు. వీరితో పాటు ఆదిలాబాద్, కరీంనగర్ డివిజన్ అధికారులు సదన్నా, పూర్ణచందర్, షామీర్‌పేట్, కూకట్‌పల్లి, సాలార్‌జంగ్ మ్యూజియం, యాదగిరిగుట్ట, సహాయ జిల్లా అధికారులు కూడా మహా జాతరలో సేవలు అందిస్తారు. ఇంకా లీడింగ్ ఫైర్‌మెన్, నిష్ణాతులైన అగ్ని నిరోధక శకటాల చోదకులు, ఫైర్ ఫైటర్స్‌తో పాటు అగ్నిమాపక శాఖ కేంద్రాల అధికారులు పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తారు.

తొలిసారిగా బౌసర్

మేడారం జాతరలో ఈసారి తొలిసారిగా బౌసర్‌ను (అగ్ని నిరోధక శకటం) ఉపయోగించనున్నారు. దీనితో అగ్నిని పూర్తిగా నియంత్రణలోకి తీసుకురావడం సాధ్యమవుతుంది. కంట్రోల్ రూం వద్ద దీన్ని మోహరింపజేస్తున్నారు. చిన్న ప్రమాదం పెద్దది కాకుండా.. పెద్ద ప్రమాదం మరింత విస్తరించకుండా దీన్ని ఉపయోగిస్తారని డీఎఫ్ఓ కేశవులు చెప్పారు. ప్రస్తుత జాతరలో ఇప్పటివరకు తాడ్వాయి వీఐపీ పార్కింగ్ 2, ఆర్టీసీ బస్టాండ్ 2, గద్దె 1, చిలకలగుట్ట 1, రెడ్డిగూడెం 1, కంట్రోల్ రూం 2 (ఇందులో ఒకటి బౌసర్), జంపన్నవాగు 1, చింతల్ 1, నార్లాపూర్ 1, హెలీప్యాడ్లు 2 చోట్ల అగ్ని ప్రమాద నిరోధక వాహనాలు, లీడింగ్ ఫైర్‌మెన్, ఆపరేటర్, ఫైర్ ఫైటర్స్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. వీటితో పాటు ఆగ్రంపాడ్ వద్ద ఒక వాహనాన్ని నిలువుతున్నారు. మినీ మేడారం జాతరగా పిలిచే ఆగ్రంపాడ్ జాతరకు కూడా అగ్ని మాపకశాఖ సిబ్బంది సేవలు అందించడానికి సిద్ధమవుతున్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
22 జనవరి 2018
7



ఆర్కిటెక్ట్‌లపై హెచ్‌ఎండీఏ వేటు?

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిలో బిల్డింగ్ అనుమతులకుగాను అసంపూర్తి దరఖాస్తులు సమర్పిస్తున్న 51 లైసెన్సుడ్ ఆర్కిటెక్ట్లకు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు, టెక్నికల్ పర్సన్లకు హెచ్ఎం డీ కమీషనర్ టి. చిరంజీవులు నోటీసులు జారీ చేశారు. బిల్డింగ్ నిర్మాణాలకు గాను అనుమతులకోసం లైసెన్సు కలిగిన ఇంజనీర్లు, ఆర్కిటెక్చర్ల ద్వారా భూయజమానులు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. కాని నియమని బంధనలకు అనుగుణంగా అవసరమైన దస్తావేజులు సమర్పించకుండా నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేస్తుండటంతో హెచ్ఎండీఏ వాటిని తిరస్క రించాల్సి వస్తోంది. లేదా షార్ట్ ఫాల్స్ సమర్పించాల్సిందిగా నోటీసులివ్వాల్సి వస్తోంది. దాంతో దరఖాస్తుదారులు పలు సార్లు కార్యాలయాల చుట్టూ తిరుగాల్సి వస్తోంది. ప్రభుత్వం బిల్డింగ్ నిర్మాణ అనుమతుల ప్రక్రియను సులభ తరం చేయడానికి జీఓఎంఎస్ నెం.10 జారీ చేసింది. హెచ్ఎండీఏ ద్వారా లైసెన్సు పొందిన ఆర్కిటెక్చర్లు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు తదితర సాంకేతిక వ్యక్తులకు బిల్డింగ్ నిర్మాణ అనుమతులకోసం, బిల్డింగ్ నిర్మాణం చేయు డ్రాయింగ్ స్కెచ్ తో పాటు సమర్పించాల్సిన తదితర దస్తావేజుల గురించి అవగాహన ఉంటుంది.కాని వారు అవసరమైన దస్తావేజులు సమర్పించకపోవడంతో అనుమతుల దరఖాస్తులను హెచ్ఎండీఏ అధికారులు తిరస్కరించాల్సి వస్తోంది. ప్రభుత్వ జి.ఓ.ఎం.ఎస్. నెం. 10 ప్రకారం బిల్డింగ్ అనుమతుల కోసం చేసే దరఖాస్తులు అసంపూర్తిగా సమర్పించే లైసెన్సు పొందిన ఆర్కిటెక్చర్లు, ఇంజనీర్ల లైసెన్సును హెచ్ఎండీఏకు రద్దు చేసి, బ్లాకు లిస్టులో పెట్టే అధికారముంది. మూడు దరఖాస్తులను అసంపూర్తిగా ఫైలు చేసిన ఆర్కిటెక్చర్లు, ఇంజనీర్ల లైసెన్సు ను రద్దు చేసి అధికారం హెచ్ఎండీఏ కి జీఓ నెం.10 ద్వారా సంక్రమించింది. దరఖాస్తుదారులకు కలుగుతున్న అసౌకర్యంతోపాటు, హెచ్ఎండీఏ ప్రతిష్ఠకు కలుగుతు న్ననష్టాన్ని దృష్టిలో ఉంచుకుని హెచ్ఎండీఏ 51 మంది లైసెన్సుదారులుకువారం రోజులలోపు తగిన వివరణ కోరుతూ నోటీసు జారీచేసారు. దీంతోపాటు లైసెన్సులు ఎందుకు రద్దు చేయకూడదో కమీషనర్ వివరణకోరారు. వివరణ అసమగ్రంగా లేకున్నా, ఇవ్వకపోయినా లైసెన్సును రద్దు చేస్తామని కమీషనర్ హెచ్చరించారు.

ముదిరిన ఖమ్మం కార్పొరేషన్ పంచాయతీ

రాజీనామాకు సిద్ధపడ్డ ఎమ్మెల్యే అజయ్‌కుమార్

- పాలక పక్షం తిరుగుబాటు
- ముఖ్యమంత్రి వద్ద ఫిర్యాదుకు సిద్ధమైన కార్పొరేటర్లు
- కార్పొరేటర్లు మూకుమ్మడి రాజీనామాకు సై
- కమిషనర్ వైఖరే కారణం
- కార్పొరేషన్ సమావేశంలో చర్చించాల్సిన అజెండాపై రచ్చ
- ప్రజా సమస్యలను అజెండాలో చేర్చకపోవటంపై మేయర్‌ను నిలదీసిన వైనం
- కంగు తిన్న మేయర్ : 22న జరగాల్సిన కౌన్సిల్ మీటింగ్ వాయిదా
- జిల్లా మంత్రి, మునిసిపల్ మంత్రిని కలవాలని నిర్ణయం
- ఆ తరువాత తమ రాజీనామాలపై ముందుకు





(మేజర్‌న్యూస్‌బ్యూరో–ఖమ్మం):ఖమ్మం కార్పొరేషన్‌లో కమీషనర్, పాలకపక్షం మధ్య పంచాయతీ ముదిరి పాకాన పడింది. పాలకపక్షం తిరుగుబాటు బావుటా ఎగరవేసింది. అధికార పార్టీకే చెందిన ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్‌తో సహ కార్పొరేటర్లలంతా రాజీనామకు సిద్ధపడ్డారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థచేసుకోవచ్చు. కార్పొరేషన్‌లో జరుగుతన్న పరిణామాలపై ముఖ్యమంత్రికి వివరించేందుకు చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. మున్సిపల్ శాఖమంత్రి తారకరామారావు ను కలవనున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఖమ్మం కార్పొరేషన్‌లో మేయర్, కమీషనర్, ఎమ్మెల్యే తలోదారిలో వెళ్ళుతుండటంతో గందోరగోళ పరిస్థితులు ఎర్పడ్డాయి. దీనికి కమీషనర్ వైఖరే కారణమని కార్పొరేటర్లు , ఎమ్మెల్యే భావిస్తున్నారు. మేయర్ మాత్రం ఐఎఎస్ వచ్చిన తరువాత ఎమ్మెల్యే కార్పొరేషన్‌పై ఎమ్మెల్యే పెత్తనం తగ్గిందని సంబరపడుతున్నారు. దీన్ని పసిగట్టి సరిదిద్ది పారిపాలన గాడిలో పెట్టడంలో ఎక్కడో వైఫల్యం ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఈ పరిస్థితి దాపురించటానికి కారణాలు ఏమిటి? అధికార పార్టీ అండలేకుండా ఒక అధికారి పాలకపక్షానికి వ్యతిరేకంగా వ్యవహరించటం సాధ్యమేనా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ వారినే లెక్కచేయని ఆకమీషనర్‌ను ఎందుకు పంపిచటంలేదు. దీని వెనకున్న అదృశ్యశక్తి ఎవరు? అనేది వేయి డాలర్ల పశ్నగా మిగిలింది. అధికార పార్టీ ఎమ్మెల్యేను , కార్పొరేటర్లను ఇబ్బందులు పెడుతున్న కమీషనర్‌పై ఇప్పటికే ఫిర్యాదులు వెళ్లటంతో మున్సిపల్ డైరక్టర్ శ్రీదేవి ఇటీవల ఖమ్మం వచ్చి విచారణ జరిపారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు పలువురు కమీషనర్ వైఖరిపై ఫిర్యాదు చేశారు. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను కలిసి ఖమ్మం కార్పొరేషన్ కమీషనర్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఎఐఎస్ అయినందున ఆయన బదిలీ ముఖ్యమంత్రి చేతులో ఉందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. దీంతో ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితి వివరించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే కమీషనర్ వ్యవహారశైలిపై విసిగి పోయిన కార్పొరేటర్లు జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సమస్యను వివరించాలని ఆయన కూడా సరైన పరిష్కారం చూపని పక్షంలో కేటీఆర్ విదే శీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన అనంతరం మొత్తం 43 మంది కార్పొరేటర్లు చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించాలని అక్కడ మంత్రితో పాటు ముఖ్యమంత్రిని కలవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఖమ్మం కార్పొరేషన్‌లో ప్రజల సమస్యలు గుట్టలుగా పేరుకు పోయాయి. పనులుకాక కనీసం సమస్యను వివరించేందుకు అవకాశం ఇవ్వక అది పరిష్కారం కాక డివిజన్‌లలో కార్పొరేటర్లను ప్రజలు నిలదీస్తున్నారు. దీంతో చిర్రెత్తి పోయిన కార్పొరేటర్లు తాడో పేడో తెల్చుకునేందుకు సిద్దపడ్డారు. మూడు నెలలకొకసారి జరగాల్సిన కార్పొరేషన్ సమావేశం జరగకపోవటంతో సమావేశం కోసం రిక్విజేషన్ లేటర్ ఇచ్చారు. దీంతో సమావేశం పెట్టేందుకు అంగీకరించి అందులో అసలు సమస్యలు లేకుండా ఎజెండా తయారు చేయటంపై కార్పొరేటర్లు ఆగ్రహం చెందారు. అవసరమైతే మేయర్ ఇంటి ముందుధర్నాకు సిద్దపడ్డ కార్పొరేటర్లు ఎమ్మెల్యే ఇంటికి పరుగులు తీశారు. ఆయన అక్కడ లేకపోవడంతో అక్కడే సమావేశం నిర్వహించారు. మేయర్‌ను కూడా అక్కడకు పిలిపించారు. కార్పొరేటర్ల పిలుపుతో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన మేయర్‌కు తలంటినంత పనిచేశారు కార్పొరేటర్లు ముఖ్యంగా మహిళా కార్పొరేటర్ల పశ్నలకు సమాధానం చెప్పలేక కిన్నుడైన మేయర్ మౌనంగానే ఉండిపోయారు. ఈ లోపు ఎమ్మెల్యే ఇంటికి చేరుకోవడంతో ఆయనకు విషయాలు వివరించారు. అయితే కార్పొరేషన్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆవేదనగా ఉన్న ఎమ్మెల్యే తన వద్ద వాటిని చర్చించవద్దని అన్నారు. ఈ పరిపాలన ఏమిటో కార్పొరేషన్ ఏమిటో? కమీషనర్ ఏమిటో ఏమి అర్థకావటంలేదని ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా పాలన కార్పొరేషన్ తీరు ఉండటం పై మండిపడ్డారు. తమను ఎన్నుకున్న ప్రజలకు జవాబు చెప్పలేక పోతున్నామని ఇలాంటి పదవులు తమకు వద్దని రాజీనామా చేసేందుకు సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే ఎదుట కార్పొరేటర్లు ముక్తకంఠంతో చెప్పారు. మీరు ఏమి చెబితే అది చేసేందుకు సిద్దంగా ఉన్నామని ఏమి చేయాలో చెప్పమని బలవంతం చేయటంతో మీతో పాటు తాను కూడా రాజీనామా చేస్తానని దాన్ని స్పీకర్ పార్మేట్‌లో రాసి ఇస్తానని మీ సమక్షంలోనే దాన్ని అందచేస్తానని ఎమ్మెల్యే అజయ్‌కుమార్ స్పష్టచేశారు. కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలను పొందాల్సిందిపోయి అందుకు భిన్నంగా పాలన జరగటంపై తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. కార్పొరేషన్‌కు ఐఎఎస్ వస్తే పనులు వేగంగా అవుతాయని నగరం అభివృద్ధిచెందుతుందని బావిస్తే అందుకు భిన్నంగా జరగటంపై కార్పొరేటర్ల తిరుగుబాటు చర్చనీయాంశమైంది. ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోగపోగా చివరకు కార్పొరేటర్లనే దొంగలుచూచినట్లు చూస్తుండటంపై రగిలిపోతున్న కార్పొరేటర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దానికి మేయర్ ను సైతం పిలిచారు. మేయర్ వైఖరిని తూర్పరబట్టారు. కమీషనర్ ఫైళ్ళను క్లియర్ చేయటంలేదని మూడునెలలకొకసారి జరగాల్సిన కార్పొరేషన్ సమావేశం జరగలేదు. చివరకు 50 మంది కార్పొరేటర్లు ఉన్న కార్పొరేషన్‌లో 43 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశం జరపాలని కమీషనర్‌కు రిక్విజేషన్ లేటర్ ఇచ్చారు. దీంతో సమావేశం పెట్టేందుకు అంగీకరించిన కమీషనర్ ఎజెండాలో 12 ఐటమ్స్‌పై చర్చ జరగా ల్సి ఉండగా ఎజెండాలో కేవలం 4 ఐటమ్స్‌నే చేర్చడంపై కార్పొరేటర్లు భగ్గుమ న్నారు. ఖమ్మం నగరంలో అభివృద్ధిపనులు జరగటంలేదు. ముఖ్యమంత్రి ప్రకటించిన సంవత్సరానికి 100 కోట్లు నిధులు ఖర్చుచేయటం లేదు. ఎల్ఆర్ స్కీము కింద వచ్చిన 60 కోట్లు అంతే ఉన్నాయి. మూడు నెలల కోకసారి జరగాల్సిన సమావేశం జరగటంలేదు. కార్పొరేషన్‌లో తీసుకున్న నిర్ణయాలకు భిన్నంగా పాలన నడుస్తుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సహవిగ్రహల లాగ ఉన్నారు. వారి డివిజన్‌లో ప్రజల సమస్యలు తీసుకుని వచ్చి రిప్రజెంటేషన్ చేసేందుకు కూడా అధికారులు అవకాశం కల్పించటంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం కార్పొరేషన్‌కు సంధిప్‌కుమార్ ఝా అనే యువ ఐఎఎస్ అధికారి కమీషనర్‌గా వచ్చారు. కొత్తగా వచ్చిన కమీషనర్ తనదైన మార్కు కోసం ప్రయత్నం చేయటంతో పాలన పడకేసింది. ఆయన వచ్చిన తరువాత మూడు నెలల కాలంలో 10వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో చనిపోయిన వారికి ఇవ్వాల్సిన డెత్ సర్టిఫి కెట్, పుట్టన వారికి ఇవ్వాల్సిన జనన ద్రువీకరణ పత్రాలు ఉన్నాయి. పారిపాల నను గాడిలో పెట్టాలనే ఆలోచనతోనో లేక ప్రజలకు ఇబ్బందులు కల్గించటం ద్వారా ఆనందం పొందాలనే పైశాచికత్వమో గాని ప్రతిపనికి రూల్ పేరుతో పౌరులకు సకాలంలో సేవలు అందకుండా చేస్తున్నారనే ఆరోపణలను ముటగ ట్టుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాల ంటే పౌరసేవలు పడకేశాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న ఖమ్మం కార్పొరేషన్ పాలనపై విమర్శల జడివాన కురుస్తుంది. ఇది కూడా పాలక పక్షం చేసున్న విమర్శలు కావటం గమ నార్హం. పేరుకు కార్పొరేషనే అయినా పంచాయతీలో జరిగిన విధంగా కూడా పాలన జరగటం లేదనే విమర్శలు వెల్లు ఎత్తుతున్నాయి. దీనిపై ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకుంటుందనే ఆశక్తినెలకొన్నది.

మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సీఎం. కేసీఆర్ ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలని, నిరసన దీక్ష నిర్వహించిన ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగను అక్రమ అరెస్టు చేయడం సరికాదని ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహారదీక్షను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 24 సంవత్సరాలుగా మాదిగల వర్గీకరణ కోసం పోరాటం చేస్తుంటే పాలకులు అణచివేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ శ్రీరాములు మాదిగ, కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ మాదిగ, కోడి వెంకటయ్య మాదిగ, ఎం. ఆయోధ్య మాదిగ, కాసర్ల సైదులు మాదిగ, కడియం గిరి మాదిగ, సిహెచ్. వెంకటయ్య, జి. జానయ్య, రవి, డి.శ్యాం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రాయచోటి రామయ్య



ఆదోని ,సూర్యప్రతినిధి: పట్టణంలోని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ సొసైటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నేర్పించారు. ఆదివారం శిక్షణ పూర్తయినవారిని ఉద్దేశించి రాచోటి రామయ్య మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే సొసైటీ ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. టైలరింగ్ రంగానికి అధిక ప్రాధాన్యం ఉందని, దీని ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. పలువురు మహిళలకు బ్యాంకు రుణాల ద్వారా కుట్టు యంత్రాలను అందించారు.

రాజకీయ గుర్తింపు పొందాలి

ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ



దెందులూరు,సూర్యబ్యూరో: ఆర్యవెశ్యులు ఎన్నికల్లో పోటీ చేయటం ద్వారా పదువులు సాధించి రాజకీయ గుర్తింపు పొందాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్ అంబికా కృష్ణ అన్నారు. దెందులూరులోని విజయనగేష్ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో ఆర్యవైశ్య సంఘం జిల్లా సమావేశం ఆదివారం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబికా కృష్ణ మాట్లాడుతూ ఆర్యవెశ్యులు సేవా కార్యక్రమాలు తగ్గించాలన్నారు. పేదరికంతో బాధ పడుతున్న ఆర్యవైశ్యులకు ఆర్థిక సాయం అందించి వారిని పైకి తీసుకురావాలన్నారు. స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశం ఉన్నందున సీట్లు సాధించి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

పురపాలనలో పారదర్శకతకు పెద్దపీట



- నిర్మాణ అనుమతుల్లో ఆమ్యామ్యాలకు ఇక చెక్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన 21 రోజుల్లోనే స్పష్టత
- నిర్లక్ష్యం చేసే సిబ్బందికి రోజుకు రూ. వెయ్యి జరిమానా
- ముఖ్యమంత్రి ఆదేశంతో అనుమతుల జారీలో ప్రక్షాళన

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మున్సిపాలిటీలలో భవన నిర్మాణాలకు భారీ ఎత్తున అమ్యామ్యాలు గుంజుతుండడంతోనే రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో భారీ ఎత్తున అక్రమ భవనాలు వెలుస్తున్నాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పలుసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశిస్తూ వస్తున్నారు. సీఎం ఆదేశంతో మున్సిపాలిటీలలో పారదర్శక పాలనతో పాటు పౌరులకు మెరుగైన వసతులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వస్తున్నది. అయితే భవన నిర్మాణ అనుమతుల్లో కిందిస్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు భారీగా లంచం డిమాండ్ చేయడాన్ని పూర్తిగా నివారించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో భవన నిర్మాణ అనుమతుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులతో భవన నిర్మాణ అనుమతుల జారీలో లంచాలకు చెక్‌పడింది. అనుమతుల వ్యవధిని 30 రోజుల నుంచి 21 రోజులకు తగ్గించింది. వేగంగా దరఖాస్తులను పరిష్కరించేందుకు కీలక సంస్కరణలు చేపట్టింది. నిర్మాణ అనుమతుల విషయంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది, అధికారులకు జరిమానాలు విధించనుంది. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతులను ఆన్‌లైన్లో ఇస్తున్నప్పటికీ, సరళీకృత వ్యాపార నిబంధనలు అమలు కావడం లేదు. ఇల్లు కట్టుకునేవారికి, వ్యాపార సముదాయాలు, అపార్టుమెంట్ల నిర్మాణదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఏదో ఒక కొర్రీని వేసి తిప్పుకోవడం, పత్రాలు సరిగా లేవంటూ వేధించడం లాంటివి జరుగుతున్నాయి. డబ్బులు ఇస్తే ఆమోదం తెలుపుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సందర్భాల్లో భారీగా అవినీతి చోటుచేసుకుంటోంది. నిర్మాణ అనుమతల ప్రక్రియపై ఇటీవల సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి మంత్రి కేటీఆర్ ఇటీవల సమీక్ష నిర్వహించారు. దరఖాస్తు పరిష్కార దశలో ప్రతిచోటా ఆలస్యమవుతోందని గుర్తించారు. ముఖ్యంగా అదనపుసమాచారం, పత్రాలు, యాజమాన్య హక్కుల పేరిట ఆలస్యం జరుగుతోంది. మరోవైపు అధీకృత సాంకేతిక నిపుణులు సరైన పద్ధతిలో ప్రణాళికలు ఇవ్వడం లేదు. దీంతో తరచూ దరఖాస్తులు తిరస్కారానికి గురవుతున్నాయి. ఈ విషయాలతో పాటు ఆన్‌లైన్ అనుమతుల ప్రక్రియపై మంత్రి కేటీఆర్ సమీక్షించారు. సరళీకృత వ్యాపార నిబంధనల ప్రకారం వేగంగా అనుమతులు ఇచ్చేందుకు కచ్చితమైన గడువు ఉండాలని సూచించారు. దరఖాస్తు పరిష్కార గడువును 21 రోజులకు తగ్గించాలని ఆదేశించారు. ఆలస్యం జరిగితే సంబంధిత పురపాలక సిబ్బందిని బాధ్యులుగా చేస్తూ జరిమానాలు విధించాలన్నారు. పురపాలకశాఖలోని రెవెన్యూ సిబ్బంది వారం రోజుల్లోగా యాజమాన్యహక్కు వివరాల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్ నిర్మాణ అనుమతుల సాఫ్ట్‌వేర్‌లో ఈ మార్పులు చేయాలని కమిషనర్లకు సూచించారు. ఈ నేపథ్యంలో కొత్త నిబంధనలతో ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఇవీ కొత్త నిబంధనలు..

★ నిర్మాణ అనుమతి దరఖాస్తు అందిన తేదీ నుంచి 21రోజుల్లోగా అనుమతి మంజూరు చేయాలి. తిరస్కరిస్తే అందుకు కారణాలను అదే వ్యవధిలో తెలియజేయాలి.

★ అనుమతి పొందిన, క్రమబద్ధీకరించిన లేఅవుట్లలోని ప్లాట్లకు పరిశీలన లేకుండానే అనుమతి ప్రక్రియను ప్రారంభిస్తారు.

★ 21 రోజుల్లో అనుమతించినట్లు కానీ లేదా తిరస్కరించినట్లు దరఖాస్తుదారుడికి సమాచారమివ్వకుంటే ఆ దరఖాస్తును ఆమోదించినట్లు పరిగణిస్తారు. అయితే, ఆ దరఖాస్తుదారులు ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతించినట్లు కాదు. భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేందుకు ప్రభుత్వం ఒప్పుకోదు.

★ గడువులోగా ఎలాంటి సమాచారమివ్వని సంబంధిత అధికారులు, సిబ్బందిది బాధ్యతారాహిత్యంగా పరిగణిస్తూ వారి నుంచి రోజుకి రూ.1000 చొప్పున అపరాధ రుసుం వసూలు చేస్తారు.

★ దరఖాస్తు పరిశీలనకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లేకుంటే.. ఆయా పత్రాలు ఇవ్వాలంటూ దరఖాస్తు అందిన 10 రోజుల్లోగా సమాచారమివ్వాలి. ఈ విషయంలోనూ అలసత్వం వహిస్తే రోజుకి రూ.1000 చొప్పున జరిమానా తప్పదు.

★ దరఖాస్తు అందిన వారం రోజుల్లోగా వాటిని పరిశీలించాలి. అదే సమయంలో హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ సంస్థలు యాజమాన్య హక్కులు సరిచూడాలి.

★ దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించేందుకు, దరఖాస్తుదారులపై వేధింపులు నిరోధించేందుకు సరైన క్రమం, పత్రాలతో అర్జీలు వచ్చేలా చూడాలి. మూడుసార్లు సరైనపత్రాలు లేకుండా, తప్పుడు సమాచారంతో దరఖాస్తులు వస్తే సంబంధిత అధికృత సాంకేతిక నిపుణుల లైసెన్సులు రద్దు చేస్తారు.

రాష్ట్రంలో మరో రెండు కార్పొరేషన్లు !

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణాలో మరో రెండు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటుపై ప్రభుత్వం భారీ ఎత్తున కసరత్తు చేస్తున్నది. ఇప్పటి వరకు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్, గ్రేడ్ 1మున్సిపాలిటీగా ఉన్న సిద్దిపేట మున్సిపాలిటీలను కార్పొరేషన్లుగా మార్చాలని ప్రభుత్వానికి భారీగా వినతులు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అలాగే ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీల చుట్టూర ఉన్న గ్రామ పంచాయితీలు, గ్రామాలను మున్సిపాలిటీలలో, నగర పంచాయితీలలో విలీనం చేసే కార్యక్రమంపై అధికారులు కసరత్తు కొనసాగిస్తున్నారు. దీంతో మున్సిపాలిటీల పరిధి విస్తరించబోతున్నది. అలాగే ప్రస్తుతం మేజర్ పంచాయితీలుగా కొనసాగుతున్న దాదాపు 40 పంచాయితీలను మున్సిపాలిటీగా, లేక నగర పంచాయితీగా ఏర్పాటు చేసేందుకు పురపాలకశాఖ అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారు. కొత్తగా నగర పంచాయతీల ఏర్పాటు, సమీప గ్రామాలను పట్టణాల్లో విలీనం చేయడం, గ్రామాల విలీనంతో మునిసిపాలిటీల స్థాయి పెంపు వంటి ప్రతిపాదనలపై చర్యలు ప్రారంభించారు. రాష్ట్రంలో కొత్తగా 40 మునిసిపాలిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ స్వభావం/ పట్టణానికి సమీపంలో ఉన్న గ్రామాలను సమీప మునిసిపాలిటీల్లో విలీనం చేయాలని కూడా ప్రభుత్వం సంకల్పించింది. నలభైతో సరిపెట్టకుండా వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా ఇంకా ఎక్కువే మునిసిపాలిటీలు/ నగర పంచాయతీలుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గ్రామాల విలీనం ద్వారా మునిసిపాలిటీల శ్రేణి కూడా పెరుగుతోంది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న మహబూబ్‌నగర్, సిద్దిపేట మునిసిపాలిటీలు సమీప గ్రామాల విలీనం ద్వారా కార్పొరేషన్‌లుగా మారనున్నాయి. మునిసిపాలిటీలుగా మార్చేందుకు గ్రామ పంచాయతీలను గుర్తించడం, పట్టణాల్లో సమీప గ్రామాలను విలీనం చేయడం కోసం ప్రతిపాదనలు ముమ్మరమయ్యాయి. ఈ వ్యవహారాన్ని కొన్ని గ్రామాల వారు వ్యతిరేకిస్తున్నారు.

కొత్త మునిపాలిటీ వ్యవహారం చూసేందుకు 9 మంది ప్రత్యేకాధికారులను ప్రభుత్వం కేటాయి ంచింది. వారంతా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి, ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. పలు పంచాయతీలు నగర పంచాయతీలుగా మారడం దాదాపు సిద్ధమైంది. కొన్నిచోట్ల విలీన ప్రతిపాదనలను స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. విలీనం, మునిసిపాలిటీగా మార్చే క్రమంలో ఐదు వందల గ్రామాలు పట్టణాల పరిధిలోకి చేరనున్నాయి.

ఏపీ ప్రభుత్వ మెడలు వంచుతాం

వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్ : కొత్త చట్టం తెస్తాను అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అగ్రిగోల్డ్‌డ బాధితుల బాసట కమిటీ చైర్మన్ లేళ్ల అప్పిరెడ్డి ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టం పేరుతో నిబంధనల పేరుతో కాలయాపన చేయొద్దని హితవు పలికారు. వెంటనే బాధితు లకు ఉపశమనం కలిగించే చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు పరిహారం చెల్లించేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలని అన్నారు. బాధితులు ఎవరూ మానసిక ఒత్తిడికి గురి కావొద్దని, ఆత్మహత్యలకు పాల్పడొద్దని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితుల తరపున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పోరాడటానికి సిద్ధంగా ఉన్నారని ధైర్యం చెప్పారు. ప్రభుత్వ మెడలు వంచి ప్రతి రూపాయిని తిరిగి బాధితులకు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

అన్నిజిల్లాల్లోనూ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ పర్యటిస్తుందని వెల్లడించారు. అగ్రిగోల్డ్ సమస్యపై వైఎస్ జగన్ స్పందించిన ప్రతిసారీ ప్రభుత్వంలో కదలిక వస్తోందని చెప్పారు.

వైఎస్ జగన్ అగ్రిగోల్డ్ సమస్యపై గళమెత్తిన ప్రతిసారీ కొత్త అంకాన్ని తెరమీదకు తెస్తున్నారని అన్నారు. చంద్రబాబు సర్కారు వల్ల అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.


శాసనసభపై టీడీపీ జెండా ఎగరేస్తాం

బస్తీ, బస్తీకి తెలుగుదేశం ప్రారంభం : ఎల్.రమణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రానున్న ఎన్నికల్లో శాసనసభపై తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. ఆదివారంనాడు హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో కలసి రాంనగర్ డివిజన్‌లోని శ్రీరాంనగర్‌లో ఆదివారం నాడు బస్తీ బస్తీ(ఇంటింటి)కి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక నల్లపోచమ్మ ఆలయంలో పూజల అనంతరం ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు ప్రత్యేకంగా హైటెక్‌సిటీని నిర్మించినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న సమయంలో ప్రతి నెలలో నగరంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేవారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత రాష్ట్ర సర్కార్ నగర ప్రజా సమస్యలను పక్కకుపెట్టిందని ఆరోపించారు. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని సైతం పరిష్కరించలేదని ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచేందుకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తామని చెప్పారని, అలాగే పెన్షన్లు, రేషన్‌కార్డులను ఇస్తామని చెప్పి గెలిచిన తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే నగరంలో ఇళ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్యనగరంగా తీర్చిదిద్దారని, టీఆర్‌ఎస్ సర్కార్ నగరాన్ని మురికినగరంగా మార్చేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ ముఖ్యమంత్రి నెరవేర్చడం లేదన్నారు. నిరుపేదలకు ఇళ్లు నిర్మించని సీఎం తన కోసం ప్రగతి భవన్‌నునిర్మించుకున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతిభవన్‌ను ప్రజా ఆస్పత్రిగా మారుస్తామని రమణ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే పేదల ప్రభుత్వం రావాలన్నారు. నిరుపేదలు, రైతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావుతో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు ఇ.పెద్దిరెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీ గరికపాటి మోహన్‌రావు, అరవింద్‌కుమార్‌గౌడ్ తదితరులు ప్రసంగిస్తూ టీఆర్‌ఎస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. నీరు, నిధులు, నియామకాల పేరుతో అమరుల త్యాగఫలంతో వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కుటుంబం దోచుకుంటున్నదని ఆరోపించారు.రాష్ట్రం సాధించి నాలుగేళ్లు అవుతున్నా నీళ్లు, నిధులు, నియామకాలు జరగలేదని ఆరోపించారు. సీఎం కుటుంబంలో మాత్రం నలుగురికి ఉద్యోగాలు వచ్చాయని వారు ధ్వజమెత్తారు. బస్తీ,బస్తీకి తెలుగుదేశం కార్యక్రమానికి వచ్చిన పార్టీ రాష్ట్ర నాయకులకు లంబాడీలు నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కేంద్ర సాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి



సింహాద్రిపురం,సూర్యప్రతినిధి: విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలకు సంబంధించి రాష్ట్రానికి న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టుకైనా వెళ్లేందుకు వెనుకాడబోనని చెబుతున్న సీఎం చంద్రబాబునాయుడు ముందు రాష్ట్రానికి కేంద్రం అందించిన సాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు పుష్పాల శ్రీనాథరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సూర్యప్రతినిధితో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఈ విషయంపై మాటకైనా చర్చించని చంద్రబాబు ఉన్నట్లుండి మాట్లాడటం చాలావిడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం సాయం చేయనిదే రాష్ట్రంలో నీరు–చెట్టు, ఇంటింటికి మరుగుదొడ్లు, ఉపాధి హామీ పథకం వంటి అభివృద్ధి పనులకు నిధులు ఎలావచ్చాయో తెలపాల న్నారు. ఒకరోజు కేంద్రాన్ని పొగడటం, మరొకరోజు అవసరమైన నిధులు విడుదల చేయాలంటూ నిరసన గళం విప్పడం బాబుకే చెల్లుతుందన్నారు. పోలవరం నా కళ అంటున్న బాబు ఆ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సాయం చేయకుంటే పూర్తి అవుతుందా? ఈ విషయాలపై ప్రజలకు శ్వేతపత్రాన్ని విడుదల చేసి స్పష్టం చేయాలన్నారు. మిత్ర పక్షంగా ఉంటూ ఇలాచేయడం ద్వారా ప్రజల్లో సానుభూతిని పొందాలనుకుంటే అది అవివేకమే అవుతుందని చెప్పారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
22 జనవరి 2018
8

రథ సప్తమికి పూర్తి కావచ్చిన ఏర్పాట్లు

తిరుమల, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తిరుమల శ్రీవారి ప్రధానమైన ఉత్సవా ల్లో ఒకటైన రథసప్తమి పర్వదినానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆయా విభాగాల అధికారులు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నారు. రేవు సూర్య జయంతి సందర్భంగా శ్రీ మలయప్ప స్వామి వారు దుయం 5.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సప్త వాహనాలపై దర్శనమిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచ 3 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి ఆర్జితసేవలు, విఐ పి బ్రేక్ దర్శనం, వయోవృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశారు. దివ్యదర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు యధావిధిగా ఉంటాయి. అలాగే భక్తులకు నిరంతరా యంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు, ఇందు కోసం 8 లక్షల తాగునీటి ప్యాకెట్లు, 1.5 లక్షల మజ్జిగ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకు న్నారు. వాహన సేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా 19 ఎల్ఇడి స్క్రీన్లు, ప్రత్యేకంగా పుష్పాలంకరణలు, 3000 మంది శ్రీవారి సేవకులు, 800 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు సేవలందించనున్నారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించేందుకు మాడ వీధుల్లో సీనియర్ అధికారులను నియమించనున్నారు. సూర్యప్రభ వాహన సేవల్లో ఎస్వీ బాలమందిరం, విద్యార్థులు ఆదిత్య హృదయం పారాయణం చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎస్వీబీసీలో వాహన సేవల ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ఈ నెల 25 నుంచి 28వ తేది వరకు ప్రోటోకాల్ ప్రముఖులకు మ్రాతమే విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి పరిమితం చేసింది.



పనిలో శ్రీమంతుడు...

అభివృద్ధిలో ఆదర్శమంతుడు

• మంత్రి శిద్ధా రాఘవరావు పని తీరు భేష్ • అభివృద్ధిలో 'ఏ ప్లస్ గ్రేడ్'ను సాధించిన మంత్రి శిద్ధా • జిల్లాలో 'ఏ ప్లస్' గ్రేడ్‌ను సొంతం చేసుకున్న దర్శి నియోజకవర్గం • జవాబుదారితనంతోనే ప్రజల మనస్సు గెలుసుకోగలం • పని చేయడం ఎంత ముఖ్యమో ప్రజలతో మమేకం అంతే ముఖ్యం • నేతల పని తీరు బాగుంటేనే ప్రజలకు ఆదరిస్తారు • నియోజవకర్గాల పూర్తి బాధ్యతలు స్థానిక శాసన సభ్యులదే • 2019 ఎన్నికల్లో 175 స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలి • 'వన్‌డే టిడిపి వర్క్‌షాపు'లో నియోజకవర్గాల గ్రేడ్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సూర్యప్రతినిధి : కష్టానికి తగిన ఫలితం లభించింది. దర్శి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పను లే ....మంత్రి శిద్ధా రాఘవరావు ప్రతిష్టను పెంచాయి. రూ 1700 కోట్లతో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో శశ్య స్యామలం చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు, పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విజయవంతం చేసి మంత్రి శిద్ధా అధిష్టానం మనస్సు దోచుకున్నాడు. మంత్రి పదవి వచ్చినప్పటి నుంచి పనిలో శ్రీమంతుడు, అభివృద్ధి లో ఆదర్శమంతుడుగా ప్రజా, ప్రభుత్వ మన్ననలు అందు కుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అరుదైన గౌవరం దక్కింది. ప్రజా నేతగా ప్రజల మన్ననలు అందుకు న్నారు. రాష్ట్రంలో స్థాయిలో అన్నీ నియోజకవర్గాల పని తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సర్వే నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అమ లు, పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై కోలమానం తో గ్రేడ్లు నిర్వహించారు. ఈ గ్రేడుల్లో జిల్లాలోనే దర్శి నియోజకవర్గం గ్రేడ్ ప్లెస్ రావడం మంత్రి శిద్ధా పని తీరు మరో సారి రుజువైయ్యింది. ఆదివారం అమరావతిలోని సీఎం నివాసం ప్రక్కనున్న గ్రీవెన్స్ సెల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన వడే టిడిపి వర్క్ షాపులో రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాల అభివృద్ధి తీరును గ్రేడ్ల రూపంలో ప్రకటించారు. జిల్లాకు సంబం ధించి దర్శి నియోజకవర్గం అభివృద్ధి ఏ ప్లెస్ సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఈ వర్క్ షాపులో ప్రధానంగా 8 అంశాలపై ప్రసంగిం చారు. ఇంటింటికి తెదేపా, జన్మభూమి కార్యక్రమం, ప్రజా



సమస్యల పరిష్కారం నియోజవర్గాల్లో పార్టీల పరిస్థితి, పలు అంశాలపై చర్చించారు. మూడున్నరేళ్ళ తర్వాత ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం చేపట్టామని, ప్రభు త్వం చేసిన పనులకు ప్రజలకు చూపుతున్న ఆదరణ గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతం కావడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ నేతలు రెండు విషయాలు గుర్తుపెట్టుకోవాని సూచించారు. జబాబీ దారితంగా ఉంటే ప్రజలకు చేరువ అవుతారని, అది లేకు ంటే ఎవ్వరి పాటికి వారు ఊళ్ళు తిరిగి వస్తారని, టెక్నాలజీ ని బాగా ఉపయోగిస్తున్నామని సీఎం తెలియజేశారు. అలా గే నియోజవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేదే పూర్తి బాధ్యత అని, మిగితా నేతలు ఎవ్వరు అధికారం చెలాయించకోడదని సీఎం పరోక్షంగా తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు గెలవాల్సిందేనని లేకుంటే మనలో లోపం ఉన్నట్లేనని సీఎం నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలని ఆదేశించారు.

ఈ వర్క్ షాపులో మంత్రి శిద్ధా రాఘవరావు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణ మూర్తి, వైపాలెం ఎమ్మెల్యే డేవిడ్ రాజు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమూల ఆశోక్‌రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొండేపి ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకర్, ఎమ్మెల్సీ పోతలు సునీత, మార్కాపురం ఇన్‌చార్జ్ కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు ఇన్‌చార్జ్ బీఎన్ విజయకుమార్, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జగన్‌కు తప్పిన ప్రమాదం



(చిత్తూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి): ప్రతిపక్ష నేత జగన్‌కు ప్రమాదం తప్పింది. శ్రీకాళహస్తిలో జరిగిన వైసీపీ బహిరంగ సభలో సభా వేదిక కూలి పోయింది. ఈ ప్రమాదంలో జగన్ సురక్షితంగా బయట పడ్డారు. పది మంది వైసీపీ కార్యకర్తలు గాయ పడ్డారు. వైసీపీ అధినేత జగన్ పాదయ్త్రా 67వ రోజు జగన్ చేరుకుంది. చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం చెర్లోపల్లి వద్ద జగన్ పాదయ్త్రా 900 కిలోమీటర్లుకు చేరుకుంది. ఈ సందర్భంగా జగన్ రావిమొక్కను నాటారు. నవంబర్ 6వ తేది నుంచి 'జగన్ ప్రజా సంకల్ప య్త్రా'కు శ్రీకారం చుట్టారు. కడప జిల్లా ఇడువులపాయ నుంచి శ్రీకాకుళం ఇచ్ఛాపురం వరకు పాదయ్త్రా కొనసాగుతోంది. సుమారు 3000 కిలోమీటర్లు జగన్ పాదయ్త్రా చేయనున్నారు. కడప, కర్నూలు, అనంతవురం జిల్లా మీదుగా కొనసాగిన పాదయ్త్రా ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో కొనసాగుతోంది.

ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు లేదు : మంత్రి గంటా



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని యధాతథంగా జరుగుతాయని మంత్రి గంటా శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు టెట్ పరీక్షలు జరుగు తాయని అన్నారు. పరీక్షల షెడ్యూల్ మారుతుందన్న వదంతులు నమ్మొద్దని మంత్రి అభ్యర్థులకు సూచించారు.

నేతలతో 8 అంశాలపై సీఎం చంద్రబాబు చర్చ



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆది వారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆధ్వర్యంలో ఒక్కరోజు టీడీపీ వర్క్‌షావు ప్రారంభమైంది. ఇక్కడ ప్రధానంగా 8 అంశాలపై సీఎం నేతలు, కార్యకర్తలను ఉద్దేశి ంచి మాట్లాడారు. ఇంటింటికి తెలుగుదేశం, జన్మభూమి కార్యక్రమం తీరు, నియోజక వర్గాలలో పార్టీ పరిస్థితి, పోలవరం పనుల తీరు, విభజన చట్టం హామీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, కులా లు, ప్రాంతాల మధ్య ప్రతిపక్షం చేస్తున్న కుట్రలు, పలు అంశాలపై నేతలతో చంద్రబాబు మాట్లాడుతున్నారు. రాష్ట్ర రాజధాని కోసం ఎంతమంది అడ్డు పడినా, 33 వేల ఎకరాలు రైతులు ఉదారంగా ఇచ్చారని, తనపై నమ్మకంతోనే చొరవచూపారని అన్నారు. మూడున్నరేళ్ల తర్వాత ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పెట్టామని, ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు చూవుతున్న ఆద రణ.. గుర్తింవుగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతం కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇక్కడ నేతలు రెండు విష యాలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జవాబుదారీ తనం ఉంటే బాధ్యతగా పని చేస్తారు, అది లేకపోతే ఎవరిపాటికి వాళ్లు ఆ ఊర్లు తిరిగి వచ్చేస్తారని అన్నారు. టెక్నాలజీని బాగా ఉపయోగిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారమార్గంగా ఆలోచిస్తున్నామని, అన్నీ ఆన్‌లైన్‌లో పెట్టామని, ఎక్కడికక్కడ సర్వీస్‌ను ఎస్టాబ్లిస్ చేశామని, ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్, ఇండివిడ్యువల్, కమ్యూనిటీ తదితరవన్నీ ఏర్పాటు చేసి నిరి?త సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని చంద్రబాబు పేర్కొ న్నారు. వర్క్‌షాప్ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆవేశపూరితంగా టీడీపీ వర్క్‌షాప్‌లో ఎంపీ అవంతి శ్రీనివాస్ ప్రసంగం



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆవేశపూరితంగా ప్రసంగిం చారు. చంద్రబాబును ఉద్దేశించి ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రే కాదు. 5 కోట్ల మంది కి ప్రతినిధి అని గుర్తుపెట్టుకోవాలని బాబు ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీకి 42 సార్లు వెళ్లొచ్చారు.. విభజన చట్టంలోని హామీలు ఒక్కటి కూడా అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ అన్నారు.. ఇంతవరకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోన్ కూడా అమలు కాలేదని అవంతి పేర్కొన్నారు. "మీకు సముద్రమంత సహ నం ఉంది. కానీ ప్రజలు అంతా గమనిస్తున్నారు. మీ అంత సహనం ప్రజలకు లేదు. అవసరమైనవ్పుడు తీర్పు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఏపీ ప్రజలు ప్రతిదానికి తెలంగాణ ప్రజల్లా ఆందోళన చేయరు. సమయం చూసి ఏపీ ప్రజ లు నిర్ణయం తీసుకుంటారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనైనా హామీలు అమలుకు నోచుకోవాలి" అని అవంతి శ్రీనివాస్ ఆవేశంగా ప్రసంగించారు. ఎంపీ అవంతి ప్రసంగానికి ఎమ్మెల్యేల హర్షధ్వానాల మధ్య అభినందనలు తెలిపారు.

ఉత్కంఠగా ఒంగోలు జాతి ఎడ్ల పందాలు


• తిలకించిన మంత్రులు శిద్ధా, పత్తిపాటి, ఆనందబాబు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి, కొమ్మలపాటి శ్రీధర్
• పశు పోషకులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత



వెలగపూడి, మేజర్‌న్యూస్ : చిలకలూరిపేటలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనలు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. 4వ రోజు అయిన ఆదివారం ఎడ్ల పోటీలను రాష్ట్ర మంత్రులు శిద్ధా రాఘవరావు, పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ తిలకించారు. ఒంగోలు జాతి ఎడ్లు ప్రదర్శన చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ ఒంగోలు ఎడ్లకు దేశంలోనే కాకుండా ప్రపంచ గుర్తింపు ఉందన్నారు. ఒంగోలు జాతి ఎద్దు అంటే రాజసానికి మారు పేరన్నారు. ఒంగోలు పశు వృద్ధి, పోషణకు ప్రభుత్వం అన్నీ విధాలుగా అందిస్తుందన్నారు. ఒంగోలు జాతి ఎడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఎడ్లజతల పశు పోషకులకు ప్రోత్సాహకంగా మంత్రులు, ఎమ్మెల్యేలు జా పికలను అందించజేశారు. ఈ ఎడ్ల ప్రదర్శను తిలకించేందుకు ప్రజలు అత్యధిక సంఖ్యలో విచ్చేసి వీక్షించారు.

వరల్డ్ ఎకనామిక్ సదస్సులో పాల్గొనున్న సీఎం

పర్యటనలో ఏపీ కుదుర్చుకోనున్న పలు ఎంఓయూలు



విజయవాడ, సూర్య బ్యూరో : వరల్డ్ ఎకనామిక్ సదస్సులో సదస్సులో భాగంగా మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ విదేశీ పర్యటనకు సిద్దమయ్యారు. సోమవారం నుంచి 25 వరకు సీఎం దావోస్‌లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి వరల్డ్ ఎకనామిక్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో వ్యవసాయం, ఔషధరంగం, సోలార్ ఎనర్జీ, ఐటీ, మౌలిక వసతులువంటి కీలక రంగాలకు సంబంధించిన ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వరుసగా నాలుగవ ఏడాది వరల్డ్ ఎకనామిక్ సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనున్నారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ సదస్సు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరవున ఇప్పటికే ఏపీ పారిశ్రామిక ప్రగతిరథం దావోస్‌లో పర్యటిస్తున్నారు. గత రెండేళ్లుగా దావోస్ పర్యటనలో భాగంగా ఏపీ ప్రభుత్వం అనేక కీలక పెట్టుబడులను తీసుకురాగలిగింది. ఈసారి వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో కీలకమైన ఉపన్యాసాల్లో ప్రధాన వక్తగా చంద్రబాబు ఉండబోతున్నారు. దీంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన గంటన్నరపాటు గడపనున్నారు. గతం కంటే భిన్నంగా ఈసారి వ్యవసాయం-భవిష్యత్తు, ఆహార భద్రత, గ్లోబల్ ఫండ్గ, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మాన్యుఫాక్చరింగ్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టనుంది. దావోస్‌కు వచ్చే పారిశ్రామిక వేత్తలను, వచ్చే నెలలో రాష్ట్రంలో జరబోయే సిఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు.

వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రారంభ సమావేశంలో సీఎం ప్రసంగం...

వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రారంభ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. తర్వాత క్రిస్టల్ అవార్డుల ప్రధాన వేడుకలో పాల్గొంటారు. అదేరోజు డీఐపీపీ ఏర్పాటు చేసే ఇండియా రిసెప్షన్‌కు హాజరవుతారు. రెండోరోజు ఏపీలాంజ్‌లో జరిగే ప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అదేరోజు మధ్యాహ్నం నుంచి స్థానిక ప్రముఖులు, అంతర్జాతీయ కంపెనీల సీఈవోలతో చంద్రబాబు వరుసగా సమావేశమవుతారు. రెండవ రోజునే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎపీ లాంజ్‌ను సందర్శిస్తారు. ఇండియా లాంజ్‌లో ఏపీ-జపాన్ భోజన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మూడోరోజు మధ్యాహ్నం 12 గంటలకు హోటల్ బెల్విడర్‌లో లంచ్ ఆన్ సమావేశం అవ్వనున్నారు. ఈ సందర్భంగా టెక్నాలజీస్ ఫర్ టుమారో అనే అంశంపై టెక్నాలజీలో వినూత్న ఆవిష్కర్తలతో చర్చాగోష్టిలో పాల్గొని మాట్లాడనున్నారు. ఆ తరువాత సీఐఐ సీఈవోలతో రౌండ్గ టేబుల్ సమావేశంలో ప్యానలిస్టుగా ముఖ్యమంత్రి పాల్గొంటారు. రాష్ట్రంలో ప్రకతి వ్యవసాయం కోసం చేపట్టిన చర్యలను, సాధించిన ప్రగతిపై చర్చిస్తారు. బహ్రెయిన్ పెట్రోలియం కంపెనీ ఛైర్మన్ షేక్ బిన్ ఖలీఫా అల్ ఖలీఫా ఏర్పాటు చేసిన డిన్నర్ సమావేశంలో సీఎం పాల్గొంటారు. నాలుగు రోజుల పర్యటనలో మొత్తం మూడు ఎంవోయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకోనుంది. ఫ్రాన్ హోఫర్, ఏపీఈడీబీ మధ్య ఒక అవగాహన ఒప్పందం, హిటాచీతో మరో ఎంవోయూ, జ్యూరిచ్‌తో సిస్టర్ సిటీ ఒప్పందం కుదుర్చుకోనుంది. ట్రాన్స్ ఫార్మింగ్ అగ్రికల్చర్, న్యూ అగ్రికల్చర్, టెక్నాలజీస్ ఆఫ్ టుమారో అనే అంశాలపై జరిగే సెషన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు




తిరుమల, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు ఆదివారం ఉదయం దర్శించుకున్నారు వీరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎ.కె.సిక్రి సుప్రభాతసేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోగా, ఆర్మి లేఫ్ట్ నజనర్ డిజిపి ఆర్.కె.ఆనంద్, ఇన్‌కంటాక్స్ డైరెక్టర్ జనరల్ నాగేశ్వరరావులు ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వీరికి వేదపండితులు ఆశీర్వచనం పలుకగా. టిటిడి అధికారులు తీర్ధప్రసాదాలను అందజేశారు.

ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాలని పిలుపు

సినీ నటుడు కత్తి మహేష్

హైదరాబాద్,సూర్యబ్యూరో: జనసేన అధినేతపై విమర్శనలు చేసిన కత్తి మహేష్, జనసేనకార్యకర్తలు కలిసిపోయినట్లుతెలుస్తుంది. తాజాగా జనసేన కార్య కర్తలు నీకు భాద్యాత లేదా ప్రత్యేక హోదా కోసం పోరాటం కోసం కలిసి రావాలని అని జనసేన కార్యకర్తలు ట్వీట్ చేయడం, దానికి కత్తి మహేష్ స్పందించి ప్రత్యేక హోదా కోసం పోరాటంకోసం సిద్దంగా ఉన్నానని తెలిపారు. ఒకరొకొకరు విమర్శలు చేసుకొని రాష్ట్రం ప్రత్యక హోదకోసం నడుంబిగించారు. సినీ విమర్శకుడు కత్తి మహేష్ ఇప్పుడు రాజకీయాల్లోకి ప్రవేశించబోతున్నారు. తాజాగా ఆయన చేసిన ట్వీట్ చూసినవారంతే ఇలాగే అనుకుంటున్నారు. నిన్నటి వరకు తన హక్కుల కోసమే పోరాడిన కత్తి మహేష్ ఇప్పుడు ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా మాత్రమే కాదు. అన్ని విభజన హామీల గురించి పోరాడాల్సిన సమయం వచ్చింది. ఇలాగే ఆలస్యం చేస్తే, వాటికి చట్టబద్ధత నశించే ప్రమాదం ఉంది. అని కత్తి మహేష్ ట్వీట్ చేశారు.

కత్తి మహేష్ చేసిన ఈ ట్వీట్‌పై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. మేము పోరాడుతున్నాము, నువ్వు కూడా రా నీకు బాధ్యత లేదా, రాష్ట్రాన్ని కాపాడుకునే హక్కు లేదా, నీ వ్యక్తిగత హక్కు కోసం పోరాడుతావు, నీలో పోరాట పటిమ చాలా గొప్పది. రా.. మాతో



కలిసిరా అని జనసేన కార్యకర్త ఒకరు కామెంట్ చేయగా పవన్ కళ్యాణ్ పిలుపుని అందుకుని వైజాగ్ వచ్చినవాళ్ళలో నేనూ ఉన్నాను. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. అంటూ కత్తి రిప్లయ్ ఇచ్చారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరూ కలిసి పోరాడి మన హక్కులను సాధించుకుందామని ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు కత్తి మహేష్ ట్వీట్‌ను స్వాగతిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

సుప్రభాత సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి



తిరుమల, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎ.కె.సిక్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం వేకువజామున నిర్వహించే సుప్రభాత సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకు న్నారు.

ఆలయంలోకి చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తికి తిరుమల జెఇఓ శ్రీనివాసరాజు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం పలుకగా, తిరుమల జెఇఓ శ్రీనివాసరాజు శ్రీవారి నూతన సంవత్సర క్యాలెండర్, డైరి, తీర్ధప్రసాదాలు అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక హక్కులను కాలరాస్తోంది

సూర్య జనరల్ బ్యూరో అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం వుద్యోగ ఉపాధ్యాయ కార్మిక హక్కులను కాలరాస్తుందని ఎమ్యెల్సి వెన్నపూస గోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. తమ హక్కులను కాలరాస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నోరు మెడపని స్థితి లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు లోని ఒక హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గోపాల్ రెడ్డి మాట్లాడారు. పదో పి ఆర్ సి కమిషన్నియామక విషయంలో సంఘాలు ప్రభుత్వానికి నోటీసు కూడా ఇవ్వ లేని స్థితిలో ఉన్నాయి. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సివిధ రూపాలి మభ్యపెడుతూ ఆర్థిక లోటు పివెలుతో ఉద్యో గుల పొత్తకొడుతుంది. నుఖ్యమంత్రి మన్త్రులు విలాసలతో అనుభవిస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముతో టిడిపి నేతలు విదేశీ పర్యటనలు చేస్తున్నారు. ఎన్ జి ఓ సంఘాలన్నీ ములనపడ్డాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్తితి లో లేవు. ఈ సంఘాలన్నీ ప్రభుత్వానికి చెక్క భజన చేస్తున్నాయి. ప్రభుత్వానికి భయపడే నాయకులు ఉద్యోగులకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగ సంఘాల పట్టుత్వం తగ్గింది. ఏన్ జి ఓ సంఘం నిర్వీర్యం కావడంతో వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఉద్యోగ సంఘాలు కనీసం ముఖ్యమంత్రి కి డీఏ. పెంచమని గాని బకాయిలు ఇవ్వమని గాని పి ఆర్ సి కమిషన్ నియమించమని ఏనాడైనా నోటీసులు ఇచ్చారా..అని ఆయన అన్నారు. ఆయా సమస్యలపై ఎవ్వుడైనా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేశారా..సెక్రెటరిట్ వద్ద ఉద్యమాలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. సంఘాల్లో ప్రశ్నించేవారు లేకపోవడంతో సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని ఆయన ఆందోళన



వ్యక్తంచేశారు. ఉద్యమాలు చేస్తే ప్రభుత్వం పై వత్తిడి తీసుకుని రావడానికి అవకాశం ఉంటుంది. దాని వల్ల డిమాండ్లు పరిష్కరించుకోవడానికి ఎంతో వెసులుబాటు కలుగుతుంది. ప్రభుత్వానికి భయపడే వాళ్లు సంఘాల్లో రావాల్సిన అవసరం లేదని ఆయన సలహా ఇచ్చారు. దుబారా ఖర్చు చేయడంలో చంద్రబాబు కు సాటి ఎవరు రారు..రాష్ట్ర విభజన అనంతరం ముఖ్యమంత్రి హుటాహుటిన ఏపీకి రావాల్సిన అవసరం లేదు. పదేళ్ళపాటు హైద్రాబాద్ ఉమ్మడి రాజధానిలో ఉండి ఏపీలో శాశ్వత భవనాలను నిర్మించుకునే అవకాశం ఉండేది. ఓటు కు నోటు కేసులో చంద్రబాబు భయపడి ఈ ప్రాంతానికి వచ్చి దుబారా ఖర్చులు చేస్తున్నారని ఆయన గుర్తు చెసారు. కదిలితే విమానాలు ఎక్కడం..విదేశి పర్యటనలు చేస్తూ కోట్ల రూపాయలను అనవసరంగా ఖర్చు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. పదో పి ఆర్ సి లో 43 శాతం ఇంక్రిమెంట్లు ఇచ్చామని ఈ ప్రభుత్వం గొప్పలుగా చెప్పుకుంటుంది. గతంలో నే ముఖ్యమంత్రి గా చేసిన రోశయ్య 39 శాతం ఇచ్చారన్న సంగతి మర్చిపోవద్దని ఆయన గుర్తు చేశారు. 49 శాతం సాధించేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఉద్యోగ సంఘాలు ఎవ్వుడు కూడా ఆర్జించే స్థాయిలో ఉండకూడదు. ఉద్యోగ సంఘాలు పోరాటంతోనే సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి 600 అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చాడు. ఏపీ లో ఏ ఒక్క హామీ అమలు జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. నుఖ్యంగా రుణ మాఫీ విషయంలో ఒక్క రైతు కూడా లాభపడలేదు. బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. దీన్ని ఎవరైనా రుజువు చేస్తే వల్ల కాళ్ళ కింద దూరి వెళతానని ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం ప్రతిదానికి అబద్దాలు చెప్పి ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక .పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు బి సాంబిరెడ్డి, ఉద్యోగ సాఫ మాజీ నేతలు ఆల్ ఫ్రెడ్గ, నాగరాజు, అంజిరెడ్డి బాలక ష్ణ రెడ్డి, ఎస్ వి సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బిజేపీ ఏపీకి ఏమిచ్చింది : సినీ నటుడు శివాజీ



విజయవాడ, సూర్య బ్యూరో : బిజేపీ నవ్యాంధ్రప్రదేశ్‌కు ఏమిచ్చిందో బీజేపీనేత పురంధేశ్వరి చెప్పాలని సినీనటుడు శివాజీ ప్రశ్నించారు. ఏపీని బిజేపీ దారుణంగా మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. వచ్చే మూడురాష్ట్రాల ఎన్నికల్లో బిజేపీని చావు దెబ్బకొట్టాలని పిలువునిచ్చారు. ఏపీకి జరిగిన అన్యాయంపై మాట్లాడే నేతే లేకుండా పోయారని, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు చేతులెత్తి మొక్కుతున్నానని, ఇప్పటికైనా అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ, ఎన్టీయే కూటమి నుంచి బయటకు రావాలన్నారు. ఏపీలో సినీ పరిశ్రమను అభివద్ధి చేయాలని, ప్రత్యేక హోదా ఇస్తే నవ్యాంధ్రప్రదేశ్‌లో 2019లో బీజేపీదే అధికారంలోకి వస్తుందని శివాజీ అన్నారు.

సూర్య
కలర్స్
LIFE IS A RAINBOW
మంగళవారం 21 అక్టోబరు 2014
సూర్య
హైదరాబాద్
సోమవారం
22 జనవరి 2018
9



వినూత్నంగా అమ్మకు వందనం



అమ్మ ఆశీస్సులు లేనిదే ఏ మంచి జరగదు. అమ్మను క్షోభ పెట్టిన వాడు అడుక్కుతింటాడు. పిల్లలకు పెద్దల ఆశీర్వాదాల్ని అందజేయాలనే సంకల్పంతో ఏపీ ప్రభుత్వం పాఠశాలల్లో అమ్మకు వందనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.మహిళా సాధికారితలో భాగంగా తల్లి ప్రాధాన్యతను బిడ్డలకు వివరించడం దీని ముఖ్యోద్దేశం. గత ఏడాది జాతీయ మహిళా పార్లమెంటు సమావేశాల్లో వచ్చిన ఆలోచనను అమలులోకి తెచ్చింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా తల్లి దీవెనలను పిల్లలు శాస్త్రోక్తంగా తీసుకునేలా రూపొందించారు. ఈ నెల 22న ఒకే రోజు విద్యార్థులందరి తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించి వారి నుంచి దీవెనలు అందించనున్నారు. అనంతరం గురువులతోనూ ఆశీర్వాదం ఇప్పిస్తారు. సనాతన సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన మన దేశంలో తల్లిని గౌరవించే సంస్కృతి విద్యార్థులకు బాల్యదశ నుంచే అలవాటు చేయాలని విద్యాశాఖ తలపించింది. తద్వారా మహిళలపై వేధింపులు, దాడులు ఉండవనే భావించింది. అభివృద్ధి చెందిన దేశాల్లో తల్లులను గౌరవించే సంప్రదాయం ఉంది. తద్వారా అక్కడ మహిళలకు సమాజంలో ఎంతో స్వేచ్ఛ ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. పిల్లలు తల్లుల కాళ్లు కడిగి వారి ఆశీర్వాదం తీసుకుంటారు. కుంకుమతో బిడ్డల నుదిటిపై తల్లులు తిలకం దిద్ది ఆశీర్వదిస్తారు. ఆయా మతాచారాలకు అనుగుణంగా తల్లుల ఆశీర్వాదం ఇప్పిస్తారు.

నేటి ఆధునిక సమాజంలో అమ్మ నిరాదరణకు గురవుతోంది. రెక్కలు వచ్చిన పక్షులు ఎగిరి పో యిన చందంగా వృద్ధాప్యంలో తల్లి దండ్రులను అక్కున చేర్చుకునే బిడ్డలే కరువయ్యారు. మానవ సంబంధాలు మరుగున పడిపోతున్నాయి. ప్రసవం అంటే తనకు మరో జన్మ అని తెలిసినప్పటికీ తన పంచ ప్రాణాలు ఒడ్డి బిడ్డకు ప్రాణం పోస్తుంది మాతృమూర్తి. అలాంటి తల్లి విలువను గుర్తించని కొందరు బిడ్డలు వృద్ధాప్యంలో అవస్థలు పడుతున్న తమ తల్లులను ఊరిలో చెట్ల కింద, శిథిలమైన పాకల్లోనే వదిలేస్తూ మానవ జాతి తల దించుకునేలా చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో నేటి బాలలకు మాతృమూర్తుల విలువజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. విద్యార్థి దశలోనే అమ్మ విలువను తెలియజెప్పేందుకు ప్రభుత్వం అమ్మకు వందనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 22న విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తోంది. రాష్ట్రచరిత్రలో ఎన్నడూ లేని విధంగా చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఎందరికో స్ఫూర్తి కానుంది.



మాతృమూర్తి విలువను తెలిపేందుకు ప్రత్యేక కార్యక్రమంగా అన్నిప్రభుత్వ, జిల్లా పరిషత్, పురపాలక, ద్రవ్యసహాయక ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఇప్పటికే అందరు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు అందాయి. మహిళలను దేవతలుగా పూజించే మన సంస్కృతిని ఆధు నిక పోకడలు, పాశ్చాత్య విధానాలు మలినం చేస్తున్నాయి. ఫలితంగా ప్రస్తుత సమాజంలో మహిళలంటే చులకన భావం ఏర్పడుతోంది. వారి సహన శీలత, దాన గుణం, నేర్పరితనం గురించి తెలియని విద్యార్థి లోకం కూడా అదే భావనతో పెరిగితే భవిష్యత్తులో మహిళలపై గౌరవం మరింత దిగజారే ప్రమాదం ఉందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అమ్మకు వందనం పేరిట చిన్నారుల్లో స్ఫూర్తిని నింపే మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. ఈకార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తూ, ఖర్చుల నిమిత్తం పాఠశాలకు ఒక్కో పాఠశా లకు రూ.2,500 చొప్పున నిధులు ప్రధానోపాధ్యాయుల ఖాతాకు జమ చేశారు కూడా..

స్ఫూర్తి పొందిందిలా....

సీఎం చంద్రబాబు గతంలో ఇండోనేషియా, ఫిన్లాండ్ దేశాల పర్యటనకు వెళ్లినపుడు అక్కడి విద్యార్థులు యేటా ఓ రోజున విద్యార్థులు తమ తల్లులకు పాద పూజ చేస్తారనే విషయంగురించి తెలుసుకున్నారు. కుటుంబ బంధాలే మృగ్యమవుతున్న ఈ రోజులలో మానవ సంబంధాలు మెరుగుపరచడానికి ఇలాంటి కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిసి ఆశ్చర్యపోయారు. ఈ తరహా కార్యక్రమం తల్లిని అధికంగా గౌరవించే మన దేశంలో లేక పోవటంతో విస్తు పోయారు చంద్రబాబు నాయుడు గుర్తించారు. ఈ విధానాన్ని మనరాష్ట్రంలోనూ అమలు చేయాలని నిర్ణయించారు. ఇదే విషయాన్ని గతేడాది ఫిబ్రవరిలో అమరావతిలో జరిగిన మహిళా పార్లమెంట్‌లోనూ ఆయన ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ 10నఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ కార్యక్రమానికి అమ్మకు వందనంగా నామకరణం చేసింది. అమ్మ పేరును ఆమె మనకోసం, మన జాతి భవిష్యత్ కోసం నిర్వహి స్తున్న కార్యక్రమంగా అమ్మంటే దేవుడికే జన్మనిచ్చిన వ్యక్తిగా మరింతగా తొలి దశ లోనే విద్యార్థులకు తెలిసేలా నిర్ణయం తీసు కుంది. అమ్మకు వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వ తపనకు అర్థం చేకూరడంతోపాటు సామాజిక పరమార్థం కూడా తీరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కార్యక్రమ నిర్వహణ ఇలా...

22న పాఠశాలలో విద్యార్థుల తల్లులను ఆహ్వానించి వారి పిల్లలతో పాదపూజ చేయిస్తారు. తల్లి ప్రాధాన్యాన్ని తెలియజేసే పాటలు, నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తల్లి గొప్పతనంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి అదే రోజు సాయంత్రం బహుమతులు ప్రదానం చేస్తారు. ప్రతి తరగతిలో విశేష ప్రతిభకనబరిచిన విద్యార్థుల మాతృమూర్తులను ప్రత్యేకంగా సన్మానిస్తారు. వారి నుంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన సూచనలు తీసుకుంటారు.

అమ్మ విలువ ఎంతో...

సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అన్ని వర్గాలు ఆలోచించాలి. తల్లి దండ్రులు లింగ వివక్ష చూపరాదు. ఆధునిక సమాజంలో బాలికలపై అత్యాచారాలు, దాడులు జరగకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే విద్యార్థుల్లో ఆడవారిపై గౌరవ భావాన్ని పెంపొం దించాలి. అమ్మ విలువ, ఆమె త్యాగాన్ని ఎవరూ మరిచిపోకూడదు. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నిత్య విద్యార్థి...

ప్రతి ఒక్కరి జీవితంలో మొదటి గురువు అమ్మే. పిల్లలు నిత్యం తల్లిని ఆరాధిస్తూ తండ్రిని అనుకరిస్తూ ఉంటారు. తొలి పలుకు అమ్మే. అందుకే పెద్దలు తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నారు. ఈ నలుగురిలో మొదటిస్థానం అమ్మదే. వినాయకుడు తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణ చేసి విశ్వమంతటిని చుట్టిసినట్టు. ఇంట్లో తల్లి పాదాలకు మొక్కి ఆమె దీవెనలు తీసుకుంటే ఎంతటి కార్యమైనా సిద్ధిస్తుందంటారు పెద్దలు. పిల్లలు, క్రమశిక్షణ, బుద్ధులు నేర్పే బాధ్యతలన్నీ అమ్మవే. విద్యార్థి విజయం వెనుక అమ్మ ప్రణాళిక అనిర్వచనీయం. తొలిపలుకులో బాసటై జీవిత గమనంలో నావయై నడిపిస్తుంది అమ్మ. అందుకే అమ్మ మరపురాని చిరకాల నేస్తం అనటంలో సందేహం ఉండదెవ్వరికీ...

ఆ రోజు ఏం చేస్తారంటే ...

- విద్యార్థులంతా అమ్మ పాదాలు కడిగి.. పూలు, అక్షింతలతో పాద పూజ చేస్తారు.
- అమ్మా.. నాకు జన్మనిచ్చినందుకు కృతజ్ఞతలు అంటూ తల్లి ఆశీర్వాదం తీసుకుంటారు.
- అమ్మ గురించి, అమ్మ గొప్పతనం గురించి, ఆమె స్థానం గురించి ఉపాధ్యాయులు పిల్లలకు అర్థమయ్యేలా వివరిస్తారు.
- అమ్మ అంశంపై పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులంతా కార్యక్రమానికి హాజరవుతారు.
- ప్రతి విద్యార్థి తల్లినీ పాఠశాలకు ఆహ్వానిస్తారు.
- అమ్మ గొప్పతనం గురించి, ఆమెను గౌరవించుకోవాల్సిన ఆవశ్యకతను వక్తలు వివరిస్తారు. కుటుంబ నిర్వహణలో అమ్మ పాత్రపై ప్రసంగాలు ఉంటాయి.

సర్వం సిద్ధం చేసిన సర్వశిక్షా అభయాన్

ఈ నెల 22 వ తేదీ వసంత పంచమి సందర్భంగా జిల్లా లోని అన్ని యాజమాన్యాలలోని ఉన్నత పాఠశాలల్లో అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభయాన్ నిర్ణయించింది. 22న ఉదయం విద్యార్థులకు అమ్మ గొప్పతనంపై వక్తృత్వ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మాతృమూర్తులకు వసంత పంచమి సందర్భంగా జరిగే కార్యక్రమానికి హాజరు కావలసినదిగా వర్తమానం పంపారు. ఈ రోజు మధ్యాహ్నం అన్ని పాఠశాలలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనే తల్లులు అందరికి వారి పిల్లలచే పాదాభిషేకం, పాదాభివందనాలు అందుకోనున్నారు. అలాగే వివిధ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థుల తల్లులను సన్మానించేందుకు ఏర్పాటు చేసారు. అలాగే అమ్మ గొప్పతనం తెలిపే విజయ గాథలు విద్యార్థులకు అర్థమయ్యేలే, పాటలను అందిచే ఏర్పాట్లు పూర్తయ్యాయి, ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని, అమ్మ విలువలను విద్యార్థులందరికీ తెలియ జేయడానికి ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయముతో కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రతి ఉన్నత పాఠశాలలకు రూ.2,500 చొప్పున ప్రభుత్వం ద్వారా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి చెందిన చిత్రాలు (ఫోటోలు) కార్యక్రమానంతరం విద్యాశాఖాధికారి మరియు సర్వ శిక్షా అభియాన్ కార్యాలయానికి మెయిల్ ద్వారా తప్పనిసరిగా ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది.

నిరసనలూ ఉన్నాయి....

అమ్మకు వందనం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి జరిగిందని, ఆ రోజు గానీ, మహిళా జయంతి రోజున గానీ నిర్వహిస్తే బాగుంటుందని ఉపాధ్యాయ వర్గాలు సూచిస్తున్నాయి. సంక్రాంతి సెలవుల తరువాత పాఠశాలలు 22న పునఃప్రారంభమైనపుడు విద్యార్థులు తక్కువ సంఖ్యలో పాఠశాలలకు వస్తారని అందువల్ల జనవరి కాకుండా ఈ కార్యక్రమ నిర్వహణకు మరో తేదీని పునరాలోచించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ఏది ఏమైనా ఇది అభినందనలందిచే కార్యక్రమం.





అమ్మకు...ప్రేమతో....

ప్రియమైన అమ్మా...

నేను నీ కడుపులో
అంకురించిన తక్షణమే
నువ్వు ఒక తల్లిలా
పరిణామం చెందావు

నీ బొజ్జనే ఊయలగా మార్చావు
ప్రేగుతో ఆహారం అందించావు
నా కదలికలను ఆస్వాదించావు
తంతున్నానని ఆనందించావు
నీ అందాన్ని ఆనందాన్ని పక్కన పెట్టి
నాకు జన్మనిస్తూ
నువ్వు పునర్జన్మ నెత్తావు

నీ రక్తాన్ని స్తన్యంగా మార్చావు
నాకు ఊహతెలిసే వరకూ
నీ ఒడినే ఒక గుడిగా మలిచావు
నువ్వు కరుగుతూ నన్ను వెలిగించావు
నన్ను పెంచుతూ నువ్వు
సంక్షిప్తమయ్యావు

నవ్వులను దోసిళ్లతో పట్టి తాగించావు
దుఃఖం నా దరి చేరకుండా
గోడలా నిలిచావు
నా ద్వారా
నా విజయాల ద్వారా
నువ్వు బహిర్గతమవుతుంటావు

నా ప్రతిభలో
నా సాధనలో
నీవు అంతర్లీనంగా దాగుంటావు

దేవుడు అసలు ఎలా ఉంటాడో
అన్న ప్రశ్న
నాలో తలెత్తకుండా
నీ రూపంలో
చూపించావు

ఎన్ని జన్మలెత్తినా నీ ఋణం తీరదని
తెలిసి, తరువాతి జన్మలోనైనా నీకు
అమ్మని అవ్వాలనుకుంటున్నాను

అమ్మా...నా కడుపులో
బిడ్డగా నువ్వు పుట్టమ్మా..
నాకు నీ ఋణం తీర్చుకునే
అవకాశం దయచేసి ఇవ్వమ్మా..

-గంజాం భ్రమరాంబ
9949932918



అమరజీవి అక్కినేని

మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు మనకు దూరమై అప్పుడే నాలుగేళ్లయింది. జనవరి 22, 2014న తుదిశ్వాస విడిచిన ఆయన ఎప్పటికీ తెలుగువారి హృదయాలలో చిరంజీవి. అక్కినేని అభినయ పాఠశాల.. అనుభవాల కళాశాల.. నవరసాల పానశాల.. ఏడు దశాబ్దాలకు పైగానే తెలుగు సినీ సీమఏలిన ఆయన అభినయానికి అనుభవానికి మధ్యవారధి. తెలుగు సినిమాకి నడక, నడత నేర్పింది 'ఏఎన్నార్'. హీరోయిజానికి, సాంఘిక సినిమాకి సరికొత్త నిర్వచనం చెప్పింది 'అక్కినేని'. అంతేకాదు చిత్ర పరిశ్రమకు దిశానిర్దేశం చేసింది కూడా ఆయనే. తెలుగునాట 'అక్కినేని' అందగాడుగా సుప్రసిద్ధుడు. తెలుగు సినిమా వినీలాకాశంలో 'అక్కినేని' వంటి 'ప్రేమాభిషేకం' చేయించుకున్న నటుడు లేనే లేడు. ఇంకా కాలేజీ కుర్రాడిగానే అనిపించే మానసికోల్లాసం ఆయన సొంతం. తెలుగు తెర మీద ఈ 'దేవదాసు' వెంట పడని పార్వతి లేదు. అవార్డులు కూడా అలాగే ఆయన్ను వరిస్తూ వచ్చాయని చెప్పవచ్చు. మూడు పద్మాలను కైవసం చేసుకున్న ముచ్చటైన నటదిగ్గజం 'అక్కినేని'. ఆయన నట ప్రస్థానం, ఆయన ప్రస్తావన ఒక పెద్ద గ్రంథమే అవుతుంది.




నవ్య నవలానాయకుడిగా వాటిల్లో కూడా శృంగారాత్మక పాత్రలను అమోఘంగా పోషించి శభాష్ అనిపించిన నటుడిగా 'ఎఎన్నార్' తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు. ప్రేమ భగ్నమై... రెండు వేళ్ల మధ్య నలిగే సిగరెట్టు, మరో చేత్తో మందుగ్లాసు, చుట్టూ పొగలు, మనసులో ప్రేమగుబులు... ఈ తరహా పాత్రలు పోషించడంలో 'ఎఎన్నార్'కి సపరేటు డిగ్రీలున్నాయి. సాంఘిక కథా చిత్రాల నాయకుడిగా ఆయన విశేష నటన కనబరిచారు. సామాన్య మానవుడికి చెందిన అన్ని కోణాలు దాదావు ఆయన తెరమీద ఆవిష్కరించి నటనంటే నాగేశ్వర్రావే అనిపించేశాడు. ఆయన అభినయానికి కొలమానాలుగా పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ ఆయన్ను వరించి తరించాయి. వుట్టగానే వువ్వుపరిమళిస్తుందంటారు. అలా అక్కినేని వుట్టగానే అభినయం ఆనంద తాండవం చేసింది.

బాల్యం నుంచీ నాటకాలమీద మక్కువతో చదువుని లెక్కచేయకుండా సినీ రంగ ప్రవేశం చేశారు. 1924 సెప్టెంబరు 20న కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా, వెంకటరాఘువావురంలో జన్మించిన నాగేశ్వరరావు, 1941లో తెలుగు సినిమా పరిశ్రమలో అడుగుపెట్టాడు. తొలి చిత్రం 'ధర్మపత్ని'. నవరస నాయకుడిగా పేరు



పొందిన 'అక్కినేని' నటనలోకి అడుగుపెట్టిన నాటి వయసు పదిహేడేళ్లే. తొమ్మిదో ఏట నటనకు శ్రీకారం చుట్టి దాదావు ఏడున్నర దశాబ్దాల కాలం పాటు అలుపెరగక పరుగులు తీసిన నటవిభూషణుడు. ఆయన నటించిన ఆఖరి చిత్రం 'మనం'. తన ఆఖరి ఊపిరి వరకూ అభినయాన్నే ఊపిరిగా చేసుకున్నారు 'అక్కినేని'.

ఎన్నో చిత్రాలు, ఎన్నెన్నో వైవిధ్యభరితమైన పాత్రలు. ఇంకెన్నో ప్రయోగాత్మక పాత్రలు. మరెన్నో మరిచిపోలేని పాత్రలు. వేరెవరికీ సాధ్యంకాని ఎన్నో సాంఘిక పాత్రలకు జీవం పోసి తన సత్తా చాటుకున్నారు. తెలుగుతెర వెంబడి వెనక్కు నడిస్తే... 'అక్కినేని' ఎన్నో పౌరాణిక, చారిత్రక, సాంఘిక పాత్రల్లో తళుకులీనుతూ కనిపిస్తారు. 'మాయాబజార్', 'తెనాలి రామకృష్ణ', 'కాళిదాసు', 'దేవదాసు', 'మిస్సమ్మ', 'డాక్టర్ చక్రవర్తి', 'అర్ధాంగి', 'మూగమనసులు', 'దసరా బుల్లోడు', 'ప్రేమనగర్', 'ప్రేమాభిషేకం' వంటి చిత్రాలు ఆయన నటనకు నిలువుటద్దాలై వెలుగులు చిమ్మడం తెలుస్తుంది. దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన 'ప్రేమాభిషేకం' కేవలం ప్రేమకు మాత్రమే కాదు.. తెలుగు తెరకు కలెక్షన్ల పట్టాభిషేకం చేయించి నభూతో... అనిపించింది ఇంకా ఎవరూ మరవనేలేదు. ఈ సినిమా ఒక్క హైదరాబాద్‌లోనే 533రోజులు ఆడగా, వరుసగా ఏడాది పాటు ఆడిన తెలుగు సినిమాగానూ నిలవడం అక్కినేని స్టామినా ఏమిటో చెప్పక చెబుతుంది. ఆయన్నే పనిగట్టుకుని ఎందుకిన్నేసి పద్మలు వరించాయో స్పష్టం చేస్తుంది.



'అక్కినేని' ఆనాటికి పెద్ద స్టార్ నటుడయినా, సాటి స్టార్ నటులతో ఎన్నో చిత్రాలను చేశారు. అయితే 'అక్కినేని' ఎంతమందితో నటించినా ఎన్టీఆర్‌తో ఆయన అనుబంధమే వేరు. ఇద్దరు ఒకరికొకరు పోటీపడుతూ నటిస్తున్నా సరే, సినిమా వేరు, జీవితం వేరు అని చాటిచెప్పారు ఆ ఇద్దరు దిగ్గజాలు. ముఖ్యంగా ఎన్టీఆర్‌తో ఎఎన్నార్ 15 చిత్రాలు చేసి రికార్డు సృష్టించారు. అందులో 'మిస్సమ్మ', 'గుండమ్మ కథ', 'మాయాబజార్', వంటి సూపర్ డూపర్ హిట్లు అనేకం. ఆనాడు ఎఎన్నార్‌తో సమానంగా పోటీ పడుతున్న మరో మహానటుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ ఒక పక్క శ్రీరామ, శ్రీకృష్ణ వంటి పాత్రలతో ప్రేక్షక జనుల పాలిట దేవదేవుడిగా వెలిగిపోతుంటే... మదిలో ప్రేక్షకులనే దైవంగా భావించి... ఎందరో భక్త శిఖామణుల పాత్రలను పోషించి పోటీని రసవత్తరం చేశాడు ఎఎన్నార్. అలా తెరమీది పోటీని తెలివిగా అధిగమించిన ఘనపాటి అక్కినేని.

'అక్కినేని' అంటే అవార్డుల నిలయం. బిరుదుల మయం. సన్మానాలు, సత్కారాలు, గౌరవ డాక్టరేట్లు ఎన్నో ఎన్నెన్నో... వాటన్నిటికోసం ఆయన ప్రత్యేకించి ఒక బిల్డింగ్‌నే కేటాయించుకున్నారు 'అక్కినేని'. తెరమీద నటించుకుంటూ పోతుంటే తెర బయట అవార్డులు వరించుకుంటూ వచ్చాయి. అసలే ఒక పక్క సూపర్ హిట్ సినిమా షీల్డులు. వాటి మధ్య ఆయన యశస్సుకు... మరింత వన్నె తెచ్చే ఈ బిరుదులు అవార్డులూ. నటనలో బహుదూరం నటించిన ఈ బాటసారిని అవార్డులూ రివార్డులూ ఏరీ కోరి రావడానికి విజయ రహస్యం ఏమిటి. అవి అక్కినేనిని మాత్రమే ఎందుకు వెతుక్కుంటూ వచ్చేవి. ఆయన నటజీవితాన్ని మరి కాస్త పరిశీలించుకుంటూ వెళ్తే కానీ ఈ ప్రశ్నలకు సమాధానం దొరకదు.



971లో 'అక్కినేని' 'పద్మశ్రీ' అవార్డును పొందారు. అక్కడి నుంచీ ఆయన నటన అవార్డుల పంట పండిస్తూ వస్తోందని చెప్పాలి. 1980లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డునిచ్చి.. సత్కరించింది. 88-89 వరుస సంవత్సరాల్లో సాహితీ సాంస్కృతిక సంస్థ తెనాలి వారిచే విశిష్ట వ్యక్తి అవార్డు, కిన్నెర్ ఆర్ట్స్ థియేటర్స్, హైదరాబాద్ వారిచే రాజ్ కపూర్ స్మారక అవార్డు వచ్చాయి. 1988లో భారత ప్రభుత్వం ఇచ్చే పద్మభూషణ్ అవార్డు ఆయన్ను వరించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారి, కాళిదాస్ సమ్మాన్, తమిళనాడు గవర్నమెంటుచే అన్నా అవార్డునూ చేజిక్కించుకుని తనలోని నటనా ప్రతిభకు భాషాబేధాల్లేవని నిరూపించాడు. అంతేనా దాదాసాహెబ్ అవార్డు, ఎన్టీఆర్ జాతీయ అవార్డులను కూడా సొంతం చేసుకుని అదరహో అక్కినేని అనిపించాడు. నటసామ్రాట్, మహానటుడు వంటి బిరుదులుతోపాటు కళాప్రపూర్ణ వంటి గౌరవ డాక్టరేట్లను సైతం దక్కించుకుని ఇతర నటులెవరికీ అందనంత ఎత్తులకు ఎదిగారు అక్కినేని.

అక్కినేని అంటే ఓ నట శిఖరం. తెరమీద అలుపెరుగక చివరి వరకూ నటిస్తునే ఉన్న ఓ సంపూర్ణ నటతత్త్వం. అభినయాన్ని తన ఇంటిపేరు చేసుకొని లెక్కకు మించిన పాత్రలతో దాదావు ఏడున్నర దశాబ్దాల సుదీర్ఘ కాలం పాటు తెలుగు చిత్రసీమకు సేవ చేసిన 'అక్కినేని' నిజంగా ధన్యజీవి. తనకు క్యాన్సర్ వ్యాధి సోకిందని, దానిని ధైర్యంగా ఎదుర్కొంటానని స్వయంగా ప్రకటించిన ధీశాలి అక్కినేని. మరణం ఆయన్ని తెలుగు వారికి భౌతికంగా మాత్రమే దూరం చేయగలిగింది.

ఒకటి సెట్‌లో ఉండగానే ఇంకోటి సెట్ చేసుకుంటున్నారు

ఇంతకుముందు వరకు మన టాప్ హీరోలు ఒక సినిమా రిలీజ్ అయ్యేంతవరకు నెక్స్ట్ సినిమా గురించి ఆలోచించేవారు కాదు. కానీ ఇప్పుడు హీరోలెక్కువైపోయి.. దర్శకులు తక్కువైపోయిన పరిస్థితులు ఉన్నందున ఒక సినిమా సెట్‌లో ఉండగానే ఇంకోటి సెట్ చేసేసుకుంటున్నారు. ఒక సినిమా ఇంకా సెట్స్‌లో ఉండగానే ఇంకొకటి కూడా సెట్స్ పైకి వచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఎన్టీఆర్ బయోపిక్‌లో నటించనున్న బాలకృష్ణ ఈ చిత్రం షూటింగ్ మొదలయ్యే లోవు మరో చిత్రం చేసేందుకు పచ్చ జెండా ఊపారు. ఓ యువ దర్శకుడు తెరకెక్కించే ఈ చిత్రాన్ని ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మించనుంది. అంతే కాదు.. ఈ రెండు సినిమాలతోపాటు బోయపాటి దర్శకత్వంలోనూ నటించేందుకు బాలయ్య సమ్మతి తెలిపారన్న విషయం తెలిసిందే.

నాగార్జున కూడా అంతే. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో నటిస్తున్ననాగార్జున.. నానితో కలిసి శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో సినిమా చేసేందుకు సంతకం చేయనున్నారు. అలాగే తమిళ హీరో ధనుష్‌తో కలిసి ఓ ద్విభాషా చిత్రం చేసేందుకు నాగార్జున ఆసక్తి చూపిస్తున్నారని వార్తలొస్తున్నాయి.

గత కొంతకాలంగా నింపాదిగా సినిమాలు చేసుకుంటూ వస్తున్నా వెంకీ కూడా.. ఇప్పుడు స్పీడు పెంచుతున్నాడు. తేజ దర్శకత్వంలో 'ఆట నాదే.. వేట నాదే' సినిమా చేస్తున్న వెంకీ.. త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వెలువడింది.

మహేష్ బాబు కూడా అంతే. 'స్పైడర్, బ్రహ్మోత్సవం' చిత్రాలు నిరాశ పరచడంతో.. 'భరత్ అనే నేను' చిత్రం చేస్తూనే.. వంశీ పైడిపల్లి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.






త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా త్వరలో సెట్స్ పైకి వెళ్లనుండగా.. రాజమౌళి దర్శకత్వంలో రామ్ చరణ్‌తో కలిసి నటించే సినిమా సిద్ధమవుతున్నారు.

అయిదేళ్లపాటు 'బాహుబలి'కి అంకితమైపోయిన ప్రభాస్ కూడా.. 'సాహో' ఇంకా సెట్స్ పై ఉండగానే గోపీకృష్ణ బ్యానర్‌లో సినిమా చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నాడు.

'జిల్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయిన రాధాకృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని వినికిడి.


2017లో సినిమా లేకుండా చేసుకున్న రామ్ చరణ్ ఇక ముందు అటువంటి పరిస్థితి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 'రంగస్థలం' సెట్స్‌పై ఉండగానే బోయపాటి సినిమాని ముందుకు తెచ్చిన రామ్ చరణ్.. ఎన్టీఆర్ తో కలిసి రాజమౌళి దర్శకత్వంలో ఓ సినిమా చేసేందుకు రంగం సిద్ధం చేసుకోవడం తెలిసిందే.

చందు మొండేటి దర్శకత్వంలో నాగచైతన్య నటిస్తున్న 'సవ్యసాచి' షూటింగ్ లో ఉండగానే.. మారుతి దర్శకత్వంలో నాగ చైతన్య నటిస్తున్న సినిమా కూడా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల ప్రారంభించుకుంది.






రణబీర్‌కి బైబై అందుకే చెప్పిందట!



మరో మూడు రోజుల్లో తను టైటిల్ పాత్ర పోషించిన 'పద్మావత్' విడుదల కానుండగా.. రణబీర్‌తో తన ప్రేమాయణం ఎందుకు బెడిసి కొట్టిందో మీడియాతో పంచుకొంది దీపికా పదుకొణె. తానేమో రణబీరే సర్వస్వంగా భావించి బతుకుతుంటే.. రణబీర్ మాత్రం తన ఇష్టానుసారం తిరుగుతుండేవాడని.. వేరేవాళ్లతో తిరుగున్నందుకు కలిగే బాధ కంటే, తనను నిర్లక్ష్యం చేస్తున్నందుకు ఎక్కువ బాధ అనిపించేది దీపికా చెప్పుకొచ్చింది. తాను డిప్రెషన్‌కి గురి కావడం వెనుక గల కారణాల్లో రణబీర్ వ్యవహారశైలి కూడా ఒకటని ఆమె వివరించింది. అయితే రణబీర్ మాత్రం దీపికా తనపై చేసిన ఆరోపణలు తోసివుచ్చాడు. దీపిక డిప్రెషన్‌కు లొనయ్యిందనే విషయం మీడియా ద్వారానే తనకు తెలిసిందని రణబీర్ చెబుతున్నాడు. ఏది ఏమైనా గతించిన ప్రేమాయణం గురించి చర్చించుకోవడం కూడా ఈ మాజీ ప్రేమికులకు మంచి ప్రచారం తెచ్చిపెడుతోంది. రణబీర్‌ని వదిలేశాక దీపికా రణవీర్‌తో దీపిక సహా జీవనం చేస్తుండడం తెలిసిందే!

నమితను అమితంగా ఆకట్టుకున్న అతగాడెవరు?



సొంతం సినిమాతో తెలుగు తెర అరంగేట్రం చేసిన నమిత వెంటనే విక్టరీ వెంకటేష్‌తో జెమినీ సినిమాలో నటించింది. అయితే ఆ రెండు సినిమాలూ అనుకున్నంత స్థాయిలో విజయాలుగా నిలవకపోవడంతో ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు. ఆ తర్వాత తమిళ సినిమాలపై దృష్టి పెట్టి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ సమయంలో తెలుగు స్టార్ హీరో ప్రభాస్‌తో కలిసి బిల్లా సినిమాలో నటించింది. ఆ సమయంలోనే ప్రభాస్ ప్రవర్తన నమితకు చాలా నచ్చిందట. అప్పట్నుంచి ప్రభాస్ అంటే ఆమెకు చాలా ఇష్టమట. ఈ విషయాలను ఓ ఇంటర్వ్యూలో నమిత పంచుకుంది. 'ప్రభాస్‌కు స్టార్ హీరోననే గర్వం ఉండదు. ఎంత ఎదిగినా ఒదిగి ఉంటారు. నేను ఆయనతో కలిసి 'బిల్లా' సినిమాలో నటించాను. ఆ సినిమా షూటింగ్ మలేసియాలో జరిగింది. అక్కడకు షూటింగ్ సిబ్బంది చాలా తక్కువ మంది మాత్రమే వచ్చారు. దాంతో వారికి ప్రభాస్ సహాయం చేసేవారు. కెమేరాలు, లైట్లు మోసేవారు, అవసరమైనవుడు అందించేవారు. ఓ పెద్ద హీరో అలా చేయడం నాకు ఆశ్చర్యంగా అనిపించింది. అసలు గర్వం లేని హీరో ప్రభాస్. అలాంటి మనిషిని ఎవరైనా ఇష్టపడతార'ని నమిత చెప్పింది.

దిల్ ధడక్.. ధడక్



అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు గడించుకున్న శ్రీదేవి కూతురు జాన్వీ పరిచయ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మరాఠీలో సంచలన విజయం సాధించిన 'సైరాత్' చిత్రానికి హిందీ రీమేక్‌గా 'ధడక్' పేరు రూపొందుతున్న ఈ చిత్రం జులై 20న విడుదల కానుంది. కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్‌కి విపరీతమైన స్పందన వస్తోంది. శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇషాన్ ఖత్తర్ హీరో. జాన్వీతో పాటు ఇషాన్‌కు కూడా ఇది పరిచయ చిత్రం కావడం విశేషం!

సూర్య
హైదరాబాద్
సోమవారం 22
జనవరి 2018
11





స్వచ్ఛతపై చిన్నారి సందేశం : ప్రధాని మోడీని ఆకట్టుకుంది

న్యూఢిల్లీ : ఓ కాశ్మీరి చిన్నారి ప్రధాని నరేంద్ర మోడీ దృష్టిని ఆకర్షించింది. ఆ చిన్నారికి సంబంధించిన వీడియోను మోడీ తన ట్విటర్ ద్వారా పోస్టు చేశారు. ప్రకృతి అందాలకు నెలవు జమ్ము కాశ్మీర్. అక్కడికి వెళ్లే పర్యాటకులు తప్పకుండా దాల్ సరస్సును సందర్శిస్తారు. అందులో బోటింగ్ చేస్తూ ప్రకృతి అందాలను వీక్షిస్తారు. అటువంటి అందమైన సరస్సు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. ఆ సరస్సును శుభ్రం చేసేందుకు ఈ చిన్నారి నడుం బిగించింది. ప్రతి రోజు చిన్నారి తన తండ్రితో కలసి ఓ చిన్న పడవలో వెళ్లి సరస్సులోని చెత్తను తొలగించేందుకు కృషి చేస్తోంది. దీనికి సంబంధించిన వీడియోను మోడీ ట్విటర్‌లో పోస్టు చేశారు. 'అందమైన సరస్సుల్లో దాల్ లేక్ ఒకటి. అటువంటిది ఇప్పుడు కాలుష్యం బారిన పడింది. దాన్ని శుభ్రం చేయాల్సిన బాధ్యత మనపైనే ఉంది. మీరు కూడా నాతో చేతులు కలిపి సరసు శుభ్రం చేసేందుకు సహాయపడండి. ఈ అందమైన సరసు కాలుష్యం బారిన పడకుండా కాపాడుకుందాం' అని తన ముద్దు ముద్దు మాటలతో చిన్నారి ఈ వీడియో ద్వారా సందేశం ఇస్తోంది. ఈ వీడియోను మోడీ ట్విటర్‌లో షేర్ చేస్తూ చిన్నారి చేస్తున్న పనిని మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నెటిజన్లు చిన్నారిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'వయసులో చిన్నదైనా చాలా గొప్పగా ఆలోచించింది. ఈ చిన్నారిని చూసి చాలా నేర్చుకోవాలి. పాపను చూస్తుంటే గర్వంగా ఉంది. ఇటువంటి చిన్నారులు నేటి సమాజానికి ఉపాధ్యాయులుగా మారుతున్నారు. చిన్నారిని స్ఫూర్తిగా తీసుకొని అందరూ ఇదే విధంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి' అని నెటిజన్లు ట్వీట్లు పెడుతున్నారు.

ఆర్‌ఎస్‌ఎస్‌లో తీవ్ర కలకలం

తొగాడియా తొలగింపా?

- ఎన్‌కౌంటర్ కుట్ర జరుగుతోందని గత సోమవారం మీడియా ముందుకు వచ్చిన ప్రవీణ్ తొగాడియా
- ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్పీ, బీజేపీలో కలకలం
- నష్టనివారణ చర్యలకు పూనుకున్న ఆర్‌ఎస్‌ఎస్



న్యూఢిల్లీ : తనను ఎన్‌కౌంటర్ చేసేందుకు కుట్ర జరిగిందని వీహెచ్పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా గత సోమవారం మీడియా ముందుకు వచ్చి కన్నీటిపర్యంతమైన సంగతి తెలిసిందే. ఆయన ఆరోపణల అనంతరం సంఘ్ పరివార్‌లో వాటిపై పెద్ద చర్చ జరిగింది. అనంతరం ఆయనను అడ్డు తొలగించుకోవాల్సిన అవసరం ఎవరికి ఉంది అంటూ ఆర్‌ఎస్ఎస్ వర్గాల్లో చర్చ నడిచింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, సంపూర్ణ గోవధ నిషేధం అంశాల్లో మోడీ నిరాసక్తంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో మోడీ విఫలమయ్యారని విమర్శలు చేసిన తొగాడియా ఒక పుస్తకాన్ని రాస్తున్నారని, అది దాదాపు పూర్తి కావచ్చిందని, అందులో మోడీ ప్రతిష్ఠను దెబ్బ తీసే అంశాలు ఉన్నాయని వార్తలు వినిపించాయి. ఆ పుస్తకంలో రామ జన్మభూమి ఉద్యమం ద్వారా బీజేపీ ఏ విధంగా రాజకీయ లబ్ధి పొందిందీ, ఏయే నాయకులు ఏ విధంగా లాభపడిందీ మొదలైన అంశాలను ఆయన సవివరంగా పొందుపరిచినట్టు అంతర్గత సమాచారం. ఆ పుస్తకం విడుదలైతే 2019 ఎన్నికల్లో బీజేపీపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రవీణ్ తొగాడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని, నష్టనివారణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు ఆర్‌ఎస్‌ఎస్ ఢిల్లీ, నాగ్‌పూర్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయనపై కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ విషయాలేవీ అధికారికంగా బహిర్గతం కానప్పటికీ, ఒకటి రెండు రోజుల్లో దానికి సంబంధించిన నిర్ణయం వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.

'ప్రవీణ్ తొగాడియాను పదవి నుంచి తొలగిస్తాం'

విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) మార్గదర్శక మండలి సీనియర్ సభ్యుడు స్వామి చిన్మయానంద సంచలన వ్యాఖ్యలు చేశారు. వీహెచ్‌పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్ష పదవి నుంచి ప్రవీణ్ తొగాడియాను తొలగిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపైనా, రాజస్థాన్ ప్రభుత్వంపైనా విమర్శలు చేసినందుకు ఈ చర్య తీసుకుంటామన్నారు. ఆయన క్రమశిక్షణను ఉల్లంఘించారన్నారు. అయితే, సంత్ సమ్మేళన్‌లో పాల్గొన్న కొందరు నేతలు ప్రవీణ్ తొగాడియాకు మద్దతుగా మాట్లాడారు. మరో వైపు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) కూడా ప్రవీణ్ తొగాడియాపై చర్యకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రవీణ్ తొగాడియా ఇటీవల కొన్ని గంటల పాటు అదృశ్యమై, ఓ ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ఆసుపత్రిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఎన్‌కౌంటర్‌లో చంపేందుకు కుట్ర జరుగుతున్నట్లు సమాచారం అందుతోందని చెప్పారు.

కార్ల అద్దాలపై ఢిల్లీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కార్ల అద్దాలపై సోలార్ కంట్రోల్ బ్లాక్ ఫిలిం ల వాడకానికి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. నాలుగు చక్రాల వాహనాల విండ్ స్క్రీన్లు, సైడ్ గ్లాస్‌లపై వీటి వాడకాన్ని నిషేధించేందుకు అనుమతిస్తున్న చట్టాన్ని రద్దు చేసేందుకు నిరాకరించింది. విశాల ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిబంధనలను అమలు చేస్తున్నారని పేర్కొం ది. పిటిషనర్ విపుల్ గంభీర్ (30) తన వాదనలో తనను అతి నీల లోహిత కిరణాల వల్ల రుగ్మత బాధిస్తోందని కోర్టుకు తెలిపారు. తాను తన కారుకు సోలార్ కంట్రోల్ బ్లాక్ ఫిలింను వాడినందుకు తనపై అధికారులు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అందుకు కూడా ఢిల్లీ హైకోర్టు అంగీకరించలేదు. ఇటువంటి అరుదైన రుగ్మతల బాధితులకు ఉపశమనం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని పేర్కొంది. కార్ల అద్దాలు, విండ్ స్క్రీన్లపై సోలార్ కంట్రోల్ బ్లాక్ ఫిలింలను వాడడాన్ని నిషేధిస్తున్న నిబంధనల అమలు వెనుక ప్రజా ప్రయోజనం ఇమిడి ఉందని, అందువల్ల ఈ విషయంలో తాము జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ చందర్ శేఖర్ ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది.

బాలుడి కిడ్నాప్ కన్నకొడుకులా పెంపకం



బీజింగ్ : పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం లేదంటారు. అందుకేనేమో ఓ తల్లి తాను చేసిన తప్పును సరిదిద్దుకుందామని భావించినా అందుకు తగ్గ పరిస్థితులు అనుకూలించడం లేదు. అసలు విషయంలోకి వెళితే, చైనా సౌత్ వెస్ట్ సిచువాన్ ప్రావిన్స్‌లోని నాన్‌చంగ్ ప్రాంతానికి చెందిన హిజియాపింగ్ (48) అనే మహిళ 1992లో ఏడాది వయసు ఉన్న ఓ బాలుడిని కిడ్నాప్ చేసింది. 26 ఏళ్లుగా అతడిని సొంత కొడుకులా పెంచి పెద్ద చేసింది. అయితే, ఇటీవల ఒక టీవీ డాక్యుమెంటరీలో వెలువడిన కథనం ఆమెలో పశ్చాత్తాపానికి దారి తీసింది. 50 ఏళ్లుగా ఓ వృద్ధురాలు తప్పిపోయిన తన కుమారుడి కోసం వెతుకుతున్నట్లు ఆ డాక్యుమెంటరీలో ప్రసారం కావడంతో జియాపింగ్ తన నేరాన్ని ఒప్పుకుంది. కిడ్నాప్ చేసిన విషయాన్ని తన కొడుకుతో చెప్పినా అతడు నమ్మలేదు. దీంతో చేసేది లేక జియాపింగ్ స్థానిక అధికారుల వద్ద తన తప్పిదాన్ని ఒప్పుకుంది. గత ఆగస్ట్ నుంచీ పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నా ఆ యువకుడి అసలు తల్లిదండ్రుల వివరాలేవీ దొరకలేదు. ఇదే విషయాన్ని జియాపింగ్ అక్కడి మీడియా వద్ద ప్రస్తావిస్తూ, 'గతంలో నాకు ఇద్దరు పిల్లలు పుట్టినప్పుడే చనిపోయారు. ఇదే విషయాన్ని స్థానిక గ్రామ పెద్దల వద్ద ప్రస్తావించగా ఎవరినైనా దత్తత తీసుకొని పెంచుకోమని చెప్పారు. అలా 1992లో తప్పుడు ధ్రువపత్రాలతో చాంగ్‌కింగ్ ప్రాంతంలో ఆయాగా చేరి మూడు రోజుల తరువాత ఏడాది వయసు ఉన్న బాలుడిని కిడ్నాప్ చేశాను. తిరిగి స్వగ్రామానికి తీసుకువచ్చి లియూ జింక్సిన్‌గా ఆ బాలుడి పేరు మార్చి సొంత కొడుకులా పెంచుకున్నాను. 1995లో నాకు కుమార్తె పుట్టిన తరువాత ఆ బాలుడిని తిరిగి తల్లిదండ్రులకు ఇచ్చేయాలని అనుకున్నా కానీ జైలులో వేస్తారని భయపడి ఎవరికీ చెప్పలేదు' అని వివరించారు. ఈ విషయంపై చైనా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చా కార్యక్రమాలు జరగగా జియాపింగ్ చేసిన తప్పునకు శిక్ష పడుతుందని అంటున్నారు. అయితే, లియూ జింక్సిన్ మాట్లాడుతూ, జియాపింగ్ తనను ఎప్పుడూ వేరుగా చూడలేదని తన సొంత తల్లిలానే పెంచిందని చెబుతున్నాడు. ఆమెను కూడా తాను సొంత తల్లిలానే భావిస్తున్నాని మీడియా వద్ద తెలిపాడు. తన అసలు తల్లిదండ్రులు దొరికినా దొరకపోయినా తనకెలాంటి బాధా లేదని పెంపుడు తల్లిపై తనకు ఉన్న ప్రేమను తెలియజేశాడు. పోలీసులు ఈ కేసు విచారణలో భాగంగా చైనాలో తప్పిపోయిన వారి డేటాబేస్‌లో లియూ వివరాలు పొందుపరచినా వారికెలాంటి ఆధారాలూ దొరకలేదు. కాగా 1992లో చాంగ్‌కింగ్‌లోనూ ఎలాంటి మిస్సింగ్ కేసులు నమోదు కాకపోవడంతో పోలీసులకు ఈ కేసు చిక్కుముడిలా తయారైంది.

ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

- 17 మంది సజీవ దహనం
- ప్లాస్టిక్ కంపెనీలో చెలరేగిన మంటలు
- మృతులలో 10 మంది మహిళలు
- షాక్‌కు గురైన ప్రధాని మోడీ, సీఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీలోని పారిశ్రామికవాడలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 17 మంది సజీవ దహనమయ్యారు. బవానా ప్రాంతంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఓ ప్లాస్టిక్ పరిశ్రమ గోదాంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. తొలి అంతస్తులో 13 మంది, కింది అంతస్తులో మరి నలుగురు మృతి చెందారు. మృతులు 17 మందిలో పది మంది మహిళలు ఉన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. 20 అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేశాయి. మూడంతస్తుల ఈ భవనంలో తొలుత కింది ఫ్లోర్‌లో మంటలు అంటుకున్నాయి. అగ్నికీలలు వేగంగా వ్యాపించడంతో పై అంతస్తులో ఉన్న కొందరు కార్మికులు పై నుంచి కిందికి దూకేయడంతో ప్రాణాలతో బయటపడ్డారు. అయితే, మహిళలు, ఇంకొందరు చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి మనోజ్ జైన్ అనే వ్యక్తిని, మరి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్టు డీసీపీ (రోహిణి) రజనీష్ గుప్తా తెలిపారు. విషయం తెలిసిన ప్రధాని నరేంద్ర మోడీ షాక్ అయ్యారు. బాధి త కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన అన్నారు. కేంద్ర వైద్య శాఖ మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ ఆసుపత్రులను సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్టు ఢిల్లీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సత్యేందర్ జైన్ తెలిపారు.

ఇక పురుషులకు కు.ని. మాత్రలు వచ్చేస్తున్నాయ్

- అతి త్వరలో పురుషుల కోసం కుటుంబ నియంత్రణ మాత్రలు
- ఆఫ్రికాలోని రెండు మొక్కల్లో లభ్యమయ్యే విషంతో తయారీ
- ఎలుకల్లో నిర్వహించిన ప్రయోగం విజయవంతం



న్యూఢిల్లీ : ఇప్పటి వరకు స్త్రీలకు మాత్రమే పరిమితమైన గర్భనిరోధక సాధనలు ఇప్పుడు పురుషుల కోసం కూడా వచ్చేస్తున్నాయి. పురుషుల కోసం కొత్తగా కుటుంబ నియంత్రణ మాత్రల తయారీకి మార్గం సుగమమైంది. ఆఫ్రికాలో కనిపించే అకోకాంతెర షింపెరి, స్ట్రాఫాంతస్ గ్రాటస్ అనే రెండు మొక్కల్లో లభ్యమయ్యే వొవాబైన్ అనే విషపదార్థం ద్వారా పురుషుల కోసం కుటుంబ నియంత్రణ ట్యాబ్లెట్లు తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ మొక్కల్లోని విషాన్ని అతి కొద్ది మోతాదులో ఉపయోగించడం ద్వారా ఈ మాత్రలను తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం శాస్త్రవేత్తలు గుర్తించిన మొక్కల్లోని రసాన్ని ఆఫ్రికా అడవుల్లో వేటకు వెళ్లే వారు తమ బాణాలకు పూసి జంతువులను వేటాడుతుంటారు. జంతువు శరీరానికి బాణం తగిలిన మరుక్షణం అందులోని విషం పని చేసి ప్రాణాలు తీస్తుంది. అయితే, ఈ విష పదార్థాన్ని చాలా అత్యల్ప స్థాయిలో వాడడం ద్వారా ప్రయోజనం పొందవచ్చని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పురుషుల్లోని శుక్ర కణాలను ఇది అచేతన పరుస్తుందని గుర్తించారు. ఎలుకలపై చేసిన ప్రయోగాలు విజయవంతం కావడంతో ఇకపై పురుషుల కోసం మాత్రల రూపంలో అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. విషపూరితమైన వొవాబైన్‌కు కొన్ని మాంసకృత్తులు జోడించడం ద్వారా ఎలుకల్లో చేసిన ప్రయోగం విజయవంతమైనట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. ఎలుకలోని వీర్య కణాలు బలహీన పడి స్త్రీ అండాశయం వైపు పరుగులు తీయలేకపోయాయని వివరించారు.


కాబూల్‌లో ఉగ్రవాదుల బీభత్సకాండ

- హెూటల్‌లో విధ్వంసం
- అతిథుల హాహాకారాలు: 35 మంది మృతి
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ప్రపంచ ప్రఖ్యాత ఇంటర్ కాంటినెంటల్ హెూటల్‌లో ఉగ్ర దాడి
- ఎదురుకాల్పుల్లో ఓ ఉగ్రవాది హతం
- తుపాకులు, రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో విరుచుకుపడిన ముష్కరులు
- ఇంకా ముగ్గురు హెూటల్‌లోనే



కాబూల్ : ఉగ్రవాదులు మరోసారి చెలరేగిపోయారు. కాబూల్‌లోని లగ్జరీ హోటల్ ఇంటర్ కాంటినెంటల్‌లో శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఉగ్రవాదులు విధ్వంసం సృష్టించారు. హోటల్‌లోకి ప్రవేశించిన నలుగురు ఉగ్రవాదులు అత్యాధునిక ఆయుధాలు, రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడి చేశారు. హోటల్ మొత్తాన్ని తమ అధీనంలోకి తీసుకుని యథేచ్ఛగా కాల్పులు జరిపారు. కాల్పుల్లో పలువురు మృతి చెందగా, మరి కొందరిని బందీలుగా పట్టుకున్నారు. హోటల్‌లోని కొన్ని అంతస్తులకు నిప్పు పెట్టారు. నాలుగో అంతస్తులో ఉన్న కిచెన్ తగలబడింది. హోటల్‌లోని అతిథులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. రక్షించాలంటూ ఆర్తనాదాలు చేశారు. కాల్పుల్లో 35 మంది మృతి చెందినట్టు తెలుస్తోంది. అయితే, మృతుల సంఖ్య భారీగానే ఉండే అవకాశం ఉంది. సమాచారం అందుకున్న ఆఫ్ఘనిస్తాన్ ప్రత్యేక భద్రతా దళాలు హోటల్‌కు చేరుకుని ఎదురు కాల్పులు ప్రారంభించాయి. వారి కాల్పుల్లో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. మరి ముగ్గురు ఇంకా హోటల్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య హోరాహోరీ కాల్పులు జరుగుతున్నట్టు ఆఫ్ఘనిస్తాన్ అంతర్గత భద్రతా శాఖ అధికార ప్రతినిధి నజబ్ డానిష్ తెలిపారు. ఉగ్రవాదులు హోటల్‌లోకి ప్రవేశించిన రెండు గంటల తరువాత కూడా కాల్పుల శబ్దం వినిపించినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఉగ్రవాదులు హోటల్‌లోకి ఎలా ప్రవేశించారో తెలియదు కానీ, అన్ని వైపుల నుంచి కాల్పులు జరిపినట్టు ప్రాణాలతో బయటపడిన మేనేజర్ అహ్మద్ హారిస్ నయాబ్ తెలిపారు. ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌కు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు ఉంది. అత్యాధునిక హంగులతో ఉండే ఈ హోటల్ ఇంద్ర భవనాన్ని తలపిస్తుంది. కాబూల్‌లోని రెండు ప్రముఖ హోటళ్లలో ఇది ఒకటి. ఆఫ్ఘాన్‌లోనే అతి పెద్దది. 1969లో ప్రభుత్వమే ఈ హోటల్‌ను ప్రారంభించింది. ఇందులో 200 గదులు, నాలుగు రెస్టారెంట్లు ఉన్నాయి. విదేశీ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వీవీఐపీలు బస చేసే ఈ హోటల్‌కు ఎప్పుడూ కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. 2011లో ఈ హోటల్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 21 మంది మరణించారు. తాజా ఘటనలో మృతుల సంఖ్య భారీగానే ఉండే అవకాశం ఉంది.

ఉగ్రవాదుల చెరలోని 153 మందికి విముక్తి



కాబూల్ : ఆఫ్ఘనిస్తాన్ రాజధాని నగరం కాబూల్‌లో ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌పై దాడి చేసిన ఉగ్రవాదులందరినీ మట్టుబెట్టారు. ఆఫ్ఘనిస్తాన్ హోమ్ మంత్రిత్వశాఖ ప్రకటించిన వివరాల ప్రకారం ఈ దాడిలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒక విదేశీయుడు. 12 గంటల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు హోమ్ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి నజీబ్ డానిష్ చెప్పారు. ఈ హోటల్‌లో బందీలుగా ఉన్న 153 మందిని నిర్బంధం నుంచి విముక్తి చేసినట్లు చెప్పారు. వీరిలో 40 మందికి పైగా విదేశీయులు ఉన్నట్లు మంత్రి తెలిపారు.

రజనీ, కమల్ పొలిటికల్ ఎంట్రీపై కెప్టెన్ కామెంట్




చెన్నై : రజనీకాంత్, కమల్‌హాసన్ రాజకీయ ప్రవేశంపై డీఎండీకె అధ్యక్షుడు, నటుడు కెప్టెన్ విజయ్‌కాంత్ స్పందించారు. వీరిద్దరి కంటే రాజకీయాల్లో తానే సీనియర్ అని చెప్పారు. రజనీ, కమల్ తన కంటే జూనియర్లని అని వ్యాఖ్యానించారు. వీరిద్దరితో కలసి పోటీ చేయబోమని సూచనప్రాయంగా వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో డీఎండీకె ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. తమిళుల దేవత ఆండాళ్ అమ్మవారిపై కవి, సినీ గేయ రచయిత వైరముత్తు చేసిన వ్యాఖ్యలను విజయ్‌కాంత్ ఖండించారు. వైరముత్తుకు వ్యతిరేకంగా జీయర్ల పోరాటానికి మద్దతు తెలిపారు. కాగా, ఒక పత్రికలో ఆండాళ్ అమ్మవారి గురించి రాసిన వైరముత్తు ఆమెను 'దేవదాసి'తో పోల్చారు. దీంతో హిందూ సంఘాలు ఆయనపై మండిపడ్డాయి. తన వ్యాఖ్యలకు వైరముత్తు క్షమాపణ చెప్పినప్పటికీ నిరసనలు ఆగలేదు. వైరముత్తు నాలుక కోస్తే రూ. 10 కోట్లు బహుమతిగా ఇస్తానని బీజేపీ తమిళనాడు ఉపాధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ప్రకటించడం సంచలనం రేపింది.

బతికితే చాలని గన్స్ వదిలేసి పోలీసులు పరార్



కొలంబో : సాధారణంగా పోలీసులు దొంగలను తరుముతుంటారు. అప్పుడప్పుడు దొంగలే పోలీసులను తరుముతున్నట్లు కొన్ని సినిమాల్లో చూస్తుంటాం. అయితే, శ్రీలంకలో మాత్రం ఈ రెండు రకాల సంఘటనలు కాకుండా భిన్నమైన ఉదంతం చోటు చేసుకుంది. పోలీసులకు ఏనుగులు చుక్కలు చూపించాయి. గంజాయి తోటను గుర్తించిన పోలీసులు దాని లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తుండగా పెద్ద పెద్ద ఏనుగులు వారికి తారస పడ్డాయి. అవి చూసిందే తడవుగా వారి వైపు మెల్లగా రావడం మొదలుపెట్టాయి. కాసేపట్లో వాటి వేగం పెంచడంతో చచ్చాం దేవుడో అనుకొని తమ తుపాకులను సైతం అక్కడ పడేసి పరుగులు తీయడం పోలీసుల వంతైంది. అనూహ్యంగా ఏనుగులు దాడికి దిగడంతో కానిస్టేబుళ్లు వారి తుపాకులను వదిలేసి పరుగులు పెట్టి తమ ప్రాణాలు రక్షించుకున్నారు అని ఓ పోలీసు అధికారి మీడియాకు చెప్పారు.

'పద్మావత్' ప్రదర్శించి తీరుతాం



భోపాల్ : వివాదాస్పద చారిత్రక చిత్రం 'పద్మావత్'ను విడుదల చేసి తీరుతామని మధ్య ప్రదేశ్‌లో థియేటర్ యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 'పద్మావత్' సినిమాపై నిషేధం విధించి సుప్రీం ఉత్తర్వులపై అప్పీల్ చేయాలని మధ్య ప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నా థియేటర్ యజమానులు మాత్రం వెనక్కి తగ్గలేదు. మధ్య ప్రదేశ్‌లో ఈ నెల 25న 150కి పైగా థియేటర్లలో సినిమాను ప్రదర్శించనున్నామని తెలియజేస్తూ, దీనికి తగిన భద్రత కల్పించాలని థియేటర్ల యజమానులు, పంపిణీదారులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుంచి అదనపు భద్రత కోరాలని కూడా సినిమా థియేటర్ యజమానుల సంఘం నిర్ణయించింది. దీనికి సంబంధించి సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, డీజీపీ రిషికుమార్ శుక్లాలను థియేటర్ యజమానుల అసోసియేషన్ త్వరలోనే కలవనుంది. మరో వైపు సినిమా విడుదలను నిరసిస్తూ తీవ్ర ఆందోళనలు చేపట్టిన రాజ్‌పుత్ కర్ణి సేన 'పద్మావత్'ను ప్రదర్శిస్తే థియేటర్లను ధ్వంసం చేస్తామని హెచ్చరించిన విషయం తెలిసిందే.

శత్రు దేశానికి ఉత్తర కొరియా అందగత్తెల సైన్యం



సియోల్ : వరుస అణు క్షిపణి ప్రయోగాలతో ప్రపంచాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంటే అదేదో మరో క్షిపణి ప్రయోగం అనుకునేరు! అలాంటిదేమీ కాదు. త్వరలో తమ శత్రుదేశం దక్షిణ కొరియాలో జరిగే శీతాకాల ఒలింపిక్స్‌కు ఒక అందగత్తెల సైన్యం బృందాన్ని పంపనున్నారు. వీరు తుపాకులేమీ పట్టుకోరు సుమా! ఎందుకంటే వీరంతా ఉల్లాసినులు మరి! ఈ అందగత్తెల బృందాన్ని ఇంగ్లీష్‌లో 'ఆర్మీ ఆఫ్ బ్యూటీస్' అంటున్నారు. ఉత్తర కొరియా అథ్లెట్లతో పాటూ ఈ బృందాన్నీ దక్షిణ కొరియాకు పంపనున్నారు. తమ దేశం గురించి మీడియాలో విపరీత ప్రచారం రావాలనే ఉద్దేశంతోనే ఈ బృందాన్ని శత్రు దేశానికి పంపుతున్నట్టు సమాచారం. సైనిక దుస్తుల తరహాలో డిజైన్ చేసిన దుస్తులు ధరించిన 230 మంది నృత్యాలు చేస్తారు. పాటలు పాడతారు. నినాదాలు చేస్తారు. 'ఉత్తర కొరియా క్రీడాకారులు అక్కడ పతకాలు గెలిచే అవకాశమే లేదు. వారు క్రీడలకు ఇస్తున్న విలువ కన్నా ప్రచార ఆదుర్దాయే ఎక్కువగా కనిపిస్తోంది' అని వరల్డ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ నార్త్ కొరియా స్టడీస్ నూతన అధ్యక్షుడు అహ్న్ చాన్ ఇల్ తెలిపారు. ప్రపంచంలో మరే దేశమైనా ఒలింపిక్స్‌కు అలాంటి ఉల్లాసినులను పంపుతుందా ఒక్క ఉత్తర కొరియా తప్ప? అని ఆయన అన్నారు. కిమ్ జొంగ్ ఉన్ చేస్తున్న ఈ ప్రయోగంతో ఫలితాలు ఎలా ఉంటాయో మరి!

రష్యా, చైనాలతో యుద్ధానికి సన్నద్ధంగా ఉండండి

వాషింగ్టన్ : రష్యా, చైనా నుంచి వరుసగా బెదిరింపులు వస్తున్నాయని అమెరికా రక్షణ శాఖ మంత్రి జిమ్ మట్టిస్ తెలిపారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి సన్నద్ధంగా ఉండాలని తమ బలగాలకు ఆదేశాలు జారీ చేశారు. అమెరికా సైనిక సామర్థ్యంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికీ అమెరికా సైన్యం బలమైనదేనని, గగనతలం, ఉపరితలం, అంతరిక్షం, సైబర్ స్పేస్‌లలో మన ఆధిపత్యం ఉందని, అయితే నానాటికీ అది కొంచెం తగ్గుతూ వస్తోందని చెప్పారు. గత కొన్నేళ్లుగా సైన్యానికి సరైన బడ్జెట్ కేటాయింపులు జరగని కారణంగా యుఎస్ ఆర్మీ ఇబ్బందులు పడుతున్నట్లుగా ట్రంప్ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. సైనిక శక్తిని మరోసారి పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరో వైపు, కొత్త రక్షణ వ్యూహాలను సిద్ధం చేసే పనిలో పెంటగాన్ ఉంది.

స్విట్జర్లాండ్ చేరుకున్న కేటీఆర్

జ్యూరిచ్ : విదేశీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కేటీఆర్ స్విట్జర్లాండ్ చేరుకున్నారు. జ్యూరిచ్ నగరంలో అడుగుపెట్టిన ఆయనకు ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. సోమవారం ఆయన జ్యూరిచ్ నగరంలో పర్యటించనున్నారు. మంగళవారం నుంచి శుక్రవారం (26) వరకు దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. కేటీఆర్ రక్షణ కోసం స్థానిక ప్రభుత్వం ఇద్దరు స్విస్ పోలీసులను ఏర్పాటు చేసింది. దీనిపై కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వానికి, ఇండియన్ ఎంబసీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అశ్విన్‌ను దక్కించుకుంటాం : ధోని



చెన్నై : ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌లో భాగంగా వేలంలో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను తిరిగి తమ జట్టులోకి తీసుకోవడంపైనే దృష్టి సారించినట్లు చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోని స్పష్టం చేశాడు. సాధ్యమైనంత వరకూ అశ్విన్‌ను దక్కించుకుంటామనే ఆశాభావం వ్యక్తం చేశాడు. తమ ఫ్రాంచైజీ పరంగా చూస్తే లోకల్ బాయ్ అశ్విన్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకోమని ధోని ఈ సందర్భంగా పేర్కొన్నాడు. ఇప్పటికే రిటెయిన్ పాలసీ ప్రకారం ముగ్గురు భారత ఆటగాళ్లని తిరిగి దక్కించుకున్న నేపథ్యంలో రైట్ టు మ్యాచ్ (వేలం సమయంలో) మరో ఇద్దర్ని ఫ్రాంచైజీ కొనసాగించే వీలున్న క్రమంలో అశ్విన్‌కే తొలి ప్రాధాన్యత ఉంటుందన్నాడు. అయితే వేలం సందర్భంగా పరిస్థితి ఎలా ఉంటుందనేది ఇప్పుడే చెప్పలేనని ధోని ఒక ప్రశ్నకు సమాధానంగా చుప్పాడు. ఆ సమయంలో ఏమి జరుగుతుందనే దాని కోసం కచ్చితంగా నిరీక్షించకతప్పదన్నాడు. రిటెయిన్ పాలసీ ప్రకారం సీఎస్‌కే జట్టులో ధోనితో పాటు సురేశ్ రైనా, జడేజాలు తిరిగి చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నెల 27, 28 తేదీల్లో బెంగళూరులో ఐపీఎల్ వేలం జరగనుంది.

నాదల్ ఈజీగా





- అదే దారిలో డిమిట్రోవ్
- చెమటోడ్చిన సిలిక్
- ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్

మెల్‌బోర్న్ : స్పెయిన్ బుల్ రఫేల్ నాదల్ ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరో అడుగు ముందుకేశాడు. ఆదివారం జరిగిన నాల్గో రౌండ్ మ్యాచ్‌లో అదరగొట్టే ఆటతీరు ప్రదర్శించాడు. అర్జెంటీనా ఆటగాడు డిగో ష్వార్జ్‌మన్‌తో జరిగిన హోరీహరీ సుదీర్ఘ పోరులో విజయం సాధించాడు. వురుషుల సింగిల్స్ నాలుగో రౌండ్లో 6-3, 6-7(4/7), 6-3, 6-3తో గెలుపొంది క్వార్టర్ ఫైనల్‌లోకి దూసుకుపోయాడు. నాలుగు గంటల పాటు జరిగిన ఈ పోరు అత్యంత ఉత్కంఠ కరంగా సాగింది. 2016 యూఎస్ ఓపెన్ తర్వాత డిగోపై నాదల్‌కు ఇదే కఠిన పోరు. నాదల్ ఆస్ట్రేలియా ఓపెన్ క్వార్టర్ ఫైనల్ చేరుకోవడం ఇది పదో సారి. స్విస్ దిగ్గజం ఫెదరర్ తర్వాత ఈ రికార్డు సాధించించి స్పెయిన్ బుల్ మాత్రమే. క్వార్టర్స్‌లో రఫా ఆరో సీడ్ క్రొయేషియా ఆటగాడు మారిన్ సిలిక్‌తో తలపడనున్నాడు. అతడిపై నాదల్‌కు 5-1తో మంచి రికార్డే ఉంది. రఫా క్వార్టర్స్ చేరుకోవడం ద్వారా తన నంబర్‌వన్ ర్యాంకు ఢోకా లేకుండా చేసుకున్నాడు. వునరాగమనంలో టాప్ ప్లేస్‌కు చేరుకోవాలనే తనకు దిగ్గజ ప్లేయర్లు ఫెదరర్, సెరెనా స్ఫూర్తిగా పేర్కొన్న రష్యా తార మరియా షరపోవా గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటకు తెరపడింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రౌండ్‌లోనే ఆమె ఓడింది. 2016 విజేత, జర్మనీకి చెందిన 21వ సీడ్ ఏంజలిక్ కెర్బర్ 6-1, 6-3తో షరపోవాను చిత్తు చేసింది.

ఫెడరర్, జొకో సునాయాసంగా : అంతకు ముందు జరిగిన మ్యాచ్‌ల్లో... టైటిల్ ఫేవరెట్లు రోజర్ ఫెడరర్, జొకోవిచ్ దూసుకుపోతున్నారు. మూడోరౌండ్లో డిఫెండింగ్ చాంపియన్ ఫెదరర్ 6-2, 7-5, 6-4తో రిచర్డ్ గాస్కెట్ (ఫ్రాన్స్)పై అలవోకగా గెలుపొందాడు. ఆరుసార్లు విజేత, 14వ సీడ్ జొకోవిచ్ 6-2, 6-3, 6-3తో రమోస్ వినోలస్ (స్పెయిన్)పై నెగ్గాడు. వెన్ను నొప్పితో జొకో రెండోసెట్‌లో చికిత్స పొందాల్సి వచ్చింది. అన్‌సీడెడ్ చుంగ్ 5-7, 7-6 (3), 2-6, 6-3, 6-0తో 4వసీడ్ అలెగ్జాండర్ జ్వెరేవ్ (జర్మనీ)ను కంగుతినిపించాడు. మిగతా స్టార్లలో డొమినిక్ థీమ్, బెర్డిచ్, ఫాగ్నిని ప్రీక్వార్టర్స్ చేరారు.

పేస్ జోడీ ముందంజ : భారత జంట లియాండర్ పేస్, వురవ్ రాజా వురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. హోరాహోరీగా జరిగిన రెండోరౌండ్‌లో పేస్ ద్వయం 7-6 (3), 5-7, 7-6 (6) స్కోరుతో ఐదోసీడ్ బ్రూనో సోర్స్, జెమీ మర్రే జోడీని ఓడించింది.

‘శ్రీలంకతో సీరీస్ వల్ల భారత్‌కు ఒరిగిందేమీ లేదు’



న్యూఢిల్లీ : మరో టెస్ట్ మిగిలుండగానే దక్షిణాఫ్రికా చేతిలో 2-0తో సిరీస్ కోల్పోయిన టీమిండియాకు స్పిన్నర్ హర్భజన్ సింగ్ మద్దతు తెలిపాడు. సఫారీలతో సిరీస్‌కు ముందు భారత్‌లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌తో భారత్‌కు ఒరిగిందేమీ లేదని అదో చెత్త సిరీస్ అని భజ్జీ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికా గడ్డపై ఆ జట్టు చేతిలో సిరీస్ ఓడిన విరాట్ కోహ్లీ సేన వైట్ వాష్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయంటూ కొందరు మాజీలు చెబుతుండగా భజ్జీ మాత్రం భారత్‌కు మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఎందైనా ఉందంటున్నాడు. ‘సఫారీలతో సిరీస్‌కు ముందు స్వదేశంలో లంకతో సిరీస్ వల్ల కోహ్లీ సేన నేర్చుకున్నదేం లేదు. లంకేయులు ఈజీగా ఓటమిని అంగీకరించారు. దాంతో భారత క్రికెట్ జట్టుకు ఒరిగిందేమీ లేదు. బీసీసీఐ సూచించినట్లుగా కొందరు టెస్ట్ స్పెషలిస్ట్ ఆటగాళ్లు కొన్ని రోజుల ముందే దక్షిణాఫ్రికాకు వెళ్లి ప్రాక్టీస్ చేసి ఉంటే మెరుగైన ఫలితాలు వచ్చేవి. లేనిపక్షంలో కనీసం ధర్మశాలలో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడినా బాగుండేది. చల్లగా ఉండే ఆ మైదానం ఎంతో ఎత్తులోనూ ఉంటుంది. దక్షిణాఫ్రికా పిచ్‌ల తరహాలోనే స్వింగ్, సీమ్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. రహానేకు చోటు దక్కకపోవడంపై విమర్శిస్తున్నారు. కానీ నాణ్యమైన ఆటగాళ్లు ఉన్నప్పుడు ఎవరి చోటుపై గ్యారంటీ ఉండదని ఆటగాళ్లు, విమర్శకులు గ్రహించాలి. రోహిత్ స్థానంలో రహానేను తీసుకున్నా భారత్ 0-2తో ఓడితే అప్పుడు విమర్శలు మరోలా ఉండేవి. కోహ్లీ కెప్టెన్సీలో 30 టెస్టులాడిన రహానే సగటు 40 కంటే తక్కువన్న విషయం గుర్తు పెట్టుకోండి. భువనేశ్వర్ కుమార్‌ను పక్కనపెట్టడం మాత్రం నన్ను బాధించింది. భువీ రాణించిన ప్రతిసారీ జట్టు గెలుపొందింది. ఇషాంత్ కంటే భువీనే నా దృష్టిలో బెస్ట్ చాయిస్. చివరి టెస్టులో విజయంతో సిరీస్‌ను 1-2తో ముగిస్తుందని’ భావిస్తున్నట్లు హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.

అంధుల క్రికెట్ ప్రపంచ కప్ విజేత జట్టు సభ్యులకు సచిన్ అభినందనలు



న్యూఢిల్లీ : డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి వరుసగా రెండో సారి అంధుల ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత జట్టుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్రమోదీ, క్రికెటర్లు సచిన్, వీవీఎస్ లక్ష్మణ్ అభినందనలు తెలియజేశారు. ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించారు. “మీ ఆటతో, గొప్ప దృక్పథంతో దేశం గర్వించేలా, ప్రతి భారతీయుడూ స్ఫూర్తి పొందేలా చేశారు. మీరు నిజమైన ఛాంపియన్లు అని మోదీ అన్నారు. అంధుల ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు అభినందనలు. జట్టు తమ నైపుణ్యాలను, పట్టుదలను, ఆత్మవిశాస్వాన్ని ప్రదర్శించింది. మీరు సాధించిన విజయానికి జాతి గర్విస్తోంది” అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ట్వీట్ చేశారు. పెద్దలన్నట్టుగా సంకల్ప బలం ఉంటే విజయం దానంతటదే సిద్ధిస్తుంది. భారత జట్టుకు ప్రణామం. అంధుల ప్రపంచకప్ గెలిచినందుకు మొత్తం జట్టు సభ్యులందరికీ అభినందనలు అని సచిన్ ట్వీట్ చేశారు. వీవీఎస్ లక్ష్మణ్ సైతం ట్విటర్‌లో అభినందనలు తెలియజేశారు.

శనివారం షార్జాలో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో భారత్ 2 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించింది. 308 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ 10 బంతులు మిగిలుండగా 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సునీల్ రమేష్ (62 బంతుల్లో 93), కెప్టెన్ అజయ్ కుమార్ రెడ్డి (60 బంతుల్లో 62) భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఓపెనర్లు వెంకటేష్ (32 బంతుల్లో 35), ప్రకాష్ (42 బంతుల్లో 44) ఛేదనలో భారత్‌కు మెరువు ఆరంభాన్నిచ్చారు. మధ్యలో భారత్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడ్డప్పటికీ సునీల్, అజయ్ అద్భుత పోరాటంతో జట్టును గెలిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ 40 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 307 పరుగులు చేసింది. పాక్‌ను భారత్ లీగ్ దశలోనూ ఓడించింది. ఇప్పటిదాకా అంధుల క్రికెట్లో ఐదు ప్రపంచకప్‌లు జరగ్గా... తొలి టోర్నీలో దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. తర్వాతి రెండు పర్యాయాలు పాకిస్థాన్ ఛాంపియన్ అయింది. ఆ తరువాత వరుసగా రెండుసార్లూ ప్రపంచ విజేత భారతే.

రాణించిన యువీ-పంజాబ్ విజయం

సయ్యద్ ముస్తాక్ అలీ సూపర్ లీగ్ గ్రూప్-ఏ మ్యాచ్



కోల్‌కతా: సయ్యద్ ముస్తాక్ అలీ సూపర్ లీగ్ (గ్రూప్-ఏ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు విజయం సాధించింది. కర్ణాటకతో జరిగిన ఈ మ్యాచ్ ఆఖరు వరకు ఉత్కంఠభరితంగా సాగింది. నిర్ణీత ఓవర్లు ముగిసే సమయానికి ఇరు జట్ల స్కోరు సమం కావడంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్‌లో పంజాబ్ విక్టరీ కొట్టింది. అంతకు ముందు టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. ఆ జట్టు సారథి సీఎం గౌతమ్ (36), అనిరుధ్ (40 నాటౌట్; 19 బంతుల్లో) రాణించాడు. ఛేదనకు దిగిన పంజాబ్ 7 వికెట్లు నష్టపోయి 158 పరుగులు మాత్రమే చేసింది. మన్‌దీప్‌సింగ్ (45), సారథి హర్భజన్ (33), యువరాజ్ (29) రాణించారు. 2 జట్ల స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ ఆడించడం తప్పలేదు.

సూపర్ ఓవర్‌లో ఉత్కంఠ

సూపర్ ఓవర్‌లో పంజాబ్ తొలుత బ్యాటింగ్ చేసింది. మన్‌దీప్ (10; 4 బంతుల్లో 1 సిక్స్), యువరాజ్ (5; 2 బంతుల్లో 1 ఫోర్లు) 250 స్ట్రైకరేట్‌తో 15 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటకను పంజాబ్ బౌలర్ సిద్ధార్థ్ కౌల్ 11 పరుగులకే పరిమితం చేశాడు. ఒక వికెట్ తీశాడు. కరుణ్‌నాయర్ (8; 5 బంతుల్లో 1 ఫోర్), అనిరుధ్ (2; 2 బంతుల్లో) కర్ణాటకకు విజయం అందించలేకపోయారు.



అమరావతి : పుణెలో జరిగిన నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలలో మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన హనుమాన్‌పేట్‌కు చెందిన కాత్యాయనిని ఆదివారం ఆ కాలనీ వాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ. వీస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్లో భారత్ ఓటమి



- 2-1తో బెల్జియం విజయం
- కొంప ముంచిన ఒత్తిడి

తౌరంగ (న్యూజిలాండ్) : బెల్జియం చేతిలో భారత్ మరోసారి పరాజయం పాలైంది. నాలుగు దేశాల ఆహ్వానిత టోర్నీలో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత తొలి దశ తుదిపోరులో టీమిండియా 1-2తో ఓటమి చవిచూసింది. బెల్జియం ఆటగాళ్లు టామ్ బూన్ (4 నిమిషం), సెబాస్టియన్ డాకిర్ (36 నిమిషం) గోల్స్ చేశారు. భారత్ తరఫున మన్‌దీప్ సింగ్ (19 నిమిషం) ఒక్కడే గోల్ చేశాడు. తుది పోరులో రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఆట ప్రారంభమైన మూడో నిమిషంలోనే బెల్జియంకు పెనాల్ట్ కార్నర్ లభించింది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్న ప్రత్యర్థి జట్టు గోల్ చేసింది. ఆ తర్వాత రెండు జట్లు బంతిని అధీనంలో ఉంచుకునేందుకు పోటీపడ్డాయి. రెండో క్వార్టర్‌లో టీమిండియా ప్రత్యర్థి గోల్‌పోస్ట్ ముందు వలయాలు ఏర్పరిచి పదేపదే దాడులు చేసింది. ఈ క్రమంలోనే రూపిందర్‌పాల్ ఇచ్చిన పాస్‌ను మన్‌ప్రీత్ సింగ్ చక్కగా స్లైస్ చేసి 1-1తో స్కోర్ సమం చేశాడు. ఆ తర్వాత బెల్జియం భారత్‌పై ఒత్తిడి పెంచింది. బంతి దొరకనివ్వకుండా అడ్డుకుంది. ఆట 36వ నిమిషంలో మరో గోల్ చేసి ఆధిక్యాన్ని 2-1కు పెంచుకుంది. చివరి క్వార్టర్‌లో భారత్ వేగంగా దాడులు చేసినా ప్రత్యర్థి గోల్‌కీపర్ అద్భుతంగా వాటిని తిప్పికొట్టాడు. దీంతో ఓటమి తప్పలేదు. రెండో దశలో భాగంగా జనవరి 26న ఆతిథ్య జట్టు న్యూజిలాండ్‌తో భారత్ తొలి మ్యాచ్‌లో తలపడనుంది.

60 ఏళ్ల వయసులో పతకాల పంట

బొబ్బిలి, సూర్యబ్యూరో : ఇటీవల శ్రీకాకుళం జిల్లాకేంద్రంలోని ఆర్ట్సు కళాశాల మైదానంలో కింజరాపు ఎర్రన్నాయుడు మెమోరియల్ ఏపీ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఇందులో బొబ్బిలి పట్టణానికి చెందిన రావు శ్రీనివాసరావు 60 ఏళ్ల వయసులో అనేక పతకాలు దక్కించుకున్నారు. 200 మీటర్ల పరుగులో బంగారు పతకం, 400, 100 మీటర్ల పరుగులో రజత, 4స100 మీటర్ల రిలేలో బంగారుపతకం సాధించారు. వచ్చేనెల 21 నుంచి 25 వరకు బెంగళూరులో జరగనన్న జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

అంధుల క్రికెట్ ప్రపంచ కప్ విజయంలో తెలుగోడి సత్తా



- కెప్టెన్‌గా అరుదైన ప్రదర్శన కనబరచిన అజయ్‌కుమార్‌రెడ్డి
- గత ఏడాది టీ20, ఈసారి వన్డే ప్రపంచ కప్ కైవసం

హైదరాబాద్ : అంధుల క్రికెట్‌లో గుంటూరు జిల్లా మాచర్ల వాసి ఇల్లూరి అజయ్‌కుమార్‌రెడ్డి సత్తా చాటుతున్నాడు. కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపిస్తూ అరుదైన విజయాలు అందిస్తున్నాడు. గతేడాది అజయ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో టీ20 వరల్డ్‌కప్ సాధించిన భారత జట్టు, ఈసారి వన్‌డే వరల్డ్ కప్‌ను సైతం కైవసం చేసుకుంది. శనివారం దుబాయ్‌లో జరిగిన వన్‌డే వరల్డ్‌కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను మట్టికరిపించి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకుంది. అజయ్‌కుమార్‌రెడ్డి 1990 జూన్ 3న జన్మించాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. నాలుగేళ్ల వయసులో తలువు గడియ తగిలి అజయ్‌కుమార్ కుడి కన్ను పూర్తిగా కోల్పోగా, ఎడమ కన్ను పాక్షికంగా దెబ్బతింది. అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో అంధుల పాఠశాలలో విద్యనభ్యసించాడు. క్రికెట్‌పై ఆసక్తితో పట్టుదలగా సాధన చేసి అంచెలంచెలుగా ఎదిగాడు. 2017లో అంధుల టీ20 జట్టుకు నాయకత్వం వహించి భారత జట్టు విజయంలో కీలకపాత్ర వహించాడు. తాజాగా మరోసారి సత్తాచాటి దేశానికి వన్డే వరల్డ్ కప్ సాధించాడు. ప్రస్తుతం అజయ్‌కుమార్‌రెడ్డి గుంటూరులో ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.